epaper.vaartha.com
: fb.com/vaartha

WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

Published from
Srikakulam,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

30-1-2025 గురువారం
సంపుటి: 30 సంచిక: 362
పేజీలు: 14 వెల: 6.50

శ్రీకాకుళం




బుధవారం ప్రయాగరాజ్‌లో చెల్లాచెదురుగా పడిన బాధితులను మోసుకువస్తున్న సహాయక సిబ్బంది

# 'కుంభ్' విషాదం



బాధితులను మోసుకువస్తున్న సహాయక సిబ్బంది

## తొక్కిసలాటకు 30 మంది బలి

- మరో 90 మందికి తీవ్రగాయాలు
- మౌని అమావాస్య సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌కు తరలివచ్చిన కోట్ల మంది
- ఘాట్‌లవద్ద బారికేడ్లను తన్నుకుంటూ ముందుకు ఉరికిన భక్తులు
- తొక్కిసలాట స్థలంవద్ద చెల్లాచెదురైన బ్యాగ్‌లు, వస్తువులు, దుస్తులు
- ఊపిరందక పడిపోవడంతో పెరుగుతున్న మృతులు
- ప్రధాని దిగ్భ్రాంతి, బాధిత కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ప్రకటించిన యుపి సిఎం ఆదిత్యనాథ్

**మహాకుంభ్‌నగర్, (యుపి), జనవరి 29:** ప్రపంచ వ్యాప్తంగా తరలివచ్చి పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న ఈ మహాకుంభ్‌మేళాలో ఘోరం జరిగిపోయింది. మౌని అమావాస్య సందర్భంగా త్రివేణి సంగమంలోనే పవిత్రస్నానంచేయాలని కోట్లాదిమంది భక్తుల మధ్య జరిగిన తొక్కిసలాట 30మంది ప్రాణాలను బలిగొంది. తొక్కిసలాట జరగకుండా అక్కడ ఏర్పాటుచేసిన బారికేడ్లను దాటుకుని తోసుకుని వచ్చిన భక్తులకు అప్పటికే ఘాట్‌లవద్ద ఉన్న భక్తులపై తాకిడిపెరగడంతో 30మందికిపైగా చనిపోయారు. మరో 90 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పుణ్యస్నానాలకు ఎటువెళ్లాలో కూడా తెలియక కొందరుభక్తుల్లో అయోమయం నెలకొంది. దీనితో ఎక్కువమంది ఎక్కడ ఉంటే అటువైపే యాత్రీకులంతా అక్కడకు చేరుకున్నారు. తొక్కిసలాటతర్వాత సంఘటన స్థలంలో బ్యాగ్‌ల >>2




ఇస్రో కొత్త సారధి నారాయణన్‌కు తొలి విజయం

శ్రీహరికోట నుంచి బుధవారం ఉదయం ప్రయోగించిన 100వ రాకెట్ జిఎస్ఎల్‌వి-ఎఫ్15

## ఉషోదయాన నింగిలోకి జిఎస్ఎల్‌వి-ఎఫ్15

## కక్ష్యలోకి ప్రవేశించిన ఎన్‌విఎస్-02 ఉపగ్రహం

## శాస్త్రవేత్తలను అభినందించిన రాష్ట్రపతి, ప్రధాని, రాష్ట్రాల సిఎంలు, మంత్రులు

### శత ప్రయోగ విజయంతో షార్‌లో అంబరాన్నంటిన సంబరాలు

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి /శ్రీహరికోట**

అంతరిక్ష పరిశోధనలో మరోచరిత్ర లిఖితమయింది. బుధవారం ఉదయం 6.23 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి జిఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ విజయవంతంగా రోదశిలోకి దూసుకెళ్లింది. ఇది శ్రీహరికోట నుంచి ప్రయోగించిన 100వ రాకెట్. కేవలం 19 నిమిషాల 10 సెకన్లకు మూడు దశల రాకెట్ వడివడిగా అంతరిక్ష కక్ష్యకు చేరుకుంది. భారతీయ నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్-02ను కక్ష్యలో విడిచిపెట్టింది. ఇస్రో ఛైర్మన్‌గా ఈ ఏడాది ప్రారంభంలోనే బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు వచ్చీరాగానే ఘనవిజయం దక్కింది. రాకెట్ ప్రయోగం >>2



## డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా

**విజయవాడ, జనవరి29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిజిపిగా హరీష్‌కుమార్‌గుప్తా నియమితులయాలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈనెల 31న ప్రస్తుత >>2


# నేటినుంచి వాట్సప్ గవర్నెన్స్

### మొదటి దఫాలో పౌరులకోసం 161 సేవలు

### విద్యుత్ బిల్లులు, ఆస్తిపన్నుల చెల్లింపు

### సౌకర్యాల అమలును సమీక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసేవలు అందించేందుకు ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రారంభిస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జనవరి 30 నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి.రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రభుత్వం నేటి నుంచి అందుబాటులోకి తీసుకురానున్న నేపథ్యంలో సిఎం సమీక్షించారు. మొదటి విడతగా పౌరులకు 161 సేవలను ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు సిఎం చంద్రబాబుకు అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. వాట్సాప్ ద్వారా సేవలను పొందాలనుకునే వారు ఏ విధంగా ఆప్షన్‌లను ఎంచుకుంటారనే దానిపై సిఎంకు అధికారులు వివరించారు. రెండవ విడతలో మరిన్ని సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తుంది. మొదటి విడతలో భాగంగా దేవాదాయ, ఎనర్జీ, ఏపీఎస్ ఆర్టీసీ, రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ వంటి వివిధ శాఖల్లో సుమారు 161 సేవలను ప్రవేశపెట్టనుంది. దేశంలోనే మొదటి సారి వాట్సాప్ గవర్నెన్స్ >>2



## ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూలు విడుదల

### ఫిబ్రవరి 27న పోలింగ్

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న లెక్కింపు జరగనుంది. ఫిబ్రవరి 27నఉదయం 8 నుంచి >>2






బుధవారం ఢిల్లీలోని కర్తార్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోదీ

# 100వ ప్రయోగం సక్సెస్

>> విజయవంతమైన తర్వాత శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో కొందరు నారాయణన్‌ను కౌగిలింతలు, కరచలనాలతో అభినందించారు. ఉబ్బితబ్బిబ్బయిన ఛైర్మన్ అక్కడి నుంచే మాట్లాడారు.

**నావిగేషన్ సేవలకు మరింత ఊపు**

శ్రీహరికోట నుంచి బుధవారం అంతరిక్ష కక్ష్యకు చేరిన ఎన్‌విఎస్-02 ఉపగ్రహం భారత స్వదేశీ నావిగేషన్ వ్యవస్థకు ఉపయోగపడనుంది. భూ, జల, వాయు మార్గాలలో వాహన చోదకులకు దిక్సూచిగా ఈ నావిక్ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగిస్తోంది. ప్రస్తుతానికి ఇటువంటి ఉపగ్రహాలు అంతరిక్షంలో పనిచేస్తున్నాయి. ఎన్‌విఎస్-02 కూడా ఈ జాబితాలో చేరనుంది. ఈ ఉపగ్రహం నావిక్ రెండోతరం ఉపగ్రహం. 2250 కిలోల బరువు ఉన్న ఇది పదేళ్ల పాటు దేశానికి సేవలు అందించనుంది.ఎన్‌విఎస్-02 ఉపగ్రహాన్ని బెంగళూరులోని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్లో రూపొందించి షార్‌కు తీసుకొచ్చి ప్రయోగించారు.

**ఖచ్చితమైన కక్ష్యలోకి ఉపగ్రహం : వి.నారాయణన్**

బుధవారం ఉదయం ఇస్రో మరచిపోలేని రోజుగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. 100వ రాకెట్ ప్రయోగాన్ని ఇంత విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. ఖచ్చితమైన కక్ష్యలో ఈ ఉపగ్రహం ప్రవేశించిందని ఆయన చెప్పారు. ఇస్రో 1979లో సతీష్‌ధవన్ ఛైర్మన్‌గా ఎపిజె అబ్దుల్ కలామ్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా తొలి ఎస్‌ఎల్‌విని ఇదే శ్రీహరికోట నుంచి ప్రయోగించామని గుర్తు చేశారు. మళ్లీ 2025 జనవరి 29న 100వ రాకెట్ జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15ను తాను ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ప్రయోగించడం మరచిపోలేనిదన్నారు. ఈ ప్రయోగ వీక్షణకు నలుగురు ఇస్రో మాజీ ఛైర్మన్లు సోమనాథ్, శివన్, కిరణ్‌కుమార్, రాధాకృష్ణన్ హాజరు కావడం తనకు మరింత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. స్మార్ట్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య-ఎల్1, ఎస్ఆర్ఇ, ఒకేరాకెట్‌తో 104 ఉపగ్రహాలు ప్రయోగించడం ఇస్రో సాధించిన ఘన విజయాలని ఆయన పేర్కొన్నారు. త్వరలో శ్రీహరికోట నుంచి గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ పరిశోధనలు, కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. వీనస్‌తో పాటు చంద్రయాన్-4 ప్రయోగాలు చేపడతామన్నారు.

**శాస్త్రవేత్తలకు జేజేలు**

ఇస్రో శాస్త్రవేత్తలకు బుధవారం దేశంలోని ప్రముఖులు, ప్రజలు కూడా జేజేలు పలికారు. 100వ ప్రయోగాన్ని విజయవంతం చేయడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ, పలువురు కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అభినందించారు. 100 సంఖ్యకు చేరుకోవడానికి ప్రధాన భూమిక పోషించిన శ్రీహరికోటలోని శాస్త్రవేత్తలు కూడా సంబరాలు జరుపుకున్నారు. ఒకేచోటు నుంచి కేవలం రెండు ప్రయోగ వేదికల ద్వారా గత 46 ఏళ్లలో 100 రాకెట్లు ప్రయోగించడంతో శ్రీహరికోట పేరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా మార్మోగింది. మంచును సైతం లెక్కచేయకుండా బుధవారం తెల్లవారుజాము నుంచే వీక్షకుల గ్యాలరీలో సందర్శకులు సందడి చేశారు. పలు పాఠశాలల పిల్లలు జాతీయ జెండాలు చేతబట్టి 100వ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించి విజయం సాధించిన తర్వాత కేరింతలు కొట్టారు.

# డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా

>> డిజిపి సీహెచ్ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ చేయను న్నారు. ఈ నేపథ్యంలో హరీష్‌కుమార్ గుప్తాను తదుపరి డిజిపిగా నియమించారు.1192లో బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుత విజిలెన్స్ అండ్ ఎన్‌పోర్సు మెంటు విభాగం డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ గుప్తాను ఎన్నికల సంఘం డిజిపిగా నియమించింది.దీంతో కొన్ని రోజుల పాటు ఆయన ఆ పోస్టులో కొనసాగారు.కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వచ్చాక సీహెచ్ తిరుమలరావును డిజిపిగా ఈ నియమించింది.ఈ నెల31 ఆయన పదవి కాలం ముగుస్తుంది. 1992 బ్యాచ్ ఆంధ్ర కేడర్ ఐపీఎస్ అధికారి అయిన హరీష్ కుమార్ గుప్తా.. పలు జిల్లాలకు ఎస్పీగా పని చేశారు.

# నేటినుంచి వాట్సప్ గవర్నెన్స్

>> విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్నామని, ధృవపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి పలకనున్నామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. అదేవిధంగా పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఒప్పందం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో అగ్రగామిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో పాలన, ప్రభుత్వ సేవలను పౌరులకు వేగవంతంగా అందజేయడానికి ఈ విధానం సులభతరం కానుంది. ఈ రేపు వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఐటీ, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ అధికారికంగా ప్రారంభించనున్నారు.వాట్సాప్ ద్వారా కేంద్ర పథకాలు రాష్ట్రానికి ఏ విధంగా ఉపయోగపడతాయో అధ్యయనం చేసి రాష్ట్రంలోని సంబంధిత శాఖా మంత్రులకు తెలపాలని ఎంపీలకు సూచించామని చంద్రబాబు తెలిపారు.విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం లభించేలా చూడాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇక రాజధాని అమరావతిని హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలతో అనుసంధానిస్తూ బుల్లెట్ రైలు ప్రాజెక్టుకి ఈ ఐదేళ్లలో కచ్చితంగా శంకుస్థాపన చేసేలా ఎంపీలు కృషి చేయాలని తాము వారికి సూచించామన్నారు. రాష్ట్రానికి కొత్త రోడ్లు వచ్చేలా చొరవ తీసుకోవాలని సీఎం సూచించారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రి, ఎంపీ, కలెక్టర్, ఎస్పీలు ఒక బృందంగా సమన్వయంతో పనిచేయాలన్నారు.. ఉపాధి హామీ పనులకు అనుమతులు ఇచ్చే సమయంలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలతో సంప్రదించాలని తెలిపారు. రైల్వే ప్రాజెక్టులపై ఎంపీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించినట్లు వెల్లడించారు.పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించేలా కొత్త ప్రాజెక్టులు వచ్చేలా చూడాలని సిఎం సూచించారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలంటే ఈ వాట్సప్ ఖాతా ద్వారా సమావేశం పంపిస్తుంది. ఉదాహరణకు భారీవర్షాలు వరదల కారణంగా రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నాం, మీ ప్రాంతంలో విద్యుత్ సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా ఫలానా సమయంలో విద్యుత్తు సరఫరా ఉండదు, వైరస్‌లు వ్యాప్తిలో ఉన్నందున ఈ జాగ్రత్తలు తీసుకోండి, మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశముంది. అప్రమత్తంగా ఉండండి, 5 మీ ప్రాంతంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి లాంటి సమాచారాన్ని ఒకేసారి కోట్లమందికి చేరవేస్తారు. ప్రజలు తమ వినతులు ఫిర్యాదులు ఏవైనా ఇవ్వాలనుకుంటే ఈ నంబరుకు మెసేజ్ చేస్తే వెంటనే వారికి ఒక లింక్ వస్తుంది. అందులో సంబంధిత వ్యక్తి పేరు ఫోన్ నంబరు, చిరునామా పొందుపరిచి, వినతిని టైప్ చేస్తే సరిపోతుంది. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తాము ఇచ్చిన వినతి పరిష్కారం ఎంతవరకూ వచ్చింది? ఎవరివద్ద ఉందనేది తెలుసుకోవచ్చు. తమ పరిధిలో మురుగు కాలవల లీకేజీలు, రోడ్ల గుంతలు వంటివి ఫోటోలు తీసి పెట్టొచ్చు. వాతావరణ కాలుష్యంపైనా ఫిర్యాదులు చేయొచ్చు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు పథకాల లబ్ధి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు. అందులో నుంచి మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకోగలరు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్ వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్ వివిధ సర్టిఫికెట్లుపొందొచ్చు. ఈసమీక్షలో సీఎస్ కె.విజయానంద్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొన్న ఎపి ఏటి కొప్పాక బొమ్మల శకటం

# ఢిల్లీ వేడుకల్లో రాష్ట్ర శకటానికి కేంద్ర ప్రభుత్వ జ్యూరీ అవార్డు

**విజయవాడ.జనవరి29.ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం పెరేడ్‌లో భాగంగా ప్రదర్శించిన శకటాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శకటానికి కేంద్ర ప్రభుత్వం జ్యూరీ అవార్డు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని చేతి వృత్తుల కళా ప్రాముఖ్యత చాటుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వారసత్వ సంప్రదాయానికి ప్రతీకగా ఉన్న ఏటి కొప్పాక బొమ్మలతో రూపొందించి, ప్రదర్శించిన శకటం రిపబ్లిక్ డే పెరేడ్ ఉత్సవానికే హైలెట్‌గా నిలిచి యావత్ దేశ ప్రజలందరి దృష్టిని ఆకర్షించింది. సామాజిక మాధ్యమలలో సైతం లక్షలాది మంది ఈ శకటానికి మంత్రముగదులై, ప్రశంసలతో ముంచెత్తారు. రాష్ట్రంలో చేతివృత్తులు, హస్తకళలకు జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో విస్తృత ప్రచారం తీసుకురావాలనే ఉద్దేశంతో సిఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ ఈ శకటాన్ని రూపొందించింది. శకటంముందు వినాయకుడు, చివర కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఎత్తైన రూపాలతో, ఇరువైపులా బొబ్బిలివీణలు, తెలుగువారి కట్టుబొట్టుప్రతిబింబించేలా అమర్చిన ఏటికొప్పాక బొమ్మల కొలువుతో శకటం ఆద్యంతం ఆకట్టుకుంది. శకటం నడుస్తున్నంత సేపు ఏటి కొప్పాక బొమ్మల ప్రాశస్త్యాన్ని చాటుతూ బొమ్మలు బొమ్మలు ఏటికొప్పాక బొమ్మలు, ఆంధ్ర ప్రదేశ్ బొమ్మలు, ఇవి విద్యను నేర్పే బొమ్మలు, వినోదాల బొమ్మలు, భక్తి చాటే బొమ్మలు, హస్తకళల హంగులు, సహజ ప్రకృతి రంగులు అంటూ సాగే గీతంతో ప్రజలందరి హృదయాలను దోచుకుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు సైతం ఈ శకటం మనోహరమైన రూపాన్ని చూసి పులకించిపోయారు. అలాగే నెటిజన్లు సైతం ఏపీ ప్రదర్శించిన ఏటి కొప్పాక బొమ్మల శకటాన్ని పెద్ద ఎత్తున సామాజిక మధ్యమాల్లో షేర్ చేసుకున్నారు. చాలా మంది నెటిజన్లు తమ సామాజిక మధ్యమ సాధనల్లో తమ డిపిలుగా కూడా ఈ శకటాన్ని ప్రదర్శించారు.

**30 సంవత్సరాల తర్వాత తొలిసారి జూరీ అవార్డు..**

దేశ రాజధానిలో జరిగే గణతంత్ర దినోత్సవాలలో ప్రదర్శించే శకటాలకు సంబంధించి 30 సంవత్సరాల సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఆంధ్ర ప్రదేశ్ శకటానికి కేంద్ర ప్రభుత్వ జూరీ పురస్కారం లభించింది. ఏటికొప్పాక బొమ్మల శకటానికి కేంద్రప్రభుత్వం జ్యూరీ తృతీయ బహుమతి ప్రకటించింది.

**సిఎం, డిప్యూటీ సిఎం ప్రశంసలు..**

ఏటికొప్పా శకటానికి సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లు సైతం ప్రశంసించారు. దశాబ్దాల తర్వాత రాష్ట్ర శకటానికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం లభించడం పట్ల సర్వత్ర హర్షాతిరేకాలు వ్యాక్తమౌతున్నాయి. ఏటి కొప్పాక బొమ్మలకు జియో ట్యాగింగ్ చేసి, ఈ బొమ్మలను అంతర్జాతీయంగా కూడా ప్రసిద్ధిని పొందేలా రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రోత్సాహాన్ని అందిస్తోంది.

## ఆర్టీసీ ఎండిగా సిహెచ్ ద్వారకా తిరుమలరావు కొనసాగింపు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టీసీ ఎండీ సీనియర్ ఐపిఎస్ అధికారి సిహెచ్ తిరుమలరావును ప్రభుత్వం ఒప్పంద ప్రాతిపాదికన కొనసాగించాలని నిర్ణయించింది.ఆర్టీసీ ఎండిగా బాధ్యతలను నిర్వహిస్తున్న ద్వారకా తిరుమలరావును చంద్రబాబు ప్రభుత్వం డిజిపిగా నియమించింది. దాంతో ఆర్టీసీ ఎండీగా అదనపు బాధ్యతలపై నిర్వహించారు.ఆయన ఉద్యోగ విరమణ వయస్సు రావడంతో ఈ నెల31న రిటైర్ అవుతారు. అయినప్పటికి ఆయన ఒప్పంద పదతిన ఆర్టీసీ ఎండిగా కొనసాగుతారు.ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులుజారీ చేసింది.

# షెడ్యూలు విడుదల

>> సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుంది. నామి నేషన్ల దాఖలుకు ఫిబ్రవరి 10 వరకు గడువు ఉంటుంది. అలాగే ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన చేస్తారు. నామినేషన్ల ఉపసంహారణకు ఫిబ్రవరి 13 వరకు గడువు పెట్టారు. రెండు పట్టభద్రుల, ఒక ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికలు జరగనుంది. ఉభయగోదావరి పట్టభద్రుల నియోజకవర్గం. అలాగే కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నిక జరగనుంది. అదేవిధంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నిక నిర్వహించనున్నారు. ఎన్నికలు జరిగే జిల్లాల్లో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కానుంది.

# 'కుంభ్' విషాదం

>> కుప్పలు, చెల్లాచెదురుగాపడిన భక్తుల దుస్తులు, పాదరక్షలు దర్శనమిచ్చాయి. మౌని అమావాస్యరోజు పుణ్యస్నానం తెల్లవారుఝామునే చేస్తే పాపాలన్నీ హరించుకుపోతాయన్న భక్తుల ప్రగాఢ విశ్వాసమే అందుకు దారితీసింది. కోట్లాదిమందిభక్తులు ఇదేరోజు పవిత్రస్నానంకోసం వస్తే బారికేడ్లు కూడాధ్వంసం అయ్యాయి. దీనితోభక్తులు ఒకరివెంట ఒకరు పరుగులుతీసారు. రద్దీగా ఉండటంతో భక్తులు ఒకరిపై ఒకరు పడిపోవడం, ఒకరినొకరు తోసుకోవడంతో ఈదుర్ఘటన జరిగింది. మంగళ, బుధవారాల్లోనే రోజుకు ఆరుకోట్లమందికి తగ్గకుండా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని యుపి ప్రభుత్వం ప్రకటించింది. ఇదంతా త్రివేణి సంగమం ప్రధాన ఘాటవద్దనే స్నానంచేయాలన్న ప్రగాఢ విశ్వాసమే ఈ ఘోరవిపత్తుకు దారితీసిందని అధికారులుసైతం చెపుతున్నారు. తొక్కిసలాటలో ఊపిరాడక పోవడంవల్లనే అనేకమంది కిందపడిపోయారని, వీరిపైనుంచి భక్తులు వెళ్లిపోవడంతో ఈ విపత్తు సంభవించినట్లు అధికారులు వెల్లడించారు.

**తొక్కిసలాటలో 30 మంది మృతి, 90 మందికి గాయాలు : ప్రయాగరాజ్ డిఐజి వైభవ్‌కృష్ణ**

ప్రయాగరాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయారని, మరో 90 మందికి తీవ్ర గాయాలయినట్లు మహాకుంభ్ డిఐజి వైభవ్‌కృష్ణ తెలిపారు. అర్ధరాత్రి దాటిన తర్వాత తెల్లవారకుండానే త్రివేణి సంగమంలో స్నానంచేయాలన్న ఆతృతతో భక్తులు తోసుకువచ్చారని, తోపులాట తొక్కిసలాటగా మారిందని సుమారు 90 మందికిపైగా గాయపడ్డారని డిఐజి చెప్పారు. బుధవారం కుంభమేళాలోకి విఐపిలు ఎవ్వరినీ అనుమతించడంలేదని తెలిపారు. ప్రస్తుతం సాధారణపరిస్థితి ఉందని, ఇతర వివరాలకోం 1920 హెల్ప్‌లైన్ నంబర ఏర్పాటుచేసామన్నారు. ఈ ఘోర దుర్ఘటనతో అఖాడాలు మొత్తం తమ అమృతస్నాన్ కార్యక్రమాన్ని వాయిదావేసారు.

**రూ.25 లక్షలుచొప్పన పరిహారం**

కుంభమేళా తొక్కిసలాటలో మృతులకు యుపి ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. బాధిత కుటుంబాలకు రూ.25 లక్షలచొప్పున పరిహారం ఇస్తుంన్నట్లు సిఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. జ్యుడిషియల్ కమిషన్‌వేసి నిర్ణీత వ్యవధిలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని తెలిపారు. కాగా మృతుల్లో నలుగురు కర్ణాటకలోని బెళగావికి చెందినవారని గుర్తించారు. ఇద్దరు తల్లీకూతుళ్లుకాగా, మరో ఇద్దరు శెట్టి గల్లి, శివాజీనగర్‌కు చెందినవారనినిర్ధారించారు. మృతదేహాలు తెచ్చేందుకు సీనియర్ అధికారుల బృందాన్ని



మహాకుంభ్‌లో తొక్కిసలాట ప్రదేశంవద్ద చేతులుజోడించి వేడుకుంటున్న ఓ తల్లి

పంపించామని బెళగావి ఎమ్మెల్యే ఆసిఫ్ సియాత్ వెల్లడించారు. బాధిత కుటుంబాలకు రూ.2 లక్షలచొప్పున కర్ణాటక ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. బెళగావినుంచి సుమారు 300 మందికిపైగా కుంభమేళాకు వెళ్లినట్లు అధికారులు చెపుతున్నారు. ఘాట్‌లలో ఉన్న భక్తులందరూ వెంటనే అక్కడినుంచి ఖాళీచేయాలని మైకుల్లోప్రకటించారు. అధికారులు కూడా దగ్గరుండి వారిని వెనక్కిరప్పిస్తున్నారు. ఈ రెండురోజుల్లోనే సుమారు పదికోట్లకుపైగా భక్తులు స్నానమాచరించారని అదికారులు అంచనావేసారు.

**ప్రధానిమోడీ సంతాపం**

ప్రయాగరాజ్‌లో జరిగిన ఘోరసంఘటనపై ప్రధానిమోడీ విచారం వ్యక్తంచేసారు. అంతేకాకుండా వెంటనే సీఎం యోగితో ఫోన్‌లోసంభాషించారు. ప్రతి గంటకు ప్రధాని పరిస్థితిని సమీక్షిస్తూ ఉన్నారనియుపి ప్రభుత్వం వెల్లడించింది. ఉదయంనుంచి మూడుసార్లుసీఎంతో మాట్లాడారని, పరిస్థితి సాధారణస్థితికి వచ్చేంతవరకూ యుపి అధికారులతోమోడీ మాట్లాడుతూనే ఉన్నారని యుపి యంత్రాంగంప్రకటించింది.

# ఫిబ్రవరి 2న ఢిల్లీ ప్రచారానికి సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ అసెంబ్లీకి సార్వత్రిక ఎన్నికల వేళ సిఎం చంద్రబాబుకు బిజెపి కీలక బాధ్యతలు అప్పగించింది. బిజెపి అభ్యర్థుల తరఫున సిఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 2వ తేదీన న్యూఢిల్లీలో తెలుగు వారు అత్యధికంగా నివసించే ప్రాంతాల్లో బిజెపి అభ్యర్థులను మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఎన్నికల ప్రచారానికి రావాల్సిందిగా ఢిల్లీలోని తెలుగు అసోసియేషన్ సైతం చంద్రబాబును ఆహ్వానించింది.

# ఫిబ్రవరిలో రాష్ట్ర బడ్జెట్

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఫిబ్రవరిలోనే అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్ర బడ్జెట్‌ను సాధారణంగా ప్రతి ఏటా మార్చి నెలలో సమర్పిస్తారు. కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్‌ను ఎందుకు ఆలస్యం చేయడం అన్న చర్చ ప్రభుత్వంలోవచ్చింది. ఫిబ్రవరి మూడు లేదా నాలుగు వారంలో బడ్జెట్ సమర్పించి, ఏప్రిల్ ప్రారంభం నుంచే పూర్తిస్థాయిలో ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకునేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. బడ్జెట్ రూపకల్పన తదితర అంశాలపై రాష్ట్ర ఆర్థికశాఖ ఉన్నతాధికారి సమీక్షించారు. అన్ని ప్రభుత్వ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలు ఇప్పటికే ఆర్థికశాఖకు చేరాయి. త్వరలో ఈ ప్రతిపాదనలపై తొలిదశ చర్చలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3 లేదా 4వ వారంలో బడ్జెట్ సమర్పించి ఏప్రిల్ నుంచే ఆర్థిక కార్యకలాపాలు పూర్తి స్థాయిలో నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు!

**విజయవాడ, జనవరి29, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం ఉగాది పండుగ నాటికి మహిళలకు తీపికబురు చెప్పేందుకు సిద్ధమవుతుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుకు శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై పలు రాష్ట్రాల్లో పర్యటించి వివరాలు సేకరించిన కేబినెట్ సబ్ కమిటీ.. ఆ నివేదికను ప్రభుత్వానికి అందజేసి నట్లు తెలిసింది. వచ్చేనెల 6న జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై చర్చించి విధివిధానాలు ప్రక టించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలును ఉగాది నుంచే ప్రారంభించాలనే నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు పలు రాష్ట్రాల్లో పర్యటించి అక్కడ మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు పథకం అమలవుతున్న తీరును, అక్కడి విధానాలను అధ్యయనం చేశారు. ఆయా రాష్ట్రాల్లో ఈ పథకంకోసం అవుతున్న ఖర్చు, బస్సుల సంఖ్య, ఉద్యోగుల నియామకం వంటి అంశాలపై సమగ్ర నివేదికను తయారు చేశారు. ఎపిలో ఉచిత బస్సు పథకాన్ని అమలుచేస్తే సంస్థపై ఏటా రూ.2,500 కోట్ల వరకు భారం పడుతుందని అధికారులు అంచనా వేశారు. మరోవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయగా..కేబినెట్ సబ్ కమిటీ ఉచిత బస్సు పథకం అమలవుతున్న రాష్ట్రాల్లో పర్యటించి అధ్యయనం చేసింది. ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు సూపర్ సిక్స్ పేరిట మహిళలకు పలు వరాలు ప్రకటించారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తే ఆటో, క్యాబ్ వంటి వారికి జరిగే నష్టాలను, అందుకోసం ఆయా రాష్ట్రాలు తీసుకుంటున్న చర్యలపైనా అక్కడి అధికారులను కేబినెట్ సబ్ కమిటీ అడిగి తెలుసుకుంది. అన్ని రాష్ట్రాల్లో సమగ్ర అధ్యయనం చేసిన మంత్రులు ప్రభుత్వానికి ఉచితబస్సు పథకంపై నివేదికను అందజేసినట్లు తెలిసింది. ఆర్టీసీ ఉన్నతాధికారుల నివేదిక, కేబినెట్ సబ్ కమిటీ నివేదికలపై మంత్రి మండలి సమావేశంలో చర్చించనున్నారు. ఆ తరువాత పథకం అమలుకు విధివిధానాలు రూపొందించి ప్రకటించనున్నట్లు సమాచారం.

# జగన్ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థలో విధ్వంసం - మంత్రి నారా లోకేష్

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జరిగిన విధ్వంసం జాతీయ సర్వే సంస్థ అసర్ నివేదికతో బయటపడిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రచారంలో మేనమామ అని చెప్పుకున్న జగన్, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైందని అన్నారు. పబ్లిసిటీ కోసం వందల కోట్లు ఖర్చు చేశారే తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని విమర్శించారు. 2018లో నాటి టిడిపి హయాంలో మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు వైఎస్సార్సీపాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదిక స్పష్టంగా వెల్లడించిందని తెలిపారు. గత ప్రభుత్వపు పాలకులు అడ్డగోలు జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారన్నారు. అక్షరాలు, అంకెలు కూడా గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు ఉన్నారని, స్కూళ్లలో తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని విమర్శించారు.

ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారో తెలుసుకుని, మారుతున్న కాలానికి తగ్గ ట్టుగా పాఠ్యప్రణాళిక సిద్ధం చేయడం, విలువలతో కూడిన విద్య అందించే ప్రయత్నాలు చేయడం ప్రారంభించామన్నారు. విద్యార్థులకు క్రీడలతో సహా ఇతర రంగాల్లో కూడా గైడెన్స్ ఇవ్వడం, పాఠశాలలో కనీస మౌలికవసతులు కల్పించడం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం మొదలైన అనేక అంశాలపై దృష్టి పెట్టి పనిచేస్తున్నామన్నారు. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నామని లోకేష్ ప్రకటించారు.

# రెవెన్యూ వ్యవస్థలో పరిపూర్ణ సంస్కరణలు

### క్యూఆర్ కోడ్‌తో నూతన పట్టాదారు పుస్తకాలు అందిస్తాం

### రెవెన్యూ వ్యవస్థపై సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత భద్రత, భరోసా వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టంచేసారు.. పెట్టుబడిదారులను ఆహ్వానించేలా ఒక సానుకూల వాతావరణంఏర్పడిందన్నారు. ఏపీ సచివాలయంలోని ప్రధాన సమావేశ ప్రాంగణంలో సిఎం చంద్రబాబు రెవెన్యూ వ్యవస్థపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరివల్ల మంచి జరుగుతుందో రాష్ట్రప్రజలంతా చూస్తున్నారు. ఎప్పటి నుంచో ఉన్న సమస్యలకు కూడా పరిష్కారం చూపిస్తున్నాం. సింహాచలం పంచగ్రామాల సమస్య కూడా త్వరలోనే పరిష్కారం కాబోతోంది.దాదాపు 500 ఎకరాల భూమిని ప్రత్యామ్నాయంగా ఇచ్చి 12149 ఇళ్లను రెగ్యులరైజ్ చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. గతంలో జీవో నెం.225 ఇచ్చాం. ఎంత భూమి ఆక్రమణకు గురైందో దానికి సమానంగా భూమి ఇచ్చేందుకు ఆనాడు నిర్ణయించారు. జీవో రాగానే కొంత మంది కోర్టుకు వెళ్లారు. గత ఐదేళ్లలో వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేకపోయింది. సుమారు 12149 కుటుంబాలకు న్యాయం చేయాలనే ఆలోచన కూడా వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం చేయలేకపోయింది. సింహాచలం భూములను ఆక్రమించి 12149 ఇళ్లను నిర్మించుకున్నారు. వాటి క్రమబద్ధీకరణకు గతంలోనూ ప్రయత్నాలు చేశాం. ఇప్పుడు సీఎం చంద్రబాబు నిర్ణయం మేరకు 420ఎకరాలకు బదులుగా 610ఎకరాలు సింహాచలం దేవస్థానానికి బదలాయించాలని నిర్ణయం తీసుకున్నాం. దీని రిజిస్ట్రేషన్ విలువ రూ.5300 కోట్ల వరకూఉంది. పెదగంట్యాడ, గాజువాక తదితరప్రాంతాల్లో సింహాచలం దేవస్థానానికి 610 ఎకరాలభూమిఇస్తున్నాం. దేవస్థానానికి చందనం చెట్లను పెంచుకునేందుకు అవకాశం ఉన్న చోట భూమి ఇస్తున్నాం. గాజువాకలో ఇనాం భూమిని క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకున్నాం. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన డీడ్‌ను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. అందుకే పట్టాలుఇచ్చి రెండేళ్లలోనే శాశ్వతహక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ అంశంపై గురువారం కౌంటర్ దాఖలు చేయబోతున్నాం. కోర్టులో మాకు సానుకూల స్పందన వస్తుందని భావిస్తున్నామన్నారు.

## కుంభమేళాలో తొక్కిసలాట దురదృష్టకరం - డి.సిఎం పవన్

**విజయవాడ,జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో 20 మందికి పైగా భక్తులు దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదనకు లోనైనట్లు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. దురదృష్టకరమైన ఘటన ఇది. మౌని అమావాస్య సందర్భంగా పుణ్య స్నానాలు ఆచరించాలని కోట్ల మంది వచ్చిన క్రమంలో తొక్కిసలాట చోటు చేసుకోవడం బాధాకరం. మన తెలుగు రాష్ట్రాల నుంచి మహా కుంభమేళాకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ప్రభుత్వ అధికారుల సూచనలు అనుసరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కుంభమేళాలో భక్తులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 30-01-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
శుద్ధ పాడ్యమి సా.4.11
శ్రవణం ఉ.7.14
వర్జ్యం ఉ.11.00-12.31
దు.ఉ.10.35-11.20, 2) మ.3.07-3.52
శుభసమయం : ఉ.8.30-9.15, సా.3.50-4.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సభ్యులతో సఖ్యత. ప్రయాణాలు లాభిస్తాయి. కొత్త పనులు చేపడతారు.

**వృషభం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. ఒక సంఘటన ఆశ్చర్య పరుస్తుంది. ఇంటా బయటా అనుకూలం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి. ఆరోగ్య సమస్యలు చికాకుపెడతాయి.

**కర్కాటకం:** ఆదాయం పెరుగుతుంది. వ్యవహారాలలో పురోగతి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం:** కొత్త మిత్రుల పరిచయాలు సంతోషం కలిగిస్తాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు.

**కన్య:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. పోటీదారులను నిలువరించి సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఆరోగ్యం, ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** వాహనయోగం. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**మకరం:** శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** ప్రయాణాలు ముందుకు సాగవు. ఆలోచనలు కలిసి రావు. అనారోగ్యం, ఔషధ సేవనం.

**మీనం:** ఆదాయం కంటే ఖర్చులు అధికంగా ఉంటాయి. ఇంటా బయటా ఒత్తిళ్లు. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

- శ్రీమతి ములుగు శివకుమార్, కోఠి, హైదరాబాద్

30-01Pg3exHMNWJQECK.qxd:30-01Pg3exHMNWJQECK.qxd 1/1/02 7:10 AM Page 1



# తిరుమల సమాచారం

## మొదటిఘాట్‌లో ఉట్టిపడుతున్న ఆధ్యాత్మికత

### - సహజ గరుడకు హైఫోకస్డ్‌లైట్లు

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకు వచ్చే భక్తులు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలు కలిగిఉంటారు. తిరుమల ఒక ఆధ్యాత్మికపుణ్యక్షేత్రం. అందుకు తగ్గట్లు భక్తుల్లో కూడా ఆధ్యాత్మిక భావన కలిగించేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లుచేస్తోంది. తిరుపతి నుంచి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో, తిరుమల నుంచి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లో రోడ్డుకు ఇరువైపులా భక్తులు ఆ స్వామిని స్మరించుకునేలా ఆధ్యాత్మికంగా 'గోవింద'నామాలు రాసిన బోర్డులను గతంలో ఏర్పాటుచేశారు. రోడ్డుమరమ్మతులు ,విస్తరణలో ఈ బోర్డులు తొలగించారు. ఆ తరువాత ఇప్పటికీ ఏర్పాటుచేయలేదు. ప్రస్తుతం గత కొద్దిరోజులుగా తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో చివరన వినాయకస్వామి గుడికి ముందుగానే సహజగరుడశిల కొండకు టిటిడి విద్యుత్‌విభాగం ఘాట్‌రోడ్డులో హైఫోకస్డ్ లైట్లు ఏర్పాటు చేశారు. దీనివల్ల రాత్రివేళ తిరుమలకొండ ప్రత్యేకించి సహజగరుడశిల మరింత శోభాయమానంగా కనిపిస్తోంది. ఈ ఏర్పాట్లపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆశయంప్రధానం. దిగే ఘాట్‌లో చివరన భక్తులు తదేకంగా భక్తిభావం గుర్తుండేలా ఇది కొంతవరకు దోహదంచేస్తుందనేది నమ్మకం. ఏడుకొండలవాడి దర్శనం ఏడేడుజన్మల పుణ్యఫలం, హరినామమే మదినిండా , ఇంకా ఆ దేవుని నామాలతో బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది.

## మొదటిఘాట్‌లో తప్పిన ప్రమాదం

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానంతరం తిరుమల నుండి తిరుగుప్రయాణమైన భక్తుల వాహనం బుధవారం ఉదయం మొదటిఘాట్‌లో అదుపుతప్పింది. వాహనం డ్రైవర్ అతివేగంగా నడపడంతో ఏడవమైలు వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ను గోడను ఢీకొని బోల్తాపడింది. ఈ సంఘటనలో ఒకే కుటుంబంలోని నలుగురు భక్తులు స్వల్పగాయాలకు గురయ్యారు. సంఘటన జరగడంతో ఘాట్‌లో వాహనాలు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న అలిపిరి ఏవిఎస్ఒ రాజశేఖర్ సిబ్బందితో అక్కడకు చేరుకుని వాహనాన్ని పక్కకు తొలగించారు. క్షతగాత్రులను స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు.

## టిటిడిపై దుష్ప్రచారం చేసిన సోషల్‌మీడియా ప్రతినిధులపై కేసు

**తిరుమల,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక ప్రవచనకర్త డాక్టర్ చాగంటి కోటేశ్వరరావుకు టిటిడి అవమానం అంటూ దుష్ప్రచారం చేసిన మూడు సోషల్‌మీడియా ప్రతినిధులపై పోలీసులు కేసు నమోదు చేశారు. చాగంటి జనవరి 14వతేదీ శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది. 16వతేదీ తిరుపతి మహతి ఆడిటోరియం లో ప్రవచనాలు ఇచ్చేందుకు 2024 డిసెంబర్ 20న ప్రొసీడింగ్స్ ఇచ్చింది. అయితే ఆయనకున్న క్యాబినెట్‌ర్యాంక్ ప్రోటోకాల్ ప్రివిలేజ్ ప్రకారం 14న దర్శనం చేయించింది. అయితే దీనిపై సోషల్‌మీడియా ప్రతినిధులు ముగ్గురు అవాస్తవాలు ప్రచారం చేశారని, లేనిపోని విషయాలు తప్పుగా దుష్ప్రచారం చేయడంతో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పోలీసులకు టిటిడి ఫిర్యాదు చేసింది. విషప్ర చారం చేసిన ఆ సోషల్‌మీడియా సంస్థల లైసెన్స్‌లను రద్దు చేయాలని యూట్యూబ్ మెటా యాజమాన్యానికి కూడా ఫిర్యాదు చేశారు.

## కన్యకా పరమేశ్వరి దేవికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో నిర్వహించే వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 31న ముఖ్యమంత్రిచంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేశ్ తెలిపారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. కులమతాలకు ప్రాంతాలకు అతీతంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రభుత్వ పండగగా నిర్వహించాలన్న నిర్ణయానికి ఆర్యవైశ్యుల తరపున సీఎంకు ధన్యవాదాలు చెబుతున్నాం అని పేర్కొన్నారు.

## ఒలింపిక్స్ అసోసియేషన్‌కు పురుషోత్తం నియామకంపై సింగిల్ బెంచ్ తీర్పు సస్పెన్షన్!

**విజయవాడ,.జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఒలింపిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పురుషోత్తం నియామకంపై గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన జడ్జిమెంట్‌ను ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ బుధవారం సస్పెండ్ చేసింది. గతంలో తనను తానే ఏపీ ఒలంపిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పురుషోత్తం ప్రకటించుకొన్నారు. ఈ నియామకాన్ని సవాల్ చేస్తూ.. ఏపీ కబడ్డీ సెక్రటరీ శ్రీకాంత్‌తోపాటు పలు క్రీడా సంఘాలకు చెందిన వారు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో ఫెడరేషన్, ఏపీ కబడ్డీ క్రీడా సంఘాలకు ప్రభుత్వ గుర్తింపుతోపాటు ఫెడరేషన్ గుర్తింపు ఉందని ప్రధాన న్యాయమూర్తి దృష్టికి పిటిషనర్ తరుపు న్యాయవాది గంటా రామారావు తీసుకు వెళ్లారు. పురుషోత్తంకు ఎటువంటి గుర్తింపు లేదన్న ఈ సందర్భంగా ప్రధాని న్యాయమూర్తి ఎదుట పిటిషనర్ తరుపు న్యాయవాది స్పష్టం చేశారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఏకీభవించారు. అలాగే క్రీడాకారులకు ప్రభుత్వం ఎటువంటి సహకారం అందిస్తుందంటూ న్యాయమూర్తి ప్రశ్నించగా.. జాతీయ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు ట్రావెలింగ్ ఎలవెన్స్, డైట్ అలవెన్స్, కోచింగ్, క్యాంపుల నిధులతోపాటు క్రీడా పరికరాలను సైతం ఏపీ ప్రభుత్వం సమకూర్చినట్లు హైకోర్టుకు క్రీడా సంఘాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టులోని డివిజన్ బెంచ్ పై విధంగా తీర్పు వెలువరించింది.



## తిరుమల లడ్డూలకు మళ్లీ ప్లాస్టిక్ రహిత కవర్లు

### - భక్తులకు అందుబాటులో రూ.5కే రూ.10జనపనారబ్యాగ్

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత పవిత్రమైన లడ్డూప్రసాదాలను భక్తులు స్వీకరించి సులభంగా తీసుకెళ్ళేందుకు వీలుగా తిరుమల తిరుపతి దేవస్థానం మళ్ళీ ప్లాస్టిక్ రహిత సంచులను అందుబాటులోకి తీసుకువచ్చింది. సామాన్య భక్తులకు కూడా అందుబాటులో ఉండేలా ఈ ఒక్కోసంచి ధర 5రూపాయలుగా నిర్ణయించి విక్రయిస్తున్నారు. ఇప్పటికే లడ్డూలకోసం టిటిడి పలు రకాలుగా ప్రయోగాలను చేసింది. అయితే ఏవీ కూడా భక్తుల నుండి తగిన స్పందన లేకపోయింది. గత ఏడెనిమిదినెలలుగా తిరుమలలో లడ్డూప్రసాదాలకు జనపనార సంచులు 10రూపాయలు, 25రూపాయలవి విక్రయించేవారు. అయితే ఇవేవీ లడ్డూలకు అంత సంతృప్తికరంగా లేదనే అసంతృప్తి భక్తులు వ్యక్తంచేశారు. దీంతో మళ్ళీ టిటిడి ప్లాస్టిక్ రహిత కవర్లను వినియోగించేలా చర్యలు తీసుకుంది. గత ఐదురోజులుగా ఈ కవర్లు విక్రయాలు ప్రయోగాత్మకంగా చేపట్టడంతో భక్తుల నుండి విశేష స్పందన లభించింది. పర్యావరణ హితంకోసం ప్రత్యేకంగా టిటిడి ఈ ప్లాస్టిక్ రహిత కవర్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కవర్లు లడ్డూవితరణ శాలలోని కౌంటర్లలో 5రూపాయలకే విక్రయిస్తున్నారు. తిరుమలలో పర్యావరణ పరిరక్షణతోబాటు ప్లాస్టిక్ వినియోగం నిషేధిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకున్న నిర్ణయంపై ఐదు సంవత్సరాల క్రిందట భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనా అమలులో సఫలీకృతులయ్యారు. ప్లాస్టిక్ సంచుల నిషేధంలో లడ్డూలకు టిటిడి వినియోగించిన కవర్లను పూర్తిస్థాయిలో ఆపేశారు. అంతేగాక ఆ స్థానంలో కాగితపు సంచులను 5,10 లడ్డూలు పట్టేలా అందుబాటులో తీసుకువచ్చారు. ఈ సంచులు లడ్డూలు బరువు ఎక్కువ కావడంతో చిరిగిపోయి ,నీళ్ళతో తడిస్తే నాని లడ్డూలను తీసుకెళ్ళేందుకు భక్తులకు కష్టంగా మారింది. దీంతో వీటి సరఫరాను మూడేళ్ళ క్రిందటే నిలిపివేసిన టిటిడి జనపనారతో తయారైన కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని జ్యూట్ సంచులను లడ్డూ వితరణశాలలో భక్తులకు విక్రయించారు. వీటి ధరలు అమాంతం 5లడ్డూలసంచి 25 రూపాయలు,10లడ్డూల సంచి 30రూపాయలు, 15లడ్డూలు పట్టే సంచి 35రూపాయలు, 25 లడ్డూలు పట్టే సంచి ఏకంగా 55రూపాయలు ధరగా ఉండేది. దీంతో సామాన్యభక్తులు కవర్లపైనే ఆధారపడ్డారు. ఆ తరువాత రెండేళ్ళు తిరుమలకు భక్తులు ప్లాస్టిక్ కవర్లు తీసుకురావడం కూడా నిషేధించడంతో డిఆర్‌డిఒ ఆధ్వర్యంలో పర్యావరణహితంగా గ్రీన్‌మంత్ర శ్రీవారి లడ్డూప్రసాదాల కవర్లు విక్రయాలు జరిగాయి. ఈ కవర్లు ధర 3, 6,10రూపాయల వరకు ఉండటంతో ఈ కవర్లలో లడ్డూలు ఉంచినా నెయ్యి కవరుకు అతుకుపోతోంది. ఈ సంచుల వినియోగంపై భక్తులు పెద్దగా సుముఖత చూప లేదు. ఈ కవర్లనుభూమిలో వేసినా తులసిమొక్క పుట్టుకొస్తుందని ప్రచారం కూడా చేశారు. అయినా భక్తులు మాత్రం ఈ కవర్ల వినియోగానికి ఆసక్తిచూపలేదు. ఆ తరువాత కొద్దిరోజులు తాటాకుబుట్టలు లడ్డూలకు వినియోగించాలని టిటిడి రెండేళ్ళ క్రిందట వినూత్నంగా ఆలోచన చేసినా "వార్త"కథనంతో ఈ కార్యాచరణకు పుల్‌స్టాప్ పెట్టేశారు. అప్పటి నుండి కూడా భక్తులు లడ్డూలు తీసుకెళ్ళేందుకు తంటాలు పడుతున్నా ప్రస్తుత టిటిడి అధికారులు ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, పోటు ఏఇఒ రమేశ్ ప్లాస్టిక్ రహిత కవర్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. జనపనారతో (జూట్)తయారైన సంచులు తిరుమల లడ్డూ వితరణశాలలో అందుబాటులో ఉన్నా సామాన్యభక్తుల నుంచి పెద్దగా ఈ సంచులకు ఆసక్తిచూపడం లేదు.

## ఖేల్‌రత్నపై హైకోర్టు ఆదేశాలు భేష్

### - ఆర్చర్ జ్యోతి సురేఖ

**విజయవాడ, జనవరి 29,ప్రభాత వార్తప్రతినిధి:** మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు తనకు ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ హైకోర్టు ఆదేశించడం సంతోషం కలిగించిందని ఆర్చర్ జ్యోతి సురేఖ తెలిపారు. ఈ తీర్పును ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. బుధవారం విజయవాడలో మీడియాతో ఆర్చర్ జ్యోతి సురేఖ మాట్లాడుతూ.. తాను అనేక టోర్నమెంట్లలో చాలా మెడల్స్ సాధించానని తెలిపారు. ప్రముఖ పోటీల్లో సైతం గోల్డ్ మెడల్స్ సాధించానని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్స హాలు ఉన్నా.. అవార్డుల విషయంలో మాత్రం తన ప్రతిభను గుర్తించలేదనే ఓ ఆవేదన అయితే తనకు ఉందన్నారు. తనకు అవార్డు కేటాయించడంలో కమిటీ సభ్యులంతా ఏకాభిప్రాయానికి రాలేదా? లేక ఇతర మరేమైన కారణాలు ఉన్నాయా? అనేది తనకు తెలియదని చెప్పారు.తాము అన్ని వివరాలతో ఖేల్ రత్న అవార్డు కోసం కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు సైతం చేసుకున్నామని వివరించారు. ఇటీవల క్రీడల అవార్డుల ప్రకటనలో తన పేరు లేక పోవడం తనకు తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు ఈ నేపథ్యంలో హైకోర్టును ఆశ్రయించి.. అన్ని వివరాలు సమర్పించామని పేర్కొన్నారు. దాంతో తనకు ఖేల్ రత్న అవార్డును ఇవ్వాలని కేంద్రాన్ని హైకోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. హైకోర్టు తీర్పుపై కేంద్రం సానుకూలంగా స్పందించి.. తనకు అవార్డు అందజేస్తుందని భావిస్తున్నట్లు జ్యోతి సురేఖ ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జరగనున్న టోర్నమెంట్లకు అన్ని విధాలా తాను సిద్ధమవుతున్నానని స్పష్టం చేశారు.

## కుప్పంలోగ్రీన్ స్కిల్స్ అకాడమీ, కెరీర్ రెడీనెస్ సెంటర్

### సిఎం చంద్రబాబు వెల్లడి

**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** కుప్పంలో గ్రీన్ స్కిల్స్ అకాడమీ, కెరీర్ రెడీనెస్ సెంటర్‌లు అందుబాటులోకి వచ్చాయి. వీటిని అమెరికాకు చెందిన వన్ మిలియన్ వన్ బిలియన్ సంస్థ ప్రారంభించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా తెలిపారు. రాయలసీమలో ప్రతిభావంతులైన యువతకు ఉద్యోగ నైపుణ్యాలు కల్పించేందుకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం ఇదని ఆయన పేర్కొన్నారు. అమెరికా సంస్థ ప్రతినిధులు మంగళవారం ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. వచ్చే ఐదేళ్లలో ఈ సంస్థ ద్వారా 50వేల మందికి శిక్షణ అందించనున్నట్లు సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పేర్కొన్నారు.

గ్రీన్ ఎనర్జీ రంగంలో వందమంది పారిశ్రామికవేత్తలను తయారు చేయడంతో పాటు 30వేల మంది యువతకు ఉద్యోగాలు, ఇంటర్న్‌షిప్‌లు కల్పిస్తారని వివరించారు.

## కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి ప్రాధాన్యత

### - మంత్రి సత్యకుమార్‌యాదవ్

**తిరుపతి,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వం అరాచకపాలనతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని, ఏడునెలల క్రిందట అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చి పాలన సాగిస్తోందని రాష్ట్రమంత్రి సత్యకుమార్‌యాదవ్ తెలిపారు. రాయలసీమజిల్లాల్లో బిజెపి కూడా



బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పథకాలు అమలుచేసి వారి కళ్ళలో ఆనందం చూస్తున్నారన్నారు. కూటమిప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీలను అమలుచేయడం జరుగుతోందన్నారు. వైసిపి ఎన్ని ఆరోపణలు చేసినా, కుట్రలు చేసినా ప్రజలు నమ్మరన్నారు. కూటమిలోని టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు కలసి ప్రజల కోసం అనేక కార్యక్రమాలు అమలుచేసేందుకు సిద్ధమవుతోందని అన్నారు. ఈ ప్రాంతం పారిశ్రామికంగా కూడా అభివృద్ధిచేసేందుకు కేంద్రం సహకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్‌తో పనిచేస్తున్నారన్నారు. తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ బుధవారం సాయంత్రం ప్రమాణస్వీకారం చేశారు.

ఈ కార్యక్రమానికి మంత్రి సత్యప్రసాద్ హాజరై పార్టీలో సామాన్యకార్యకర్తగా ప్రవేశించిన సామంచి శ్రీనివాస్ నేడు జిల్లా నూతన అధ్యక్షుడుగా నియమితులవడం బిజెపికి మంచిరోజులేనని అన్నారు. ఆయన నాయకత్వంలో తిరుపతి జిల్లాలో పార్టీనాయకులు అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. అనంతరం పలువురు బిజెపి నాయకులు నూతన అధ్యక్షుడిని దుశ్శాలువలతో, పుష్పకిరీటాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లాకు చెందిన కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, బిజెపి ఎమ్మెల్యేలు, పలువురు నాయకులుపాల్గొన్నారు.

## త్వరలో అక్రెడిటేషన్లిస్తాం: మంత్రి పార్థసారధి



ఎపియుడబ్ల్యుజె ప్రతినిథులతో మాట్లాడుతున్న మంత్రి

**అమరావతి, జనవరి 29, ప్రభాతవార్త :** అక్రెడిటేషన్ల జీవో పై కసరత్తు పూర్తయిందని, త్వరలో జివో విడుదలచేసి సకాలంలో అక్రెడిటేషన్లిస్తామని సమాచారా పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి హామీ ఇచ్చారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో తనని కలిసిన ఏపియుడబ్ల్యుజె ప్రతినిథిబృందంకు ఆయన ఈ హామీనిచ్చారు. అక్రిడిటేషన్ల జారీలో గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనలు తొలగించి అర్హులయిన వారందరికి అక్రిడిటేషన్లు జాప్యం లేకుండా ఇవ్వాలని ప్రతినిధి బృందం కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఏపియుడబ్ల్యుజెరాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు, ఐజెయు జాతీయ కార్యదర్శి డి సోమసుందర్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె జయరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవి సురేష్‌కుమార్‌రెడ్డి వున్నారు.

## సింహాచల భూ సమస్య: దేవస్థానానికి ప్రత్యామ్నాయ భూములు

### - కోర్టు వ్యాజ్యాల పరిష్కారానికి చర్యలు

**విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త:** ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సింహాచల భూముల సమస్యలకు ప్రభుత్వం శుభం కార్డు వేయబోతోంది. అంతేకాకుండా 12 వేల కుటుంబాలకు శుభవార్త చెప్పింది. సింహాచల దేవస్థానం భూములలో నిర్మించుకున్న భవనాలు రెగ్యులరైజ్ కాక, వేలాది కుటుంబాలు సతమతమవుతున్న సంగతి తెలిసిందే. శిథిలమైన భవనాలను పునర్ నిర్మించుకోవడం, లేదా స్వల్ప మరమ్మతులు చేపట్టిన దేవస్థానం అధికారులు అడ్డుపడుతూ వస్తున్నారు. ఉన్న ఇంటిని విక్రయించి శుభకార్యాలు చేసుకుందామనుకున్న వారికి సైతం ఈ రెగ్యులరైజేషన్ సమస్య అడ్డుపడుతూ వచ్చింది. ఈ భూములకు సంబంధించి కొంతమంది కోర్టులకు ఎక్కడం వలన ఈ సమస్య అపరిష్కృతంగానే నిలిచింది. 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చినప్పుడు దీనికి సంబంధించి చర్యలు చేపట్టాలనుకున్నా సాధ్యం కాలేదు. 201819 మధ్య అప్పటి ప్రభుత్వం ఈ అంశంపై తీసుకున్న చర్యలు కూడా ముందుకు సాగలేదు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యను ఏదో ఒక విధంగా కొలిక్కి తీసుకురావాలని భావించి, పంచ గ్రామాల పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలను అమరావతికి పిలిపించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో బుధవారం జరిగిన సమావేశంలో పంచ గ్రామాల సమస్య పరిష్కారానికి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింహాచల దేవస్థానానికి గాజువాక, పెదగంట్యాడ ప్రాంతాలలో 420 ఎకరాలు భూమి ఉన్నట్టు గుర్తించారు. ఈ భూమికి బదులు 610 ఎకరాలు భూమిని, సింహాచల దేవస్థానానికి, అనువంశిక ధర్మకర్తలకు సమాన రిజిస్ట్రేషన్ విలువతో బదలాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భూముల విలువ 5,300 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ 420 ఎకరాల భూమిలో ఉన్న భవనాలను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల సుమారు 12 వేల కుటుంబాలకు ఎంతో మేలు జరగనుంది. ఇది ఇలా ఉండగా గాజువాకలో ఈనాం భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది. ఆయా భూములకు సంబంధించి వివిధ కోర్టులో ఉన్న కేసులన్నింటిపై గురువారం కౌంటర్ దాఖలు చేయాలని కూడా ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. కాగా బుధవారం జరిగిన ఈ సమావేశానికి సంబంధించిన నిర్ణయాలను క్యాబినెట్ లో చర్చించి దీనికి సంబంధించిన జీవోను ప్రభుత్వం విడుదల చేయబోతోంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అనేకమంది జీవితాలలో వెలుగు నింపింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై పంచ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబుతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు పల్ల శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణు కుమార్ రాజు, పీలా గోవింద్ గండి బాబ్జి, వి.ఎం.ఆర్.డి.ఏ.ఛైర్మన్ ప్రణవ్గోపాల్, ఆలయ ఉన్నతాధికారులు ఉన్నారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బిఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి:
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బిఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బిఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-02-25) అమలాపురం - మెయిన్ రోడ్; PGC2SGL9882079, 9941331, 0068809, 0068424, 0096771, 0146084, 0157562. అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL9906872, 0036695, 0032085, 0159325. అనంతపురం - సుభాష్ రోడ్; PGA7SGL9850231. చీరాల - సంత బజార్; PEJ9SGL10029776. కడప - భాగ్యనగర్ కాలనీ; PGA9SGL9846499, 0034365, 0096373. ఏలూరు - వసంత మహల్ స్ట్రీట్; PEG8SGL10025209. గుడివాడ - బిజిఎల్; P563SGL6282590, 0049255, 0096885, 0108774, 0154384. గూడూరు; P5N7SGL8708895, 0079215, 0115490. జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్; PGH1SGL9842481, 9945300. కాకినాడ - జగన్నాయకపూర్; PBW1SGL9920367, 9917146, 9944782, 0009202. రాజమండ్రి - దేవి చౌక్; PBW3SGL9847189, 0030629, 0085377, 0094845, 0177319, 0169187. తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL10019196. తుని - సినిమా రోడ్; PBW9SGL9843760, 0021699. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL9848189, 9932263, 9980792, 0100595, 0096145, 0103216, 0101088. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL9863850, 9868176, 9958784, 9976330, 0003373, 0018372, 0048040, 0128764, 0171212. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL9845730, 9971644, 0030522, 0030880, 0066420, 0066909, 0140680, 0177324, 0175137. (13-02-25) గుంటూరు - అరుండేల్‌పేట; PEK1SGL8930548, 9849474. హిందూపురం - ధనలక్ష్మి రోడ్; PEG4SGL9846135, 9859229, 0082116, 0140762, 0170266, 0176016, 0169249. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL9861142, 0023409, 0023825, 0138508. మదనపల్లె - ఎన్‌టిఆర్ సర్కిల్; PEG6SGL9863448, 9961895, 9965800, 0101696, 0109779. పర్లాకిమిడి; PW03SGL7268576, 7966954, 8225183, 8225849, 9507524. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL10127625. వైజాగ్ - బీజీఎల్; P408SGL9884529, 9885529, 9880577, 9902558, 9956026, 9995625, 0060179, 0060578, 0085619, 0100420. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL9885638, 9996095, 0020557, 0035730, 0034865, 0062040. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL9868710, 9869530, 9928194, 0087632, 0078676, 0101580, 0110433. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL10007180, 0144350. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL10067264, 0112989. వైజాగ్ - పెదవాల్తేరు; PI56SGL9850037, 9872224, 0178230. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL9917077, 9972087, 0052430, 0049404. (14-02-25) నంద్యాల - శ్రీనివాస్ నగర్; PE01SGL9848308, 9934234, 9952698, 0061626, 0096579, 0096354, 0146866, 0152560. నరసరావుపేట - అరుండేల్‌పేట; PE02SGL9894999, 9927876, 9990888, 0023733, 0086056, 0100900, 0173257, 0170697. నెల్లూరు - బీజీఎల్; P468SGL9958615, 0101404, 0110780, 0146392, 0156608, 0172613, 0174129. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL9869848, 9997972. నెల్లూరు - నవాబ్‌పేట్; PXB4SGL9860062, 0066853, 0068936, 0127072. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL9923447, 9923750, 9980437, 9990518, 0060494, 0086826. ఒంగోలు అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 9992012, 0083929, 0152645. పీలేరు - కడప రోడ్; PEG3SGL10053829, 0078803, 0178495. (17-02-25) కాశీబుగ్గ - కెటి రోడ్; PEG5SGL9886422, 9965495. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL9868219, 9903514, 9958491, 9990736, 0036744, 0046334, 0061371, 0112336. రాయచోటి - బంగ్లా రోడ్; PBW4SGL9843864, 9859621, 9873795, 9920678, 9971874, 0081661, 0084991, 0097792, 0139190, 0159766, 0159567. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL9920195, 9990238. సూళ్ళూరుపేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL9862391, 9897903, 9916660, 9940519, 9969060, 9981962, 0054717, 0080561, 0088210, 0127034, 0144935. తాడిపత్రి - యల్లనూరు రోడ్; PBW8SGL9849878, 9850480, 9872197, 9887058, 9884795, 9885002, 9921332, 9927674, 9939633, 9977284, 0017237, 0016419. విజయనగరం - ఫోర్ట్ ఏ జి రోడ్; PBX1SGL8969523, 8973007, 9215900, 9499991, 9848261, 9868231, 9907076, 9963112, 9963773, 9963435, 9963975, 9977901, 0003508, 0037651, 0085069, 0138727, 0152938. విజయనగరం - ఎంజి రోడ్; PCZ4SGL10037119, 0088439. (18-02-25) శృంగవరపు - కోట; PBW6SGL9873206, 9870092, 9882401, 9907183, 9903617, 0008036, 0095867, 0114779. తెనాలి - గాంధీ చౌక్; PEK2SGL9942367, 0077481, 0097273. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL10077470. తిరుపతి - బీజీఎల్; P442SGL9885402, 9979558, 9995936, 0156604. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL8722970, 8965783, 9525590. తిరుపతి - ఆర్‌సి రోడ్; PNB2SGL8149793, 8846316. విజయవాడ - అజీత్ సింగ్ నగర్; PLB9SGL9522032, 9957568, 9957279, 0107898. విజయవాడ - భవానీపురం; PMB1SGL9846901. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL9918940, 9977912, 0176254, 0175613. వైజాగ్ - మధురవాడ; PI93SGL9881867, 9981542. వైజాగ్ - పెందుర్తి; PI92SGL9849172, 9922885, 9916374, 9944288, 9955909, 0022609, 0030719, 0100606, 0111356, 0111513, 0112671, 0111645, 0130633, 0174386, 0174083, 0169921. (19-02-25) విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL10052652, 0048423, 0108457, 0155904, 0179572. విజయవాడ - ఏలూరు రోడ్; PMB2SGL9857334, 9956369, 0021791, 0034394, 0155218. విజయవాడ - గురునానక్ కాలనీ; PGH4SGL9990289, 0002493. విజయవాడ - ఇబ్రహీంపట్నం; PMB6SGL9886072, 9919557, 0019239. విజయవాడ - మొగల్‌రాజ్‌పురం; PGA8SGL9850996, 0034536, 0179670, 0178141. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL10006247, 0142134.
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

అందరితో మర్యాదగా ఉండాలి. కానీ సన్నిహితంగా కొందరితోనే ఉండాలి.

న-వి.జాన్సన్

# హృదయవిదారకం..

శ్రవణా నక్షత్రంలో మోని అమావాస్య రావడంతో ప్రయాగ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద కుంభమేళాకు ఇసుకేస్తే రాలనంత మంది భక్త కోటి విచ్చేసారు. ఈ సందర్భంగా బుధవారం తెల్లవారుఝామున సంగం ఘాట్ వద్దజరిగిన తొక్కిసలాటలో కనీసం 30 మంది భక్తులు దుర్మరణం పాలైన విషాద ఘటన యావత్ భక్తుల మనసులనుకలచివేసింది. నిజానికి బుధవారం జరిగిన సంఘటనకు భాష్యాలు చెప్పడం కష్టతరం. త్రివేణి సంగమం ప్రాంతంలో కుంభమేళాలు కొత్తేమీ కాదు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయడంలోనూ, అక్కడి ప్రభుత్వాలకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయి. కుంభమేళా మరో నెల రోజుల పాటు జరుగుతున్నప్పటికీ మోని అమావాస్య రోజున అమృత పుణ్యస్నానం చేయాలని భక్తజనులు ఆత్రుత పడుతుంటారు. అందుకు తగ్గట్టుగా ముందుగానే అన్నీ ఏర్పాట్లు చేసుకుంటారు. ఈ పుణ్య స్నానాలకు దాదాపు పది కోట్లమంది వస్తారని అంచనాతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భారీ స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేసింది. కుంభమేళా మొదలైనప్పటినుంచి యావద్భారత దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఎంతోమంది భక్తులు త్రివేణి సంగమ స్నానానికి తరలి వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఆ ప్రాంతంలో ఎన్నో వందల స్నాన ఘట్టాలు కూడా ఏర్పాటు చేసారు. గంగానది పొడవునా ఉండే ఈ ఘాట్‌లలో ఎక్కడ్డినా స్నానం ఆచరించేలా జరిగిన ఏర్పాట్ల గురించి భక్తులకు తెలుసు. కానీ పరమ పవిత్ర దినం రోజున త్రివేణి సంగమంలో స్నానం మోక్షాన్ని కలిగిస్తుందనే నమ్మకంతో ఎక్కువ మంది అమృత పవిత్ర స్నానాలు ఆచరించేందుకు వచ్చారు. అక్కడ పుణ్యస్నానం చేస్తే సకల పాపాలూ తొలగిపోయి పుణ్యం లభిస్తుందని అభిలషించారు. స్నానాలలో పాటు దానధర్మాలుచేయడం వలన శుభఫలితాలు, పుణ్యం ప్రాప్తిస్తుందని భక్తుల విశ్వాసం. పితృ తర్పణాలు కూడా ప్రతీతి గత పది రోజుల్లో 15కోట్ల మంది పుణ్యస్నానాలు చేయగా, ఈఒక్క రోజునే భక్తకోటి తరలివచ్చారు. సాధు సంతులు, అఖాడాలు, బాగా సాధువులు, కిన్నెరలు తరలి వచ్చారు. సామాన్యులు అదే తపనతో సామాన్యులు వచ్చారు. తెల్లవారుఝామునే పుణ్య స్నానాలు చేసి, దానధర్మాలు, పితృకార్యా లు ఆచ రించుకోగలిగితే రద్దీని తట్టుకోవచ్చునని భక్తులు భావించా రు. ముందు రోజు రాత్రే స్నానఘట్టాలు చేరి అక్కడేఇసుక తిన్నెలపై విశ్రాంతి తీసుకున్నారు. వారు మేలుకునే సరికి బయటి ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఒక్కసారిగా దూసుకు రావడం, అప్పటికే ఉన్న వారు మేలుకొని వారి ప్రయాణ సామాగ్రి శ్రద్ధ చేసు కోలేక జరిగిన తొక్కిసలాటలో దుర్మరణం పాలయ్యారు. ఎన్నో ఘాట్లున్నా త్రివేణి సంగమ ప్రాంతంలో ఉన్న సంఘం ఘాట్ వద్దకే అందరూ చేరుకున్నారు. ఇక్కడ స్నానం చేస్తేనే పుణ్యఫలం దక్కుతుందనే ఉద్దేశంతోఅధిక సంఖ్యలో భక్తులు ఈ ఘాట్‌కి చేరుకున్నారు. అఖాడాలు, సాధు సంతులు ఉదయం పూట రెండుసార్లు స్నందకు చేయాల్సి వస్తుంది. జరిగిన దుర్ఘటనతో వారినిసాయంత్రం వరకు కదలి రావద్దని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిలిపివేసి భక్తుల రాకపోకలు నియంత్రించడంలో మరింత పెద్ద ప్రమాదాన్ని తప్పించారు. 1954 లో ఫిబ్రవరి 3న నిర్వహించిన తొలి కుంభమేళాలో దాదాపు 800 మంది భక్తులు ప్రణకు అనంత వాయువుల్లో కలిసి పోయారు. భక్తి పారవశ్యంలో రద్దీని సైతం లెక్కచేయ కుండా తీర్థయాత్రలకు వచ్చే భక్తులకు ఇలాంటి సందర్భాలు ఎదురవుతుంటాయి. నిన్నగాక మొన్న తిరుపతిలో వైకుంఠ ద్వారదర్శనం సందర్భంగా టోకెన్‌ల క్యూ కోసం పరుగులు తీయడంతో తొక్కిసలాట జరిగింది. అదికేవలం అధికారుల మధ్య సమన్వయం లేక మానవ తప్పిదం కారణంగా జరిగింది. ఈసారి అలా కాదు ఒకేరోజు పుణ్య స్నానాలు చేయాలన్న తలంపుతో చిక్కుకున్నారు. నిన్ననే జరిగిన మరో సంఘటన కూడా ఈ కోవలోదే. అయితే ఆ సంఘటనలో ఏడుగురు దుర్మరణం చెందారు. జైనుల కొలిచే ఆదినాథ్ దేవుని అభిషేకం కార్యక్రమానికి వచ్చిన భక్తులు సామర్థ్యానికిమించి అక్కడ ఏర్పాటు చేసిన వేదిక పైకెక్కి కిందపడి నలిగిపోయారు. 2003 ఆగస్టు 27న మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో కుంభమేళా పవిత్ర స్నానాల సమయంలో జరిగిన తొక్కిసలాటలో 39మంది మృతిచెందారు. 2005 లో రాష్ట్రంలోని సతారాం జిల్లాలో మంధర్ దేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 350 మంది భక్తులు మృతిచెందారు. రాజస్థాన్‌లోని చాముండా ఆలయంలో 2008 సెప్టెంబరు 30న జరిగిన తొక్కిసలాటలో 250 మంది మృతిచెందారు. అదే సంవత్సరం హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 162 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంతకన్నా దారుణమై తొక్కిసలాట వదంతిని నమ్మి భక్తులు వంతెన మీద నుంచి ఇటూ అటూ పరుగెత్తడం వల్ల జరిగింది. 2013 అక్టోబరు 13న మధ్యప్రదేశ్‌లోని దాటియా జిల్లాలోని రతన్‌గఢ్ ఆలయం వద్ద వంతెన కూలబోతోందన్న వదంతి 115మందిని బలితీసుకొంది. మరికొన్ని తొక్కిసలాటల్లోనూ పదుల కొద్దీ జనం మృతిచెందారు. భక్తుల రద్దీతో జరిగిన తొక్కిసలాటల గురించి చెప్పుకోవాలంటే గతంలో గోదావరి నది పుష్కర సమయంలో 27 మంది చనిపోయారు. పాలకులు అన్నీ జాగ్రత్తలు తీసుకున్నా, ఎక్కడి కొన్ని లోటుపాట్లు కారణంగా ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తాయి. తాజాగా జరిగిన తొక్కిసలాట కేవలం చీకటి రాత్రులు కావడం, ఒకే ఘాట్‌లో స్నానం చేస్తే పుణ్యం వస్తుందనే భక్తి భావనతో అందరూ ఒకే చోటకు

సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.



సెనెకా

గౌరవం అన్నది పదవులు హోదాలు పొందడంలో లేదు. పదవులు, గౌరవాదులకు మనం అర్హులం అనే భావన లోనే గౌరవం ఉంటుంది.



అరిస్టాటిల్

# శత ప్రయోగాల వేదిక శ్రీహరికోట

*వందవ ప్రయోగం జిఎస్ఎల్వీఎఫ్15 ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగి లోకి ప్రవేశపెట్టడంతో శ్రీహరికోట రికార్డులకెక్కింది. 1979 ఆగస్ట్ 10న ఎస్ఎల్వి 3ఇ1 రాకెట్‌ద్వారా రోహిణి టెక్నాలజీ పేలోడ్‌ని మొదటిసారిగా ప్రయోగించింది. 2024 డిసెంబర్ చివరి వారంలో స్పేడెక్స్ మిషన్‌లో భాగంగా ప్రయోగించిన పిఎస్ఎల్విసి 60 షార్ నుంచి చేసిన 99వ ప్రయోగం. తొలి ప్రయోగం చేసిన 46 ఏళ్లలోనే ఈ ప్రగతి సాధించడం విశేషం. ఈ ప్రయోగంలో పాలుపంచుకున్న ప్రతీ ఒక్కరూ అభినందనీయులే! ఇది ప్రతీ భారతీయుని విజయం.*

డి జె మోహన రావు

శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్లోని రెండో లాంచ్ ప్యాడ్ నుంచి నుండి జనవరి 29న తన వందవ ప్రయోగం జిఎస్ఎల్వీఎఫ్15 ద్వారా ఎన్విఎస్ 02 నావిగేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగి లోకి ప్రవేశపెట్టడంతో శ్రీహరికోట రికార్డులకెక్కింది. 1979 ఆగస్ట్ 10న ఎస్ఎల్వి 3ఇ1 రాకెట్‌ద్వారా రోహిణి టెక్నాలజీ పేలోడ్‌ని మొదటిసారిగా ప్రయోగించింది. 2024 డిసెంబర్ చివరి వారంలో స్పేడెక్స్ మిషన్‌లో భాగంగా ప్రయోగించిన పిఎస్ఎల్విసి 60 షార్ నుంచి చేసిన 99వ ప్రయోగం. తొలి ప్రయోగం చేసిన 46ఏళ్లలోనే ఈ ప్రగతి సాధించడం విశేషం. ఈ ప్రయోగంలో పాలుపంచుకున్న ప్రతీఒక్కరూ అభినందనీయులే! ఇది ప్రతీ భారతీయుని విజయం. ఈ సందర్భంగా ఒకసారి మన అంతరిక్ష విజయ పరంపరను పునరావలోకనం చేసుకుందాం. స్వాతంత్రం వచ్చిన తొలి నాళ్లలోనే దేశరక్షణ అవసరాలు, అభివృద్ధికి అంతరిక్ష పరిజ్ఞాన అవసరాన్ని గ్రహించిన భారత ప్రభుత్వం అంతరిక్ష పరిశోధనా వ్యవస్థను ఏర్పరిచేందుకు సన్నాహాలు మొదలు పెట్టింది. భారత అంతరిక్ష పరిశోధనావ్యవస్థకు పితామహుడైన విక్రం సారాభాయ్ 1957లో రష్యా మొట్టమొదటి ఉపగ్రహం స్పుత్నిక్‌ను ప్రయోగించిన తరువాత మనదేశానికి కూడా ఉపగ్రహ అవసరాన్ని నాటి ప్రధాని నెహ్రూకు తెలియజేసి సాంకేతిక పరిజ్ఞాన్ని సామాన్యులకుఅందుబాటులోకి తీసుకొచ్చేటప్పుడే మన దేశంలోని ఎన్నో సమస్యలను పరిష్కరించవచ్చని ఒప్పించి, 1962లో భారత అణుశక్తి వ్యవస్థ పితామహుడయిన హోమీ బాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్‌రీసెర్చ్ (ఇన్‌కోస్పార్)ను ఏర్పరిచారు. భవిష్యత్తులో ఇతర దేశాలు ఉపగ్రహానికి కావలిసిన సకల పరికరాలను అందించకపోవచ్చని ముందుగానే ఊహించిన సారాభాయ్ అవసరమయిన అన్ని భాగాలనూ దేశీయంగానే తయారు చేసేదిశగా ప్రయత్నం చేసారు. 1969లో ఇన్‌కోస్పార్ ఇస్రోగా రూపొందింది. ఉపగ్రహాలను తయారు చేయడంతోపాటు వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగిఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన సారాభాయ్‌శాటిలైట్ లాంచ్ వెహికిల్ (ఎస్ఎల్వి) ఉపగ్రహ వాహకనౌక రూపకల్పనకు నాంది పలికారు. మొదటి నుండి ఉపగ్రహాల నిర్మాణాన్నే దృష్టిలో పెట్టుకొని దానికి అవసరమైన భూ ఉపరితల లక్షణాలను అధ్యయనం చేసేందుకు కేరళలో త్రివేంద్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నెలకొల్పి అమెరికా, రష్యాలనుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరితలాన్ని అధ్యయనం చేయడం మొదలు పెట్టారు. కానీ దీని చుట్టూ జనసంచారం ఎక్కువగా ఉండడం, పైగా ఆ కేంద్రం మినీ రాకెట్ ప్రయోగాలకే పరిమితం కావడం కారణాన్న భవిష్యత్తులో చేయబోయే భారీ రాకెట్ ప్రయోగాల దృష్ట్యా భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం మరోచోట రాకెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అనువైన రాకెట్‌ప్రయోగ కేంద్ర స్థలం కోసం అన్వేషణలో అన్నిప్రాంతాలనూ పరిశీలిస్తూ రాగా శ్రీహరికోట దీవి ఆయన కంటపడింది. రాకెట్ ప్రయోగ కేంద్రం భూమధ్య రేఖకు ఎంత దగ్గరగా ఉంటే భూమ్యాకర్షణను అధిగమించి పైకి వెళ్లేందుకు రాకెట్‌కు అంత తక్కువ ఇంధనం ఖర్చౌతుంది. శ్రీహరికోట భూమధ్య రేఖకు దగ్గరగా ఉండడం ఇస్రో ఈస్థలాన్ని ఎంచుకోవడానికి ఒక కారణం. భౌగోళికంగా సాంకేతికంగా, ప్రపంచంలోనే



ప్రథమ స్థానంలో ఉన్న ఫ్రెంచి గయానాలోని కౌరు రాకెట్ ప్రయోగ కేంద్రం భూమధ్య రేఖకు కేవలం ఏడు డిగ్రీల అక్షాంశంలోనూ, ఎంతో గొప్పదిగా చెప్పుకునే అమెరికాలోని కేఫ్ కెన్నెడీ రాకెట్ ప్రయోగ కేంద్రం భూమధ్య రేఖకు 28 డిగ్రీల అక్షాంశంలోనూ ఉండగా శ్రీహరికోట 13డిగ్రీల 43 సెకండ్ల అక్షాంశం మీద ఉంది. భూమధ్య రేఖకు అత్యంత దగ్గరగా ఉన్నకేంద్రాల్లో ప్రపంచంలో రెండోస్థానంలో ఉంది. ఇంకా రాకెట్ ప్రయోగ దిశలో భూభాగాలేవీ లేకపోవడం, ఒకవేళ ప్రయోగమేదైనా విఫలమైనా రాకెట్ శకలాలు సముద్రంలో పడిపోయేందుకు వీలుండడం లాంటి కారణాలు కూడా కలిసి రావడం దీనిప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. 1969 లో శ్రీహరికోట రాకెట్ కేంద్రంగా ఎంపికైంది. ఇక్కడ నుంచి 1979 ఆగస్ట్ 10న ఎస్ఎల్వి 3ఇ1 రాకెట్ ద్వారా రోహిణి టెక్నాలజీ పేలోడ్‌ని ప్రయోగించింది. కానీ ఈ ప్రయోగం సఫలం కాలేదు. షార్‌నుంచి ఇస్రో జరిపిన 99ప్రయోగాల్లో 9 మాత్రమే విఫలమయ్యాయి. విజయవంతమైన ప్రయోగాల్లో 129 స్వదేశీ ఉపగ్రహాలను, 433విదేశీ ఉపగ్రహాలను, రెండు ప్రైవేట్ ఉపగ్రహాలను, ఒక గగనయాన్ టెస్ట్ వెహికిల్ డీ వన్, 18స్టూడెంట్ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించింది. 2008 లో చంద్రయాన్1 , 2014లో మంగళ్‌యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలి పరీక్ష, 2016లో ఒకేరాకెట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం, 2017లో ఒకే రాకెట్టుతో 104 ఉపగ్రహాల ప్రయోగంతో ప్రపంచ రికార్డు, 2017లోజిఎస్ఎల్వి మార్క్3 ప్రయోగం, 2023లో చంద్రయాన్ 3విజయవంతమయ్యాయి. దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను కూడా విజయవంతమైంది. నావిగేషన్ విత్ ఇండియన్ కాన్స్టెలేషన్ (ఎన్విఎస్) అనేది భారతదేశ స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్. ఇది మనదేశంలోని వినియోగదారులకు అలాగే భారతభూభాగానికి మించి1500 కి.మీ విస్తరించి ఉన్న ప్రాంతానికి కచ్చితమైనస్థానం, వేగం, సమయ (పివిటి) సేవలను అందించడానికి రూపొందించబడింది. ఇది రెండురకాల సేవలను అందిస్తుంది. అవి ఒకటి స్టాండర్డ్ పొజిషనింగ్ సర్వీస్ (ఎస్పీఎస్), రెండు రిస్ట్రిక్టెడ్ సర్వీస్ (ఆర్ఎస్). ఎస్పీఎస్ 20 మీటర్ల కంటే మెరుగైన స్థాన ఖచ్చితత్వాన్ని, సేవా ప్రాంతంలో 40నానోసెకెన్‌కంటే మెరుగైన సమయ కచ్చితత్వాన్ని అందిస్తుంది. రెండో తరం ఉపగ్రహాల్లో మొదటిదైన ఎన్వీఎస్01ను 2023 మే 29న జీఎస్ఎల్వీఎఫ్ 12 ద్వారా ప్రయోగించారు. తొలిసారిగా ఎన్వీఎస్01లో స్వదేశీ అణు గడియారాన్ని ప్రయోగించారు. ఎన్వీఎస్ సిరీస్లోని రెండో ఉపగ్రహం ఎన్వీఎస్02ను ఎల్1, ఎల్5, ఎస్‌బ్యాండ్లలో నావిగేషన్ పేలోడ్తో కాన్ఫిగర్ చేయడంతో పాటు సీబ్యాండ్లోని పేలోడ్ను దాని మునుపటి ఎన్వీఎస్01 మాదిరిగానే రూపొందించారు. ఇది 2250 కిలోల లిఫ్ట్‌ఆఫ్ ద్రవ్యరాశి, 3కిలోవాట్ల పవర్ హ్యాండ్లింగ్‌సామర్థ్యంతోస్టాండర్డ్ 2కె బస్ ప్లాట్ఫామ్ పై కాన్ఫిగర్‌చేయబడింది. ఐఆర్ ఎన్ఎస్ఎస్ 1ఈ స్థానంలో 111.75 డిగ్రీల ఉష్ణోగ్రతను అమర్చనున్నారు. ఎన్వీఎస్02 కచ్చితమైన సమయ అంచనా కోసం స్వదేశీ, సేకరించిన పరమాణు గడియారాల కలయికను ఉపయోగిస్తుంది. ఎన్వీఎస్02 ఉపగ్రహాన్నిఇతర ఉపగ్రహ ఆధారిత వర్క్ సెంటర్ల సహకారంతో యుఆర్ శాటిలైట్ సెంటర్ (యుఆర్ఎస్సి)లో రూపొందించి అభివృద్ధి చేసి, ఇంటిగ్రేట్ చేశారు. ఉపగ్రహం వివిధదశల్లో దాని పనితీరు సమ్మతి సమగ్ర ప్రీషిప్‌మెంట్ సమీక్ష డిసెంబర్ 27, 2024న పూర్తయింది. ఈ ఉపగ్రహాన్ని 2025 జనవరి 05న భారత ప్రయోగ కేంద్రం ఎస్డీఎస్సీ షార్కు పంపారు. ఇది విజయవంతం అయింది. జై భారత్ ! జై భారత్! •

# ట్రంప్ టారిఫ్ ఆంక్షల బెదరింపులు

బి.మధుపాళి

డెబ్బైఎనిమిదేళ్ల డొనాల్డ్ ట్రంప్ అమెరికా 47వ అధ్యక్ష ఎన్నికల్లో ప్రచారం నుంచి మొదలుకొని జనవరి 20, 2025 రోజుల ప్రమాణ స్వీకారం చేసే వరకు సంచనాలకు తెరలేపుతూనే ఉన్నారు. అమెరికాలో తిష్టవేసిన అక్రమ వలసదారులంటూ కొందరిని గుర్తించి, అమానవీయంగా వారి కాళ్లకు, చేతులకు బేడీలువేసి, అంతర్జాతీయ నేరస్తుల వలె వారివారి దేశాలకు అమెరికన్ మిలటరీ విమానాల్లో తరలించడం లేదా డిపోర్టేషన్ కూడా చూస్తున్నాం. ఏ దేశమైనా తమ పౌరులను వెనక్కి తీసుకోవడానికి నిరాకరిస్తే ఆ దేశాల వస్తు దిగుమతులకు భారీగా టారీఫ్‌లు లేదా సుంకాలు విధిస్తామంటూ ఆంక్షల కొరడాతో తన అతితెలివిని ప్రదర్శించి ఒప్పిస్తున్నారు. అమెరికా ఫస్ట్ అంటూనే యూఎస్‌కు బంగారు భవిష్యత్తు ఇస్తానని, తన దేశ పౌరులను అధిక ధనవంతులుగా మార్చుతానని పలుమార్లు ప్రకటనలు కుమ్మరించారు. కాళ్లకు, చేతులకు బేడీలు వేసి అమానవీయంగా, అమెరికాకు నష్టం కలిగించే అన్ని దేశాల మెడలపై అధిక సుంకాల కత్తులను ఝులుపుతానని, భారత్‌తో సహా ఏ దేశాన్ని వదలనని బెదిరిస్తున్నారు. విదేశీ వస్తు దిగుమతులపై అధిక సుంకాలను విధిస్తూ, అమెరికన్ పౌరులపై పన్నుభారాన్ని పూర్తిగా తగ్గిస్తానని, అసలు ఆదాయ పన్నువిధానాన్ని తొలగిస్తానని తన వీరప్రతాపం చూపిస్తున్నారు. డిపోర్టేషన్ చేస్తున్న సైనిక విమానాలను అనుమతించేది లేదని అడ్డుకునే ప్రయత్నాలుచేస్తున్న బ్రెజిల్, మెక్సికొలంబియా, గ్వాటెమారా, హోండూరస్, ఎల్‌సాల్వడార్ లాంటి దేశాలను టారీఫ్ ఆంక్షల బెదిరింపులతో లొంగదీసుకోవడం జరుగుతుంది. చైనా వస్తువులపై కనీసం 10 శాతం సుంకం విధించడంతోపాటు మెక్సికో, కెనడా దిగుమతులపై 25శాతం సుంకాలు విధిస్తామని నిర్ణయించడంతో ట్రంప్ టారీఫ్ సంక్షోభంతో ప్రపంచ దేశాలు గజగజవణుకుతున్నాయి. నిజానికి ఒక దేశ వస్తు దిగుమతులపై విధించే టారీఫ్ లేదా సుంకం అనేది దేశీయ పన్నుగా మాత్రమే పరిగణించబడుతుంది. విదేశాల నుంచి అమెరికాకుచేరే ప్రతి వస్తువుపై దిగుమతి సుంకం లేదా టారీఫ్ అనే పన్నును అమెరికన్ వినియోగదారులు మాత్రమే చెల్లిస్తారని విశ్లేషిస్తున్నారు. అందుకే కాబోలు, అమెరికన్ పౌరులకై పన్నుల భారాన్ని తగ్గించేందుకు సుంకాలను పెంచుతున్నామని ట్రంప్ ప్రకటనలు చేస్తున్నారు. ఉదాహరణకు చైనాలో తయారై అమెరికాకు దిగుమతి అయిన ఒక కారు ఖరీదు 50,000 అయితే దానిపై 12,500 సుంకాన్ని దిగుమతి చేసుకున్న అమెరికన్ కంపెనీ మాత్రమే చెల్లిస్తుందని తెలుసుకోవాలి. ఇదే కారును అమెరికన్ వినియోగదారుడు కనీసం 70,000 చెల్లించి కొనాల్సి వస్తుంది. అనగా 50,000 ఖరీదైన కారును సుంకం విధించడంతో 70,000లకు అమెరికా వినియోగదారుడే కొనడం వల్ల ట్రంప్ పెంచిన టారీఫ్ భారం దిగుమతిచేసిన దేశంపై (చైనా)కాకుండా దిగుమతి చేసుకున్న దేశంపై (అమెరికా) మాత్రమే పడుతుందని గమనించాలి. అనగా ట్రంప్ పెంచనున్నా టారీఫ్ ఆర్థికభారం అమెరికా వినియోగదారులపై మాత్రమే పడడంతో నేటి ట్రంప్ అమెరికన్లపై పన్నుల భారం ఉండదని తన పిడివాదాన్ని వినిపిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ టారీఫ్‌లను పెంచడం వల్ల ఆయా వస్తువుల ధరలు అమెరికాలో చుక్కలను చూస్తాయని, కొన్నవారికి పరోక్షంగా టారీఫ్ ఆర్థికభారం వాతలు పడతాయని హెచ్చరిస్తున్నారు. అమెరికా ఎగుమతి చేసే వస్తువులకు ఆ దేశాలు సుంకాలను పెంచవద్దని, ఆ హక్కు తమకు మాత్రమే ఉందని నేరుగానే ట్రంప్ చెబుతున్నారు. గెలిచినా, ఓడినా తానదే పైచేయిగా ఉండాలనేతత్వం ట్రంప్‌ది మాత్రమేకాదు. అమెరికన్లదికూడా అని గత చరిత్ర రుజువు చేసింది. ప్రస్తుత ట్రంపరితనం చేస్తున్నది. అమెరికన్ డాలర్‌ను అంతర్జాతీయ ద్రవ్యంగా గుర్తించకపోతే లేదా అలాంటి ఆలోచనలు చేస్తే ఆ దేశాల అంతుచూస్తానని ఆర్థికంగా ట్రంప్ ఆవేశపడుతున్నాడు. మేం ఏంచేసినా ప్రపంచదేశాలు తలవంచుకొని వినాల్సి ఉందేఅంటూ ప్రత్యక్షంగానే హెచ్చరిస్తున్నారు. మేధో వలసలతో అన్ని దేశాల నుంచి సర్వోన్నత మేధావులను ఉచితంగా తమ దేశానికి రప్పించుకొని, పౌరసత్వం ఇస్తూ తను అగ్రరాజ్యంగా వెలు గొందుతున్న అమెరికా, ఒకవేళ వారందరినీ డిపోర్టేషన్ చేస్తే ట్రంప్ అమెరికా చుట్టు అజ్ఞానపు చీకట్లు కమ్ముకుంటాయని డొనాల్డ్ మరిచిపోయారు కాబోలు. •

# ప్రజావాక్కు



## జమిలి ఎన్నికలు నష్టమే!

ఇకపైదేశంలో జరిగేసార్వత్రికఎన్నికలు జమిలి ప్రాతి పదికపై జరిపేందుకు కేంద్రప్రభుత్వం సమయాత్తమవుతోంది. అయితే జమిలీఎన్నికలు మనదేశానికి నష్టమని, లౌకిక విలువలు, రాజ్యాంగమూలాలకువిఘాతం కలిగిస్తుందని, రాజ్యాంగ బద్ధమే కాదని, అమలులో అసాధ్యమని, రాజకీయ సంక్లిష్ట సంక్షోభాలకు దారితీస్తుందని మేధావులు, విశ్లేషకులు భావిస్తున్నారు. విదేశీ పాలకుల నియంతృత్వం తట్టుకోలేకస్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకోసంపోరాడి ప్రజాస్వామ్య పాలన ఏర్పరుచుకున్నాం. దీన్ని బలహీనపరచడం మంచి చర్యకాదు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే ఎంతఖర్చు అవుతుందనే విషయంపై సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ గత ఏడాదిలోనే అంచనాలను విడుదలచేసింది. ఒకేసారిఎన్నికలు నిర్వహిస్తేరూ.10 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసింది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలి

రాష్ట్ర అసెంబ్లీకి ఎమ్.ఎల్.ఎ.గా ఎన్నికయిన తరువాత సెషన్సు జరుగుతున్నంత కాలం హాజరు అవ్వాలి. వీరికి అత్యధిక జీతాలు ప్రజల సొమ్మునుండి చెల్లింపబడుతున్నాయని తెలుసుకోవాలి. నియోజకవర్గ సమస్యలను సభకునివేదించి పరిష్కారాలనుసూచించాలి. అంతేకాని సభకు హాజరు కాకుండా బయట నుండి విమర్శలు చేయడం సబబుకాదు. ఏవో కొన్ని విపత్కర పరిస్తుతులలో హాజరు కాకపోవచ్చు. అదివేరేసంగతి. తెలంగాణాలోప్రతిపక్ష నాయకుడు చంద్రశేఖర్‌రావు ఆంధ్రప్రదేశ్‌లో మాజీముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తమకు అసెంబ్లీకిరావడం ఇష్టం లేకుంటే రాజీనామాలు చేసి మరొకరికి అవకాశం ఇవ్వాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## రిజర్వేషన్ గడువు పెంచాలి

రైల్వే రిజర్వేషన్ ఇంతకుముందు మూడు నెలల ముందు చేసుకునే సౌకర్యం ఉండేది. కాని ఇప్పుడు రెండు నెలలకు కుదించారు. జనప్రయాణ రద్దీ దృష్ట్యా మళ్లీ 90 రోజులు పెడితే బాగుంటుంది. మామూలు ప్రయాణాలు కాకుండా తిరుమల సేవా, దర్శన టిక్కెట్లు, రైలు టిక్కెట్ల సమన్వయం కాకుండా ఉంది. అందువలన కూడా 90 రోజుల ముందు రిజర్వేషన్ సౌకర్యంగా ఉంటుంది.

-తిరుమల దేవి, హైదరాబాద్

## కేసులు రోజు వారీ విచారించాలి!

జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల్లో రోజువారీ విచారణ జరపాలని సిబిఐ కోర్టును సుప్రీంకోర్టు తాజాగా ఆదేశించింది. గతంలో కూడా సుప్రీంకోర్టు ఎం.పి.ల, ఎమ్మెల్యేల కేసులను సత్వరం విచారణజరిపి పరిష్కరించమనిఆదేశించినా అమలుకు నోచుకోలేదు! ఇప్పుడుకూడా రోజువారీ విచారణ చేపట్టామన్నారుకానీ నిర్దిష్టకాలంలో పరిష్కారంచేయమనిచెప్పలేదు? అలాగే మరి ఇతర ప్రజా ప్రతినిధుల కేసుల మాటేమిటి? సుప్రీంకోర్టు ప్రజా ప్రతినిధుల కేసుల విషయంలో మరింత స్పష్టమైన ఆదేశాలుఇవ్వాలి. జడ్జీలకు నాట్ బిఫోర్‌మి సౌలభ్యాన్ని రద్దు చేయాలి. అలాగే విచారణ మధ్యలో జడ్జీలను బదిలీ చేయడం సరి కాదు! న్యాయ కోవిదులు వీటిపై చొరవ చూపాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## ట్రంప్ చేతిలో చిన్నదేశాలు

అమెరికా గ్రేట్ అగైన్ నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్ తనవిధాన నిర్ణయాలతో అమెరికాకు ఉన్న నాయకత్వ స్థానాన్ని పక్కకు తప్పించేట్టుఉన్నారు. కంచెలతో అల్పాదాయా దేశాలను తన గుప్పిట్లో పెట్టుకోవాలి అనిచూడడం ఎంతవరకు సమంజసం. ఇప్పుడు ఒక్కటిమాత్రం స్పష్టంయూరప్ తన ప్రాభవాన్ని కోల్పోతున్నది. ఇక ఆసియా ప్రపంచ రారాజు కాబోతోంది. ఎందుకని భారత్ లాంటి దేశాలను ఇవ్వాళ ప్రపంచ విదేశాంగ విధానాలను ప్రభావితం చేస్తున్నాయ్‌మరి. ఇకపోతే ఇండో పసిఫిక్‌గా మారడమే దీనికి పెద్ద నిదర్శనం. అవుతే ఇక ప్రపంచ వాతావరణ ఒప్పందం 2015 నాటి పారిస్ ఒప్పందం నుండి బయటికి వచ్చి అమెరికా లాంటి దేశాలు మరింత బాధ్యతా రహితంగా వ్యవహరిస్తూ మరింతప్రభావాన్ని కోల్పోతున్నాయి.

-భారత అవినాష్, జనగామ

## అధికారులను నియమించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య అభివృద్ధికి ఎక్కువగా కృషి చేస్తుంది. టీచర్స్, లెక్చరర్స్, నియామకాలనుచేపట్టడం జరిగింది. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారులను కూడా నియమించాలి. ప్రతి జిల్లాలో చాలా తక్కువమంది మండల విద్యాశాఖ అధికారులుండడం వలన ఇతర మండలాలను ఇన్చార్జిగా అదనపు విధులను నిర్వహించడం వలన పరిపాలన పర్యవేక్షణ ఇబ్బందులున్నాయి. మండల పరిధిలో ఉన్న ప్రతి పాఠశాల విద్యార్థులకు విద్య అభివృద్ధికి కృషి చేయాలి. నియామకాలు పూర్తి అయ్యేవిధంగా ప్రభుత్వం కృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఉద్యోగ కల్పనతోనే దేశాభివృద్ధి సాధ్యం

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రజలచే ఎన్నుకున్న మన పాలకులు ప్రజల క్షేమం కోసం పెట్టుబడిదారుల్లాగా ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి ఉద్యోగ కల్పన కల్పిస్తే అప్పుడు దేశం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది. అయితే మన పాలకులు మేము పాలించే వాళ్లమే కానీ పెట్టుబడిదారుల్లాగా పెట్టుబడులు పెట్టలేమంటారు. డెమొక్రసీ దేశంలో ప్లూటోక్రసీగా మారింది. దీనిని ఆసరాగా చేసుకుని మన కార్పొరేట్లో పెట్టుబడిదారులు ఉద్యోగ కల్పన చేసేందుకు ఎన్ని రాయితీలు కల్పించిన ఉద్యోగ కల్పన అంతంత మాత్రంగానే ఉంది. అంతేకాకుండా పనిచేస్తున్న ఉద్యోగస్తుల పనిగంటలుపెంచి దేశాన్ని అభివృద్ధి చేస్తామని వారివాదన. పెట్టుబడిదారులకు లాభాలు పెరిగేందుకు పని గంటలు పెంచుతారని 150సంవత్సరాల క్రితమే కార్ల్‌మార్క్స్ అన్నారు. యువజనులు సుదీర్ఘ గంటలపాటు చేసే ఉత్పాదక కృషి ఒక వర్తమాన దేశాన్ని ధనిక దేశంగా మారుస్తుందని యువతరం మనసుల్లో నాటుకునేందుకే వారానికి 70 లేదా 90గంటల పాటు పనిచేయాలని నారాయణమూర్తి సుబ్రహ్మణ్యం చెప్పారు. వారి ఆ వ్యాఖ్యలు నేటి యువతరాన్ని జాతి నిర్మాణానికి పురిగొలిపే పిలుపులు అని భావించవచ్చు కానీ యువత నిరుద్యోగాన్ని తగ్గించేది ఎట్లా? యువతలో నిరుద్యోగత 2011-12లో ఆరుశాతం ఉండగా 2022-23లో 11 శాతానికి పెరిగింది. లక్షల్లో నిరుద్యోగ యువత ఉంటే వేళల్లో కూడా ఉద్యోగాలు నేడు దేశంలో లేవు. ఇక పనిగంటలు పెంచి ఉన్న యువ ఉద్యోగుల ద్వారా పనిచేయిస్తే కొత్తగా ఉద్యోగాలు అసలే ఉండవుకదా? మన యువతకు సాంకేతిక పరిజ్ఞానం లేదని అసలు ఉద్యోగాలు లభించని ఈ రోజుల్లో ఈ ఆలోచన విధానం సరైనదేనా? మరొకవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేడు సాంకేతిక రంగాని శాసించే పరిస్థితి వచ్చింది. యువతకు ఈ సాంకేతిక పరిజ్ఞానం లభించినదే కొత్త ఉద్యోగాలు కల్పనకు. కానీఉన్న ఉద్యోగాలు పోయే పరిస్థితి రాబోయే రోజుల్లో జరుగుతుందని ఈ ఏఐతో 9 కోట్లకు పైగా ఉండే ఉద్యోగాలు పోతాయని, 40శాతం పైగా కంపెనీలు ఉద్యోగులను తగ్గించుకుంటాయని, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఉద్యోగులుపై ఈ ప్రభావం ఉంటుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తాజా నివేదిక తెలియజేసింది. ఈ నేపథ్యంలో పని గంటలు పెంచడం నిరుద్యోగాన్ని నిర్మూలించడం ఆర్థిక అభివృద్ధిని సాధించడం అభివృద్ధిబాటలోయువత అడుగులు వేయడం సాధ్యమేనా? ముందుగా యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి. నిరుద్యోగంతో విదేశాలకు పోయేవారు 2011నుంచి నేటివరకు 16 లక్షల మంది భారతదేశ పౌరసత్వం వదులుకున్నారు. మరొకవైపు విద్యార్థులు కూడా దేశంలో తగిన విద్య ఉపాధి సౌకర్యాలు లేక విదేశీ విద్యకు ఉపాధికి పరిగెడుతూ అక్కడే స్థిరపడిపోతున్నారు. 2024 నాటికి భారతీయ విద్యార్థులు 8.5 బిలియన్ డాలర్లకు విదేశీ విద్యపై ఖర్చు పెడుతున్నారంటే మన




దేశం ఎటుపోతున్నది అర్థం చేసుకోవచ్చు. అభివృద్ధి అంటే అందరి వృద్ధి అంతేగాని కొందరి వృద్ధి కాదని గాంధీజీ అన్నారు. దేశ ఆదాయం ఎంత అనేది ముఖ్యం కాదు, ప్రజలకు కనీస అవసరాలు తిండి వసతి విద్యా వైద్యం మేరకు జరుగుతున్నది అనేది ముఖ్యం. దేశ ప్రజల స్వయం పోషకత్వం ఉద్యోగ కల్పనతోనే సాధ్యం. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత ప్రతిష్టంగా ఉందో నిర్ణయించడంలో కీలక అంశం నిరుద్యోగమే. ఉత్పత్తి కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొంటే ఆదాయాలు పెరిగి వస్తు సేవలకు గిరాకీ ఏర్పడి వస్తు సేవల ఉత్పత్తి అవసరం ఇంకాపెరిగే, ఉద్యోగ కల్పన జరిగే అవకాశాలు మెరుగవుతాయి. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుందనేది తెలిసిందే. జనాభాలో పని చేసే వయసులో ఉన్న వారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగాపాలు పంచుకునేది దేశాన్ని మునుముందుకు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహలతో పనిపాట లేకుండా ఉంటే ఈదేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిరక్ష ్యం చేస్తున్నందున యువతి జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లేకదా? యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి వారి శ్రమే. అయితే శ్రమ ఒకటే సరిపోదు. వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. అంతకుముందు అక్షరాస్యత తప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నా రని బహుళ జాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవదూరంకాదు. ఇంతవరకు దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతి యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించిపోతున్నారు. ఇప్పుడు బహుళ జాతి కంపెనీల యజమానులు కూడా పని గంటలు పెంచి ఉన్న ఉద్యోగుల ద్వారా పనిచేయించాలనుకోవడం దీర్ఘంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. దీని వల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురి కాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం, జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతో దేశం మెరిసిపోతుంది. మొత్తం శ్రామికులలో కేవలం 4.69శాతం మాత్రమే శ్రామికులకు ఎంతో కొంత నైపుణ్యం కలిగిఉన్నారు. మొత్తం శ్రామికులలో చైనాలు 24శాతం, అమెరికాలో52శాతం, యునైటెడ్ కింగ్డమ్ 68శాతం, జర్మనీలో 75శాతం, జపాన్‌లో 80శాతం, సౌత్ కొరియాలో 96శాతం శ్రామికులకు పూర్తి నైపుణ్యాలతోఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. నేడు మౌలిక వసతుల కల్పనకోసం ప్రభుత్వాలు భారీగా ఉద్యోగకల్పనతో ఆర్థికాభివృద్ధి జరిగి ప్రజల ఆదాయాలు, డిమాండు

30-1Pg5.qxd:30-1Pg5.qxd 1/1/02 6:36 AM Page 1



# అందరికి ఆరోగ్యం.. రూ. 25 లక్షల బీమా

## ఢిల్లీ ఎన్నికలకోసం కాంగ్రెస్ మేనిఫెస్టో



**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశరాజధాని అసెంబ్లీ ఎన్నికలంటేనే అన్ని రాజకీయపార్టీలకు ప్రతిష్టాత్మకం అవుతుంది. ఎవరికి వారు హామీల వర్షం కురిపిస్తున్నారు. బిజెపి అయితే రెండు మేనిఫెస్టోలు విడుదలచేసింది. ఇక అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ అయితే రోజుకొక కొత్త హామీ వినిపిస్తోంది. అన్ని పార్టీలతోను పోలిస్తే చివరికి కాంగ్రెస్ పార్టీకూడా తన మేనిఫెస్టో రెండోసారి విడుదలచేసినట్లే భావించాలి. అందరికీ ఆరోగ్యం పథకం కింద రూ.25 లక్షల వరకూ ఆరోగ్య బీమా కల్పిస్తామంటూ ముందుకువచ్చింది. కీలకంగా ఐదు గ్యారంటీలతో కూడిన మేనిఫెస్టోతో ముందుకువచ్చింది. మహిళలకు ప్రతినెలా రూ.2500 ఆర్థికసాయం ఇస్తామని వెల్లడించింది. మెహంగై ముక్తియోజన కింద సిలిండర్‌కు రూ.500 చప్పున వంటగ్యాస్; ఉచితరేషన్ కిట్, సీనియర్ సిటిజన్లు, వితంతువులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, నిరుపేదలకు నెలకు ఐదువేల చొప్పునపింఛన్ ఇస్తామని ప్రకటించింది. యువతకోసం ప్రైవేటు లేదా ప్రభుత్వరంగంలో ఒక ఏడాది అప్రెంటిస్‌షిప్ నెలకు రూ.8500 భృతి కల్పిస్తామని వెల్లడించింది. ప్యారీదీదీ కింద మహిళలకు ప్రతినెల రూ.2500 ఆర్థికసాయం చేస్తామని ప్రకటించింది. 300 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీలు హస్తం పార్టీప్రకటించింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరామ్‌రమేష్ పార్టీ అధ్యక్షుడు దేవేంద్రయాదవ్ బుధవారం ఈమేనిఫెస్టోను విడుదలచేసారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ఢిల్లీప్రజలకోసం ఐదు గ్యారెంటీలుప్రకటించారు.

గ్యారంటీ అంటే పౌరుల హక్కు. అర్థం. ఆప్ ,బిజెపిలు ఢిల్లీ కాలుష్యాన్ని కట్టడిచేయలేక పోతున్నాయని విమర్శించారు. ఇక ఢిల్లీలో తాము అధికారంలోకి వస్తే కులగణన నిర్వహిస్తామని పూర్వాంచల్ వాళ్లకోసం ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని దేవేంద్ర యాదవ్ తెలిపారు. కాగా ఫిబ్రవరి ఐదున ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆప్ బిజెపి, కాంగ్రెస్‌లు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాయి.



సెంచరీ కొట్టేశాం.. రాకెట్, ఉపగ్రహ నమూనాలు చూపిస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలు

# ఇస్రో, నాసా సంయుక్త ఉపగ్రహం నిసార్ ప్రయోగం త్వరలోనే

## ఇస్రో చైర్మన్ వి.నారాయణన్

**శ్రీహరికోట (తడ), జనవరి 29 ప్రభాతవార్త:** ఇస్రో, నాసాలు కలిసి సంయుక్తంగా నిసార్ ఉపగ్రహాన్ని శ్రీహరికోట నుంచి త్వరలో ప్రయోగిస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. జీఎస్ఎల్వి-ఎఫ్16 రాకెట్‌ద్వారా ఈ ప్రయోగం ఉంటుందన్నారు. బుధవారం ఆయన షార్‌లోని మీడియా సెంటర్లో సహచర శాస్త్రవేత్తలతో కలిసి మాట్లాడారు. రాకెట్ ప్రయోగం జరుగుతున్నంత సేపు నూతన సారధి నారాయణన్ కొంత ఉద్విగ్నతతో కనిపించారు. మూడు దశలు రాకెట్ ప్రయోగం ముగిసిన తర్వాత ఆయన ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. పక్కనే ఉన్న షార్ డైరెక్టర్ తదితరులను హత్తుకొని ఆనంద భాష్పాలు కార్చారు. బుధవారం తమిళులకు అత్యంత ఇష్టమైన తైఅమావాస్య కావడంతో పక్కా తమిళవాసి నారాయణన్‌కు అదేరోజు తొలి విజయం లభించింది. అనంతరం మీడియా సెంటర్లో ఆయన సహచర శాస్త్రవేత్తలతో కలిసి ఉపగ్రహం, రాకెట్ నమూనాలు ప్రదర్శించారు. భవిష్యత్ ప్రయోగాల గురించి ఆయన మాట్లాడుతూ గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శ్రీహరికోటలో మూడవ ప్రయోగ వేదిక శంకుస్థాపన కోసం ప్రధాని నరేంద్రమోడీని ఆహ్వానిస్తున్నామని, త్వరలోనే కార్యక్రమాల వివరాలు అందుతాయన్నారు. నాలుగవ ప్రయోగ వేదిక తమిళనాడులోని కులశేఖరపట్టణంలో నిర్మాణంలో ఉన్న సంగతిని గుర్తుచేస్తూ అక్కడ మరో రెండేళ్ల తర్వాత మాత్రమే రాకెట్ ప్రయోగాలు ఉంటాయని చెప్పారు. మిషన్ డైరెక్టర్ థామస్ కురియన్ మాట్లాడుతూ ఖచ్చితమైన ప్లేస్‌కి నావిక్ ఉపగ్రహం ప్రవేశించినట్లు చెప్పారు. వెహికల్ డైరెక్టర్ ధన, అసోసియేట్ వెహికల్ డైరెక్టర్ మేరీ మాథ్యూ, శాటిలైట్ డైరెక్టర్ కార్తీక్‌తోపాటు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, వీఎస్ఎస్‌సి డైరెక్టర్ కున్హికృష్ణన్, యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ శంకరన్, శాట్ డైరెక్టర్ నీలేష్ దేశాయ్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ మోహన్, ఇశాక్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్ఆర్ఎస్‌సి డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్, హెచ్ఎఫ్ఎఫ్‌సి డైరెక్టర్ టికె సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# సౌదీలోని జిజాన్‌లో రోడ్డు ప్రమాదం

## తొమ్మిదిమంది భారతీయులు మృతి

**దుబాయి, జనవరి 29:** సౌదీ అరేబియా పశ్చిమప్రాంతంలోని జిజాన్ సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో తొమ్మిది మంది భారతీయులు మరణించడంపట్లసౌదీ విదేశాంగశాఖ తీవ్ర విచారం వ్యక్తంచేసింది. జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్‌కు పూర్తిసమాచారం ఇచ్చామని, పూర్తిసహకారం అందిస్తోందని అధికారులు చెప్పారు. భారత్‌లోని అధికారులు, బాధితకుటుంబాలతో టచ్‌లో ఉన్నామని, ఈఘటనలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలనికోరుకుంటున్నట్లు జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం ఎక్స్‌లో పోస్టుచేసింది. మృతులు ఏప్రాంతానికి చెందినవారనేది ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ఈఘటనపై కేంద్ర విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ స్పందించారు. ప్రమాదంలో భారత పౌరుల మరణవార్త తనను తీవ్రంగా కలిచివేస్తోందన్నారు. బాధిత కుటుంబాలతో సంప్రదింపులు జరుపుతున్న జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం అధికారులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకుంటున్నట్లు తెలిపారు.

# 30 లక్షల ఉద్యోగులకు ట్రంప్ ఉద్వాసన!

## ఖర్చు ఆదా పనిలో ట్రంప్ సర్కార్



**వాషింగ్టన్, జనవరి 29:** అమెరికాలోప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ సర్కారు బై ఔట్‌ను ప్రకటించింది. ఆఫీస్ ఆఫ్ పర్సనల్‌మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమో కూడా జారీ అయింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాణాలు ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈనిర్ణయం తీసుకున్నట్లుతెలిపారు. ఈ మేరకు ఒక ఈమెయిల్ 20 లక్షలమంది ఉద్యోగులకు పంపించారు. స్వచ్ఛందంగా ఉద్యోగాలు వదులుకుంటే ఎనిమిదినెలల జీతం ఇస్తారని అందులో ఉంది. ఫిబ్రవరి ఆరవతేదీలోపు తమ నిర్ణయం వెల్లడించాలని స్పష్టంచేసారు.

ఉద్యోగాలు మానేద్దామని అనుకుని ఆగిపోయిన వారు ఈ విధానంఎంచుకోవచ్చని కొవిడ్ తర్వాత చాలా మంది ఉద్యోగులు రిమోట్ విధానంలో పనిచేస్తున్నారని, తాజాగా వారు వారానికి ఐదురోజులు ఆఫీసులకు రావాలని ట్రంప్ సర్కారు తేల్చిచెప్పింది.విధులకు హాజరుకావడం ఇష్టలేని ఉద్యోగులు ఈకొత్తపద్ధతి ఎంచుకోవచ్చని చెపుతున్నారు.పదినుంచి 15శాతం మంది ఈ కొత్త వ్యవస్థను ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఇది విజయవంతం అయితే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్లవరకూ తగ్గుతాయనిఅంచనా. ఓవైపు ఫెడరల్ నిధులు రుణాలను నిలిపివేసిన వేళ ఈ వార్త వెలుగులోకి రావడం ఇపుడు సర్వత్రా చర్చనీయాంశం అయింది. స్థానిక సంస్థల ప్రభుత్వాలు, లాభాపేక్షలేని సంస్థలపై ఈప్రభావం ఎక్కువ ఉంటుంది.

2023 చివరినాటికి సుమారు 30 లక్షలమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు చెపుతున్నాయి. దేశం మొత్తం ఉద్యోగుల్లో 1.9శాతానికి సమానం. ప్యూ రీసెర్చి కేంద్రం లెక్కలప్రకారం ఒక్కో ప్రభుత్వ ఉద్యోగి సగటున 12 ఏళ్లపాటు పనిచేస్తాడు. తాజాగా ట్రంప్ ఆఫర్‌ను కొద్దిశాతం మంది ఆమోదించినా అది ప్రభుత్వపాలన ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావంచూపుతుంది. అనుభవం ఉన్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, నీటిపరీక్షల విభాగం వైమానిక రంగం నిత్యావసర వస్తువుల రక్షణకు సంబంధించిన ఉద్యోగుల సంఖ్య తగ్గవచ్చని అంచనా. మరోవైపు అమెరిన్ ఫెడరేషన్ ఆఫ్‌గవర్నమెంట్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు ఎవరెట్ కెల్లీమాట్లాడుతూ వలంటరీ బైఔట్‌గానే చూడాలని డిమాండ్‌చేస్తున్నారు.

# కాంగ్రెస్, ఆప్‌ల పాలనలో చితికిన ఢిల్లీ ప్రజల బతుకులు

## ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశరాజధానిలో వచ్చేనెల 5వ తేదీ తర్వాత ఆప్ సర్కారు పోయి బిజెపి ప్రభుత్వం వస్తుందని, ఈమాట తాను చెప్పడంలేదని యావత్ ఢిల్లీప్రజలంతా ఆదే అంటున్నారని ప్రధానిమోడీ అన్నారు. ఢిల్లీ ప్రజలు ఇంటింటికీ నల్లానీళ్లు కావాలని ట్యాంకర్ మాఫియానుంచి విముక్తికల్పించాలని కోరుకుంటున్నారని ప్రధానిచెప్పారు. గత 11 ఏళ్లుగా అదికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ వారి ఆశలను నెరవేర్చడంలో విఫలం అయిందని విమర్శించారు. ఆప్ అబద్ధపు ఆహామీలను ఇపుడు ఢిల్లీప్రజలు నమ్మేపరిస్థితిలో లేరని, ప్రజలు డంబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ఈసభకు హాజరయిన జనసంఖ్యే చెపుతోందన్నారు.

ఢిల్లీ బిజెపి విడుదలచేసిన మేనిఫెస్టోను ప్రధాని ప్రశంసించారు. అన్ని వర్గా లకు సంక్షేమఫలాలు అందించేలా మానిఫెస్టో ఉందన్నారు. 21వ శతాబ్దంలో ఢిల్లీని కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్లు, ఆప్ 11 ఏళ్లు పాలించాయని, అయినా ఢిల్లీప్రజల బతుకుల్లో చెప్పుకోదగిన మార్పులు రాలేదని ప్రధాని విమర్శించారు. నిత్యం ట్రాఫిక్ జామ్‌లు పేలవమైన మౌలిక సదుపాయాలుడ్రైనేజి వ్యవస్థ కాలుష్యం మురుగునీరు తదితర సమస్యలు ఢిల్లీప్రజలను వేధిస్తున్నాయన్నారు.

కాగా సుమారు 27 ఏళ్లుగా ఢిల్లీలో అధికారానికి దూరమైన బిజెపి ఈసారి కచ్చితంగా అదికారంలోకి రావాలని పట్టుదలగా ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ కూడా పూర్వవైభవాన్ని సంతరించుకునేందుకు ప్రయత్నిస్తోందని మళ్లీ అధికారం తమదేనని ఆప్‌కూడా ధీమాతో ఉంది. పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో ఢిల్లీ నియోజక వర్గాల్లో ప్రధానిమోడీ తన ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ప్రధానితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, పార్టీ అధ్యక్షుడు జెపినడ్డా తదిత రులు కూడా ప్రచారంలో తమ జోరుహోరును కొనసాగిస్తున్నారు. మోడీ తన ప్రచారం మొత్తం కాంగ్రెస్, ఆప్‌లపైనే ఎక్కుపెట్టారు. హర్యానా యమునానదిని కలుషితం చేస్తోందని విష పూరితంచేస్తోందని ఆరోపించడంపై మోడీ మండి పడ్డారు.

హర్యానా ఢిల్లీలో నివసించేప్రజలు ఒకరు కాదా అని హరియానా ప్రజల బంధు వులు ఢిల్లీలోలేరా, తమ సొంతప్రజలు తాగే నీటిని హర్యానా విషపూరితంచేస్తుందా అని ప్రశ్నించారు. హర్యానాపంపిస్తున్న నీటిని ఢిల్లీలో ప్రతి ఒక్కరు వాడుకుంటున్నారని, అందులో ఈ ప్రధాని కూడా ఉన్నారనికేజ్రీవాల్ వ్యాఖ్యలను ప్రధాని తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో ట్రాఫిక్ జామ్‌లు, నీళ్ల నిలవడం కాలుష్యం అన్ని సమస్యలు అలాగే ఉన్నాయని, మీ ఓటుమాత్రమే వీటికి విముక్తి కల్పిస్తుందని అన్నారు.



# కేజ్రీవాల్‌పై హర్యానా ప్రభుత్వం కేసునమోదు

**న్యూఢిల్లీ,జనవరి 29:** ఆమ్ ఆద్మీ పార్టీఅధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై హరియాణాప్రభుత్వం కేసునమోదుచేస్తున్నట్లు మంత్రి విపుల్‌గోయల్ వెల్లడించారు. యమునా నదిని బిజెపి ప్రభుత్వం విషపూరితంచేస్తోందని కేజ్రీవాల్ చేసిన అసంబద్ధమైన ఆరోపణల నేపథ్యంలో ఈచర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కేజ్రీవాల్ మా ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ఆరోపణల వల్ల హర్యానా ఢిల్లీప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఆయన నిరాధార ఆరోపణలు చేస్తుంటే మేం ఊరికే విడిచిపెట్టమని దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని కేజ్రీవాల్‌మాటలు అవాస్తవమని నిరూపిస్తామని మంత్రి ఆగ్రహం వ్యక్తంచేసారు. హర్యానాలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యమునానదిలోకి కావాలనే పారిశ్రామిక వ్యర్థాలను వదులుతోందని కేజ్రీవాల్ సోమవారం ఆరోపించారు.

నదిలో విషం కలపడంద్వారా ప్రజలను హతమార్చాలని చూస్తోందన్నారు. ఉద్దేశ పూర్వకంగానే పారిశ్రామిక వ్యర్థాలను డంప్ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇదే అంశంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశి విలేకరులతో మాట్లాడుతూ యమునను కలుషితంచేయడం జల ఉగ్రవాదం అని అభివర్ణించారు. హరియాణా నుంచి ఢిల్లీకి ప్రవహిస్తున్న యమునా నదిలో అమ్మోనియం స్థాయిలు ఆరురెట్లు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. కాగా కేజ్రీవాల్‌చేసిన ఆరోపణలను ఢిల్లీ జల్‌బోర్డు కొట్టిపడేసింది. ఈ ఆరోపణల్లో నిజం లేదని ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని ఢిల్లీ జల్‌బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి హితవుపలికారు. ఈ అంశాన్ని ఎల్జీదృష్టికి తీసుకెళ్లాలని చీఫ్ సెక్రటరీని కోరారు.

# లోక్‌సభలో మెజారిటీ లేకున్నా బిజెపికే అధికారం..

## అందుకు కాంగ్రెస్ పార్టీనే కారణం! : మమతా బెనర్జీ



**కోల్‌కతా, జనవరి 29:** గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి అధికారం రావడానికి కాంగ్రెస్సే కారణమంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ పుస్తక ప్రదర్శన సందర్భంగా బంగ్లార్ నిర్చచోన్ ఒ అమ్రా పేరుతో తాను రాసిన మూడు పుస్తకాలను ఆమె విడుదల చేశారు. ఆ పుస్తకంలో 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై లోతైన విశ్లేషణ చేశారు. అయితే బిజెపి గెలపుకు కాంగ్రెస్ కారణమని అందులో దీదీ పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్డీయే ఓటమి లక్ష్యంగా ప్రతిపక్షాన్నీ ఓ కూటమిగా ఏర్పడ్డాయి. అన్ని కార్యక్రమాలను ఉమ్మడిగా ముందుకు తీసుకెళ్లాయి.

కానీ నాయకత్వం కోసం కూటమి లోని అభ్యర్థులు పరస్పరం పోటీకిదిగారు. తృణమూల్ కాంగ్రెస్ శాయశక్తులా కృషి చేసి నప్పటికీ కాంగ్రెస్ వైఫల్యం కారణంగా ఇండియా కూటమికి గెలుపు దక్కకుండా పోయింది. మెజారిటీ రాకపోయినా బిజెపి అధికారం దక్కింది. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చిన సీట్లు కూడా మిత్రపక్షాల మద్దతు వల్లే దక్కాయి. ఇండియా కూటమికి ఎక్కువ మద్దతు రావడానికి తృణమూల్ కాంగ్రెస్ కారణం. మా ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా ప్రజా మద్దతు లభించింది. రాష్ట్రంలో సిపిఎం నేతృత్వంలోని వామపక్షాలతో కాంగ్రెస్ సీట్ల పంపకాల ఒప్పందం చేసుకున్నప్పటికీ టిఎంసికి వ్యతిరేకంగా తీవ్రంగా పనిచేసింది. బిజెపితో రహస్య ఒప్పందం చేసుకుంది అని ఆమె ఆరోపించారు.

గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే 240 స్థానాలు గెలుచుకుని భారీ విజయం సాధించింది. మూడోసారి అధికారం చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే.మరోవైపు, ఇండియా కూటమి కూడా గట్టిపోటీ ఇచ్చింది. అయిన ప్పటికీ అధికారం సొంతం చేసుకోలేక పోయింది. దీనికి కాంగ్రెస్ అతివిశ్వాసమే కారణమంటూ భాగస్వామ్య పార్టీలన్నీ విమర్శలు చేస్తున్నాయి. తాజాగా టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ తన పుస్తకంలో లోక్‌సభ ఎన్నిలపై లోతుగా విశ్లేషణ చేశారు.

# మహాకుంభ్‌కు ప్రత్యేకరైళ్లను నిలిపివేసిన రైల్వేశాఖ

**మహాకుంభ్‌నగర్, జనవరి 29:** మౌని అమావాస్య సందర్భంగా కుంభమేళాలో విపరీతమైన రద్దీ కారణంగా తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో దీనదయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్‌నుంచి ప్రయాగరాజ్‌కు వెళ్లడానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక రైళ్లను నిలిపివేసినట్లు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రైల్వే డివిజన్ కమర్షియల్ మేనేజర్ మనీష్ కుమార్ తెలిపారు. అధికారులనుంచి మళ్లీ ఉత్తర్వులు వచ్చేంతవరకూ సాధారణ రైళ్లు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు. పుణ్యస్నానాలు ఆచరించేందుకు త్రివేణి సంగమం ఘాట్‌కు భక్తులు వస్తున్న వాహనాలు బస్సులను ప్రయాగరాజ్ సరిహద్దుల్లో 24 గంటలపాటు నిలిపివేసామన్నారు. కుంభమేళాప్రాంతంలో ఇప్పటికే పదికోట్లమంది ప్రజలు ఉన్నట్లు అధికారులు అంచనావేస్తుండటంతో 24 గంటలపాటు ఇతరులను అనుమతించడంలేదని జిల్లామేజిస్ట్రేట్ దినేశ్‌చంద్ర అన్నారు.

మరోవైపు ఇతరప్రాంతాలనుంచి ప్రయాగరాజ్‌కు వస్తున్న రైలు సదుపాయాలను ఆపివేయలేదని భారతీయ రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాగరాజ్‌నుంచి భక్తులను తిరిగి తీసుకువెళ్లేందుకు అదనంగా 360 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసామన్నారు. రైల్వేస్టేషన్‌లో రద్దీని ఎప్పటికప్పుడు నివారించడానికి తగిన చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రజలు భద్రతా నియమాలు పటించి తమతో సహకరించాలని కోరారు. ప్రయాగరాజ్‌లో కొనసాగుతున్న మహాకుంభ మేళాకు మౌని అమావాస్య సందర్భంగా కోట్ల మందిప్రజలు తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో కనీసం 20 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. మరో 100 మందికిపైగా గాయపడినట్లు సమాచారం త్రివేణిసంగమం ప్రధానకేంద్రం వద్దకు రాకుండా సమీపంలోని ఘాట్లవద్ద పుణ్యస్నానాలు ఆచరించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. అయితే మరణాల సంఖ్యపైయూపి సర్కారు ఇంకా అదికారిక ప్రకటన మాత్రంచేయలేదు.

# శిశువు కడుపులో పిండం..

## మహారాష్ట్రలోని బుల్దానా ఆసుపత్రిలో చోటు చేసుకున్న ఘటన..

**ముంబయి, జనవరి29:** మహారాష్ట్రలో ఓ అరుదైన ఘటన వెలుగు చూసింది. ఓ గర్భిణి కడుపులో పెరుగుతున్న శిశువు కడుపులో పిండం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర బుల్దానా జిల్లాలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో 32 ఏళ్ల గర్భిణి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఆ పరీక్షల్లో గర్భస్థ శిశువు కడుపులో పిండం ఉన్నట్లు బయటపడింది. దీన్ని ఫీటస్ ఇన్ ఫీటుగా పిలుస్తుంటారని వైద్యులు తెలిపారు. కవలలు ఏర్పడే క్రమంలో అడ్డంకులు కలిగి ఇలాంటివి జరుగుతాయట. ఇలాంటి అరుదైన కేసులు ప్రపంచవ్యాప్తంగా 200 నమోదు కాగా భారత్‌లో 15,20 కేసులు వెలుగచూశాయని అక్కడి డాక్టర్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యంగానే ఉన్నారని ఆమెకు సాధారణ కాన్పు అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. అయితే పుట్టిన వెంటనే ఆ బిడ్డకు ప్రత్యేక సంరక్షణ అవసరమన్నారు.

# వైట్‌హౌస్‌లోకి ఇక న్యూమీడియా ఎంట్రీ

**వాషింగ్టన్, జనవరి 29:** శ్వేతసౌధంలో రెండోసారి అధ్యక్షుడిగా పగ్గాలుచేపట్టిన డొనాల్డ్‌ట్రంప్ కొత్త ఒరవడికి నాంది పలుకుతున్నారు. వైట్‌హౌస్‌లో సాంప్రదాయ మీడియాతోపాటు ఇన్‌ఫ్లుయెన్సర్లు, పాడ్‌కాస్టర్లు, కంటెంట్ క్రియేటర్లకు చోటు కల్పించినట్లు మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ మీడియాకు వెల్లడించారు.

లక్షలమంది అమెరికన్లు యువత సాంప్రదాయేతర మీడియాపై ఎక్కువ ఆధారపడుతున్నారని అందుకే స్వతంత్ర పాత్రికేయులు, పాడ్‌కాస్టర్లు, సోషల్‌మీడియి ఇన్‌ఫ్లూయెన్సర్లు, కంటెంట్‌క్రియేటర్లకు వైట్ హౌస్‌లో అవకాశం కల్పిసున్నామని, ఇది అధ్య క్షుడు ట్రంప్ సందేశాలు వీలైనంత ఎక్కువ మందికి చేరేలా చేస్తుందని అదే మా బృందం కర్తవ్యంకూడా అని లీవిట్ తెలిపారు. సాంప్రదా యంగా వస్తున్న మీడియా బ్రీఫింగ్ రూమ్‌లో ప్రెస్ సెక్రటరీ సిబ్బందికి రిజర్వుచేసిన మొదటి ముందువరుస సీటును న్యూమీడియా సీటుగా మారుస్తున్నట్లు వెల్లడించారు. యాక్సియోస్, బ్రెయిట్ బార్ట్ వంటి ఔట్‌లెట్లకు రోజూ శాశ్వత సీటు కల్పిస్తామని హామీఇచ్చారు. గతపాలనలో రద్దయిన 400 మంది జర్నలిస్టుల ప్రెస్ పాస్‌లను తిరిగిపునరుద్ధరిస్తామన్నారు.

# సెర్బియా సంక్షోభంలో ప్రధాని రాజీనామా!

**బెల్‌గ్రేడ్, జనవరి 29:** సెర్బియాలోని నోవీసాడ్ నగరంలో గత ఏడాది నవంబరులో రైల్వేస్టేషన్ ముఖద్వారం పైకప్పు కూలి 15 మంది మరణించినప్పటినుంచి విద్యార్థులుచేపట్టిన అవినీతి నిర్మూలన ఉద్యమం ఉధృత రూపం దాల్చింది. ఉద్యమ తీవ్రతకు తలొగ్గిన ప్రధాన మంత్రి మిలోస్ వుచెవిచ్ రాజీనామాచేసారు. అయినా దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ ఉచిచ్ నిరంకుశ పాలనపై ప్రజల ఆగ్రహం చల్లారడం లేదు. ప్రధాని వుచెవిచ్‌తో రాజీనామా చేయిస్తే అంతమాత్రాన సమస్య పరిష్కారం అవుతుందని ఉచిచ్‌భావిస్తే అంతకంటే పెద్దపొరపాటు మరోటి ఉండదని బెల్‌గ్రేడ్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు బ్రానిమిర్ జొవానోవిచ్ అన్నారు. సెర్బియాలో నియంతృత్వం నశించాలంటే సంపూర్ణ రాజకీయ మార్పులు రావాలని ఆయన ఉద్ఘాటించారు. అవినీతినిర్మూలనకు విద్యార్థులుచేపట్టిన ఉద్యమానికి మేధావులు, న్యాయమూర్తులు, రైతులు, న్యాయవాదులు నటులు కూడా మద్దతు తెలుపుతున్నారు.

ప్రభుత్వ అవినీతివల్లే రైల్వేస్టేషన్ ముఖద్వారా పైకప్పు కూలిందని ఆరోపిస్తూ విశ్వవిద్యాలయ విద్యార్థులు సోమవారం రాజ ధాని బెల్‌గ్రేడ్ వీధుల్లో 24 గంటలపాటు రవాణాను స్తంభింపచేసారు. వీరికి మద్దతుగా అన్ని రంగాలవారూ వీధుల్లోకి వచ్చారు. ప్రధానివుచెవిచ్ రాజీనామాను సెర్బియా పార్లమెంటు 30 రోజుల్లో ఆమోదించి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయడమాలేక మధ్యంతర ఎన్నికలు జరిపించడమా అన్ని తేలాల్సి ఉంది. మంత్రివర్గంతో అధ్యక్షుడు ఇదే విషయమై చర్చలు జరుపుతున్నారు.

# గుండెపోటుతో ఆసుపత్రికి వచ్చిన మహిళ.. పట్టించుకోని డాక్టర్, వైద్యం అందక మృతి!

**లక్నో, జనవరి 29:** ఓ వైద్యుడి నిర్లక్ష్యం కారణంగా మహిళ మృతిచెందిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని మైన్‌పురిలో చోటుచేసుకుంది. గుండెపోటుతో బాధపడుతున్న మహిళను కుటుంబసభ్యులు ఆసుపత్రికి తీసుకువచ్చినా వైద్యులు సరైన సమయంలో వైద్యం అందించకపోవడంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైన్‌పురి జిల్లాకు చెందిన ప్రవేశ్‌కుమారి(60) అనే మహిళకు ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబసభ్యులు ఆమెను వెంటనే సమీపంలోని మహారాజా తేజ్‌సింగ్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న డాక్టర్ ఆదర్శ్ సెంగార్‌ను సంప్రదించగా బాధితురాలి వద్దకు నర్సులను పంపి ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చూస్తూ కూర్చున్నాడు. మహిళ కుటుంబసభ్యులు వైద్యం చేయాలని అడిగినా పట్టించుకోలేదు. అయిదు నిమిషాల పాటు బాధతో విలవిలలాడిన బాధితురాలు సరైన వైద్య సహాయం అందకపోవడంతో ప్రాణాలు కోల్పోయింది. ఆగ్రహించిన మృతురాలి కుటుంబసభ్యులు డాక్టర్‌పై దాడి చేశారు. దీంతో ఆసుపత్రికి సిబ్బందికి మధ్య వివాదం నెలకొంది. వైద్యం చేయమని పదే పదే అడిగినా తమ తల్లి ప్రాణం పోయేదాకా డాక్టర్ రీల్స్ చూస్తూ కూర్చున్నాడని మృతురాలి కుమారుడు గురుశరణ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.

తమ తల్లికి ఎందుకు వైద్యం చేయలేదని ప్రశ్నించినందుకు వైద్యుడు తమపై దాడి చేశాడని పేర్కొన్నాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వైద్యుడిపై కేసు నమోదు చేశారు. చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సిసిటివిని పరిశీలిస్తున్నామని, ఆరోపణలు నిజమైతే వైద్యుడిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

30-1Pg6exHMNWJQE.qxd:30-1Pg6exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1



# పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి

## - కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్

**విజయవాడ.జనవని29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ దక్కిన అరుదైన గౌరవం దక్కిందిజ న్యూఢిల్లీలో జరుగుతున్న అఖిల రాష్ట్ర కార్మిక శాఖ మంత్రుల సమావేశంలో కేంద్ర మంత్రివర్యులతో పాటుగా వేదికను పంచుకునే అవకాశం దక్కడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేసార వేదిక పైన అన్ని రాష్ట్రాల కార్మిక శాఖ మంత్రుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మిక సంస్కరణలలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో ముందంజలో ఉందన్నారు. విజనరీ లీడర్ అయినటువంటి నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో కార్మిక సంస్కరణలు 2015 నుండే అమలు చేశారని వాటినే ఇప్పుడు కేంద్రము చాలావరకు అమలు చేస్తుంది అని చెప్పారుఆంధ్రప్రదేశ్ రాష్ట్రము పెట్టుబడుల ఆకర్షణతో పారిశ్రామికీకరణలో ముందంజలో ఉండడంతో పాటు కార్మికుల సంక్షేమం పట్ల కూడా ఎంతో శ్రద్ధ వహిస్తుందని ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా 4000 నుండి 15000 వరకు పెన్షన్లను అందిస్తున్నారని, ఇది దేశంలోనే అత్యధికమని, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 25 లక్షల వరకు బీమా అందిస్తున్నారని ఇది కూడా దేశంలోనే అత్యధికమని, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి పేదల ప్రజల పట్ల కార్మికుల పట్ల ఉండే నిబద్ధతకు ఇది నిదర్శనం అని కేంద్రమంత్రి కొనియాడారు. ప్రస్తుతం కేంద్రం అమలు చేయాలనుకుంటున్న చాలావరకు కార్మిక సంస్కరణలు 2015 లోనే చంద్రబాబు నాయుడు గారు అమలు చేయడం ఆయన విజనరీ నాయకత్వానికి నిదర్శనమని కేంద్ర మంత్రి కొనియాడారు అని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు స్వర్ణాంధ్ర సాధన 2047 లక్ష్యంగా ఒక విజన్ తో పనిచేస్తున్నారన్నారు.. వికసిత్ భారత్ లో స్వర్ణాంధ్రను భాగ్యస్వామ్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టులు, రాష్ట్రంలో అమలవుతున్న వివిధ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాల పెంపు, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా, అభివృద్ధే తారక మంత్రంగా ఒక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఏటువంటి చర్యలు తీసుకుంటే ఈ రాష్ట్రంలో రాబోయే కాలంలో కార్మికుల భవిష్యత్తుకు పునాదులు వేసే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఏ రాష్ట్రానికి లేని విధంగా మన ముఖ్యమంత్రి గారి ఆలోచనతో ఎన్నో విషయాలను పొందుపరిచి రాబోయే తరానికి ఒక దిక్సూచిగా ఉండే విధంగా ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని , రాష్ట్రంలో పరిశ్రమ ప్రోత్సాహకాల విషయంలోను, ఉద్యోగ అవకాశాల విషయంలోను ప్రణాళిక బద్దంగా సాగుతున్నాం. పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూటమిగా పని చేస్తున్నామని మంత్రి తెలిపారు.



హత్య కేసులో పట్టుబడ్డ అక్కాతమ్ముడు

# వృద్ధురాలి హత్య కేసులో అక్కా, తమ్ముడు అరెస్టు

## - రూ.12 లక్షలు విలువైన బంగారం స్వాధీనం

**బంగారుపాళ్యం, జనవరి 29 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం సమీపంలోని ఆర్ఆర్ నగర్ నందు ఈ నెల 19వ తేదీన ఓ వృద్ధురాలు హత్యకు గురైంది. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి వారి నుండి 12 లక్షల రూపాయలు విలువైన బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. పలమనేరు డిఎస్పీ ప్రభాకర్ బుధవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడిస్తూ ఆర్ఆర్ నగర్ నందు జీఆర్ సునందమ్మ(71) హత్యకు గురైందన్నారు. సునందమ్మ, వసంతమ్మలు ఒకే కాంప్లెక్స్‌లో వేరు వేరుగా అద్దె ఇళ్ళల్లో వుంటున్నారు. సునందమ్మ కుమారుడు హైదరాబాదులో ఒకరు వుండగా మరో కుమారుడు సంతోష్‌కుమార్ ఆర్ఆర్ నగర్‌లోనే మరో అద్దె ఇంట్లో నివాసం వుంటున్నాడు. సునందమ్మ ఒక్కటే అద్దె ఇంట్లో వుండి జీవనం సాగిస్తుండేది. ప్రక్కఇంట్లో వున్న వసంతమ్మ కుటుంబసభ్యులతో కలిసి మెలసి వుండేది. ఈ నేపథ్యంలో వసంతమ్మ కుమార్తె దుర్గ పలమనేరు రూరల్ మండలం కన్నమాకులపల్లిలో వివాహం చేసుకుంది. దుర్గకు చెందిన బంగారు నగలను దుర్గ తమ్ముడు లీలా మనోహర్ బ్యాంకులో తాకట్టు పెట్టి 8 లక్షలు రుణం తీసుకున్నాడు. ఈ బంగారు నగల విషయమై దుర్గను అత్తింటి వారు ప్రశ్నించడంతో ఆర్ఆర్ నగర్‌లోని తల్లి ఇంటికి దుర్గ చేరుకుంది. బెంగళూరులో వుంటున్న తమ్ముడు లీలా మనోహర్ ఇంటికి రావడంతో తాకట్టు పెట్టిన బంగారు నగల విషయంపై అక్క తమ్ములు ఇద్దరు చర్చించుకున్నారు. అదే సమయంలో ప్రక్క ఇంట్లో వున్న సునందమ్మ ఒంటరిగా వుందని ఆమె వద్ద బంగారు నగలు వున్నాయని గుర్తించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 19న ఒంటరిగా వున్న సునందమ్మ ఇంట్లోకి లీలా మనోహర్, దుర్గలు ప్రవేశించి సునందమ్మ ముక్కు, గొంతును దుర్గ పట్టుకోగా కాళ్ళను లీలా మనోహర్ అదిమిపెట్టి హత్య చేశారు. అనంతరం సునందమ్మ ఒంటిపై వున్న రెండు బంగారు గాజులు, ఒక చైను, బీరువాలో వున్న రెండు నక్లెస్‌లను దోచుకుని వెళ్ళారు. సునందమ్మ మృతి చెందిన విషయం సమీపంలో వున్న కుమారుడు సంతోష్‌కుమార్‌కు తెలియగా తల్లి మృతిపై అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు కేసు నమోదు చేసి సునందమ్మ నివాసం వున్న ఇంటి పరిసర ప్రాంతంలో సిసి కెమెరాలు, వేలిముద్రలు, టవర్ లోకేషన్‌లు పరిశీలించారు. ఈ పరిశీలనలో ప్రక్క ఇంటిలో వున్న దుర్గ, లీలామనోహర్‌లపై అనుమానం రావడంతో విచారణ చేపట్టారు. చేసిన నేరంను అంగీకరించి తాము దొంగలించిన బంగారు నగలను ముత్తూట్ ఫైనాన్స్, ఇండియన్ బ్యాంకులో తాకట్టు పెట్టినట్లు వారు విచారణలో తెలిపారు. ఈ మేరకు తాకట్టులో వున్న బంగారంను విడిపించి ముద్దాయిలను పాలేరు ఫ్లైఓవర్ బ్రిడ్జివద్ద బుధవారం సాయంత్రం అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచినట్లు డిఎస్పీ వెల్లడించారు. ఈ హత్య కేసును చేధించిన సిఐ, ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ మణికంఠ చందోలు అభినందించినట్లు డిఎస్పీ తెలిపారు.

# రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు

## - తులసిబాబును మూడు రోజులు విచారించిన పోలీసులు
## - ఆ ఒక్క ప్రశ్నకు మాత్రమే సమాధానం చెప్పిన తులసిబాబు

**ఒంగోలు, ప్రభాతవార్త** అప్పటి ఎంపీ, ఇప్పటి ఏపీ డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహారిస్తున్న రఘురామకృష్ణమరాజుపై 2021లో జరిగిన హత్యాయత్నంకేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న తులసిబాబు గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. వైసీపీ సానుభూతి పరుడిగా కృష్ణాజిల్లాలో హడావుడి చేసే అతని ఇటీవల పోలీసులు అదుపులోకి తీసుకోవడం తెలిసిందే. ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న అతణ్ణి రఘురామకృష్ణమరాజు కేసులో విచారిస్తున్నారు. విచారణలో తులసిబాబు తీరుతో పోలీసులు ప్రస్టేషన్‌కు గురవుతున్నట్లు తెలుస్తోంది. ఎన్ని ప్రశ్నలు అడిగిన దేనికి సమాధానం చెప్పని అతని తీరు చర్చగా మారింది. బాపట్ల జిల్లాకు చెందిన తులసిబాబు కృష్ణా జిల్లాలో అందులో గుడివాడ రాజకీయాలతో అతడికి ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన నేతలతో తిరిగే అలవాటు ఉన్నతులసిబాబు తీరును ఆరా తీస్తున్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం విచారణ కొనసాగింది. వైద్య పరీక్షలు అనంతరం ఆయనను పోలీసులు గుంటూరు తరలించారు. మూడు రోజుల పాటు తులసిబాబును సుమారు వంద ప్రశ్నలు అడిగారు. ఆయన నుంచి పలు వివరాలు రాబట్టారు. 2021 మే 14నాటి ఎంపీ రఘురామకృష్ణమరాజుపై హత్యాయత్నం కేసులో తులసిబాబు నిందితుడు. రిమాండ్‌లో ఉన్న అతడిని సోమవారం ఉదయం 11గంటలకే కస్టడిలోకి తీసుకున్నారు. హైబీపీ కారణంగా తులసిబాబు ఆ రోజు సాయంత్రం 5.30గంటల వరకు గుంటూరు జీజీహెచ్‌లోనే ఉండటంతో రాత్రి ఒంగోలు తీసుకువచ్చి గంటన్నర పాటు విచారించారు. మంగళవారం ఉదయం 8.56గంటలకే ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్ నుంచి ఎస్పీ కార్యాలయానికి తీసుకొని వెళ్లారు. రోజంతా దర్యాప్తు చేసినట్లు సమాచారం. న్యాయవాది సమక్షంలో సాక్షాలు చూపుతూ ప్రశ్నించడంతో జావాబు చెప్పడానికి తులసిబాబు తడబడినట్లు తెలిసింది. బాపట్ల జిల్లా వాసివి నీకు కృష్ణా జిల్లా గుడివాడ రాజకీయాలకు సంబంధం ఏమిటి..? ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ ప్రజాప్రతినిధులతో అంటకాగుతున్నావు. ప్రభుత్వ కార్యాలయాల్లో తిరుగుతావు. ఏమి లాభం చేకూరుతుంది.

# తై అమావాస్య భక్తులకు పండగ

**శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం తై అమావాస్య సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. స్థానిక భక్తులే కాక పొరుగున ఉన్న తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. షోడషాభిషేకాల సందర్భంగా ఆలయ ఇఒ టి.బాపిరెడ్డి సంకల్పంతో పూజలు,అభిషేకాలకు శ్రీకారం చుట్టరు.ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి కుటుంబసభ్యులు బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి,బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుటుంబసభ్యులు, వేలాది మంది భక్తులు విశేషంగా మహిళా భక్తులుహాజరయ్యారు. దాంతో ఆలయంలో ఉదయం రాహుకాల సమయంలో భక్తుల తాకిడి అధికమైంది. సాధారణంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో 'తై అమావాస్య'కు ఎంతో ప్రాధాన్యత ఉంది. మహాశివరాత్రికి ముందు వచ్చే ఈ ఉత్సవాన్ని ఆలయంలో ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. శివుని కోసం తపస్సు చేసుకుంటూ స్నానమాచరించటానికి భరద్వాజ మహాముని కొలనను నిర్మించుకున్నారు. ఇక్కడకు ఏడాదిలో ఒకరోజు తై అమావాస్య సందర్భంగా మాత్రమే స్వామి అమ్మవార్ల ఇక్కడకు వస్తారు. భక్తుల పూజలందుకుంటారు.దర్శనమిస్తారు.

# అటవీ భూముల ఆక్రమణ..అభూత కల్పనే

## - చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే నిరాధార ఆరోపణలు
## - మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**తిరుపతిరూరల్, జనవరి 29 ప్రభాతవార్త:** అటవీ భూములు ఆక్రమించారనే ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా తమ రాజకీయ వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశ్యంతోనే అసత్యపు కథనాలు ప్రచురిస్తున్నారని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. లేనిది ఉన్నట్లుగా క్రియేట్ చేసి అభూత కల్పనతో ప్రజలను పక్కదారి పట్టించడంలో



చంద్రబాబు దిట్ట అనే విషయం అందరికి తెల్సిందే అన్నారు. బుధవారం తిరుపతి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడారు. 2001లో ప్రవేట్ వ్యక్తుల నుండి 75 ఎకరాలు భూమిని తమ కుటుంబ సభ్యుల పేరిట కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. 1981లోనే ఆ భూమి అటవీ భూమి కాదని 1981లో డైరెక్టర్ ఆఫ్ సెటిల్‌మెంట్స్ నిర్ధారించినట్లు తెలిపారు. కేంద్ర అటవీశాఖ అనుమతితోనే తారురోడ్డు నిర్మాణం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుంచి తమ రాజకీయ వ్యక్తిత్వాన్ని కించపరిచేలా నిరాధార ఆరోఫణ చేస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. మదనపల్లి ఆర్డీఓ కార్యాలయంలో ఫైల్స్‌ను పెద్దిరెడ్డి దగ్ధం చేసారంటూ ఆరోఫణలు చేసారు...ఘటన జరిగి 9 నెలలు అయిన ఒక ఆధారాన్ని చూపలేకపోయారని, రూ.40కోట్ల రుపాయాలు ఇసుక దందా చేసారని, నేపాల్‌కు ఎర్రచందనం రవాణా చేసారని ఆరోఫలు చేసారని ఏ ఒక్కదానికైన ఆధారం ఉందా అని ప్రశ్నించారు. చట్టవిరుద్దంగా ఒక ఎకరం భూమి అయిన కబ్జా చేసినట్టు నిరూపించగలరా అని పెద్దిరెడ్డి ప్రశ్నించారు. పులిచర్ల ప్రాంతంలో 75 ఎకరాలు అటవీ భూమిని ఆక్రమించారనే, అటవీశాఖ అధికారులకు తెలియకుండానే రోడ్డు వేసారని వచ్చిన కథనం మాజీ మంత్రి మండిపడ్డారు. 1981లోనే ఇవి ప్రవేట్ భూములని నిర్ధారించినట్లు తెలిపారు. కుట్రలు కుతంత్రాలకు పెట్టింది పేరు చంద్రబాబు అని, తప్పుడు వార్తలు వ్రాయించడం ఆయనకే సాధ్యం అన్నారు.

# జగన్ క్వాష్ పిటిషన్ కేసు వాయిదా

**విజచవాడ.జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** తనపై నమోదైన పరువునష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ వైకాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ఏపీ హైకోర్టులో వేసారు.ఈ ఫిర్యాదు పై విచారణను ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. జగన్ పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని మంత్రి నారాయణ తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోర్టును కోరారు. జగన్ తరపు న్యాయవాది, మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ తన వాదనలు వినిపిస్తూ వరుసగా విచారణకు సమయం అడుగుతున్నారని... పిటిషన్ పై రెగ్యులర్ విచారణ జరపాలని కోరారు. ఈ క్రమంలో తదుపరి విచారణను మూడు వారాల పాటు హైకోర్టు వాయిదా వేసింది. పరువునష్టం కేసు వివరాల్లోకి వెళితే... అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ మార్పుల వెనుక అప్పటి మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ పాత్ర ఉందంటూ ఒక పత్రికలో కథానాలు వచ్చాయి. సదరు పత్రిక కథనాలతో తన పరువుకు భంగం వాటిల్లిందని విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో నారాయణ దావా వేశారు. దీనిపై ఆ కోర్టులో విచారణ జరిగింది. విచారణకు హాజరు కావాలంటూ జగన్ కు కోర్టు పలుమార్లు సమన్లు జారీ చేసింది. అయితే ఆయన కోర్టుకు హాజరు కాలేదు. ఆ తర్వాత కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

# పోలీసులకు బాస్‌లు ఎస్పీలా..అధికార పార్టీ నాయకులా..

## - లా అండ్ ఆర్డర్ కాపాడేందుకు మీ కార్యాలయం ఎదుట కూర్చుంటాం
## - వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, జనవరి 29 ప్రభాతవార్త బ్యూరో** జిల్లాలోని పోలీసులకు బాస్ ఎస్పీ, డిఐజిలా అధికార పార్టీ నేతలా అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. జిల్లాలో తాము చెప్పిందే వేదం, మేము ఏమి చెబితే అదే శాసనం అనేలా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నా వారిని పోలీసులు కంట్రోల్ చేయలేకపోతున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పోలీసు యంత్రాంగం పూర్తిగా నిర్వీర్యం అయిందని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో పోలీసు, రెవెన్యూ యంత్రాంగాలు నిస్సహాయ స్థితికి చేరాయని, ఎస్‌పి, డిఐజిలు చేతకాని వారిలా ఏమి చేయలేని పరిస్థితికి వెళ్లారని ఆరోపించారు. కూటమి ప్రజాప్రతినిధులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు లాండ్ ఆర్డర్ పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. పోలీసులకు బాస్‌లు ఎస్‌పి, డిఐజిల అధికార పార్టీ ప్రజా ప్రతినిధులా అని ప్రశ్నించారు. వైసీపీ శ్రేణులపై దాడులు చేస్తే తమకు అన్యాయం జరిగిందని, పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే కేసులు కూడా రిజిస్టర్ కావడం లేదని, ఒకవేళ చేసిన టిడిపి నాయకులను పోలీసులు పిలిపించుకుని కౌంటర్ కేసులు నమోదు చేసి బాధితులపైనే నాన్ బెయిలబుల్ కేసులు, టిడిపి వారిపై బెయిలబుల్‌కేసులు పెడుతున్నారని విమర్శించారు. డిఎస్‌పి, సిఐ స్థాయి వ్యక్తులే కొద్ది రోజులు ఊరు విడిచి వెళ్లాలని వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు చెప్పే పరిస్థితి తొలిసారిగా చూస్తున్నామన్నారు. పోలీసు స్టేషన్‌లోనే కొట్టడం, మీడియాలో కథనాలు వస్తే రైలు పట్టాలపై పడుకోబెడతామని బహిరంగంగా వ్యాఖ్యానించడం, మాజీ ఎమ్మెల్యేను కూడా నియజకవర్గాలకు వెళ్లలేని పరిస్థితి ఉంటున్నా, పోలీసులు చేతకాని వారిలా కళ్లు, చెరువులు మూసుకుంటున్నారని విమర్శించారు. పోలీసులు ప్రజా స్వామ్య యుతంగా వ్యవహరించకుంటే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

తాము మీ కార్యాలయాల వద్దకు వచ్చి మీ బాధ్యతలను గుర్తు చేస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంపై మాకు నమ్మకం ఉందని మళ్లీ అధికారంలోకి వస్తే అందరిలా అది చేస్తాం, ఇది చేస్తామని చెప్పమని, ప్రజల హక్కులను కాపాడేందుకు ఎందాకైనా వెళ్తామని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా గత ఎన్నికల సమయంలో ఫీజు రీయింబర్స్, అమ్మఒడి పెంచుతామని ప్రకటనలు చేసి చెల్లించకపోవడం పరిస్థితి ఏర్పడిందన్నారు.

# విఆర్‌ఓల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సానుకూలం

**విజయవాడ, జనవరి 29, ప్రభాతవార్త :** విఆర్‌ఓల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ, ఏపి విఆర్‌ఓ సంఘం అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు లు తెలిపారు. బుధవారం వీఆర్‌ఓ రాష్ట్ర సంఘం డైరీని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఆయనకు విఆర్‌ఓల సమస్యలు విన్నవించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు రాటకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# గుమ్మనూరు జయరాంపై టిడిపి అధిష్టాన వర్గం సీరియస్

## - ఇది మన పార్టీ పద్ధతి కాదని హెచ్చరిక భగ్గుమన్న జర్నలిస్ట్ సంఘాలు

**అనంతపురం, జనవరి 29, ప్రభాతవార్త బ్యూరో** మాజీ మంత్రి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పై తెలుగుదేశం పార్టీ అధిష్టాన వర్గం సీరియస్ అయింది. పాత్రికేయుని బెదిరించడం మన పార్టీ సాంస్కృతి కాదని, ఇప్పటికైనా వద్దతి మార్చుకోవాలని ఎమ్మెల్యేని హెచ్చరించింది. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు ఎమ్మెల్యేకి ఫోన్ చేసి చివాట్లు పెట్టినట్లు సమాచారం.. అనంతపురం జిల్లా గుంతకల్లు టిడిపి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మంగళవారం రోజు విలేకరులపై నోరు పారేసుకున్నారు.. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లు విలేకరులతో ఏమన్నాడంటే నేను అన్ని చేసి వచ్చినొన్ని.. రాసుకోండి ..ఏం రాసుకుంటారో. తప్పు చేస్తే రాయండి.. ఆధారాలు లేకుండా రాస్తే తాటతీస్తా అని బహిరంగ హెచ్చరించారు.. ఎలక్ట్రానిక్ మీడియా ,పత్రిక ప్రతినిధులకు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బహిరంగంగా వార్నింగ్ ఇవ్వడం మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

# రాష్ట్రానికి గత 7నెలల్లో రూ.6.33లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చాం : మంత్రి పార్థసారధి

**సచివలాయం,జనవరి 29,ప్రభాతవార్త :** గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నాశనం చేయగా సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మరలా రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు పెద్దఎత్తున కృషి చేయడం జరుగుతోందనిరాష్ట్ర సమాచార పౌరసంబంధాల గృహ నిర్మాణ శాఖమంత్రి కొలుసు పార్థసారధి వెల్లడించారు.బుధవారం రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిని శరవేగంగా ముందుకు తీసుకెళ్ళేందుకు గత 7నెలల్లో రాష్ట్రానికి రూ.6.33లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీలతో ఎంఒయులు కుదుర్చుకోవడం జరిగిందని తద్వారా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని తెలిపారు.ముఖ్యంగా విశాఖలో టిసిఎస్,ఎన్టీపిసి,అరి సలర్ మిట్టల్,హెచ్‌పిసి,రిలయన్స్ వంటి కంపెనీలు భారీ ఎత్తున పెట్టుబడులుపెట్టనున్నాయన్నారు.ఒకవ్యక్తి మూర్ఖత్వ పాలనతో ఏరాష్ట్రమైనా దేశమైనా ఏవిధంగా నష్టపోతుందనేందుకు గత ప్రభుత్వ పాలనే నిదర్శనమన్నారు.రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అధోగతి పాలు చేసి సుమారు 10లక్షల కోట్లు అప్పుల ఊబిలోకి నెట్టేశారని మంత్రి పార్థసారధి అన్నారు.గతప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కు సంబంధించి రూ.2800కోట్లు,అంగన్‌వాడీ ల్లో చిన్నపల్లలకు అందించే చిక్కీలు,గుడ్లుకు సంబంధించి రూ.1700కోట్లు,ఉద్యోగులకు సంబంధించి రూ.20వేల కోట్లు బకాయిలు చెల్లించలేదని వివరించారు.సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం మరోపెద్ద హామీ అయినా దీపం పథకం కింద మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుచేయడం జరుగుతోందని దాని వల్ల 90లక్షల మందికి లబ్ధిచేకూరుతోందని మంత్రి తెలిపారు.గడిచిన 7నెలల్లో 7ఏళ్ళ అభివృద్ధిని చేసి చూపించిన దార్శనికుడు చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు.రూ.1000ల పెన్షన్ పెంచడానికి గత ప్రభుత్వానికి ఐదేళ్ళు పట్టింది కానీ సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన రోజునే రూ.3వేలు ఉన్నా సామాజిక పెన్షన్‌ను రూ.4వేలు చేశారన్నారు.ఇచ్చిన హామీ మేరకే ప్రతి నెల ఒకటో తేదిన ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ వస్తుందన్నారు.

# మంగళగిరిలో 10.80 ఎకరాల్లో మెగా హ్యాండ్లూమ్ పార్క్

## - స్థలాన్ని పరిశీలించిన మంత్రి సవిత

**విజయవాడ.జనవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** మంగళగిరిలోని ఆటో నగర్ ను ఆనుకుని మెగా హ్యాండ్లూమ్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేనేత కార్మికులకు 365 రోజులు భృతి కల్పించే లక్ష్యంలో భాగంగా ఆ పార్కు ఏర్పాటుకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. బుధవారం మంగళగిరిలోని ఆటోనగర్ కు ఆనుకుని ఉన్న 10.80 ఎకరాలను చేనేత జౌళిశాఖ కమిషనర్ రేఖారాణితో కలిసి మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన అయిదేళ్ల చేనేత కార్మికులు తీవ్రంగా నష్టపోయారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయమూ అందకపోవడంతో పాటు ఉత్పత్తి అయిన వస్త్రాలు విక్రయించే మార్కెట్ సదుపాయం లభించకపోవడంతో, ఎందరో నేతన్నలు అప్పుల పాలయ్యారన్నారు. కొందరు చేనేత కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారని విచారం వ్యక్తంచేశారు.

టీడీపీ పాలనలో చేనేతలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్న సమయం చేనేతకు స్వర్ణయుగమన్నారు. 2014 19లో చేనేతల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నూలు కొనుగోలుకు రాయితీ అందజేశారని, ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించారని మంత్రి గుర్తు చేశారు.

# అటవీ సంపదను దోచుకున్న పెద్దిరెడ్డిని ప్రజలు సహించరు

## రవాణా, యువజన క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, జనవరి 29: ప్రభాతవార్త** గతంలో మంత్రిగా పనిచేస్తూ ప్రభుత్వ భూములు, అడవి భూములు ఆక్రమించుకున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తిరిగి ఆ భూములను ప్రభుత్వానికి అప్పగించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గతంలో అటవీ శాఖ మంత్రిగా పనిచేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వేల ఎకరాల పేద ప్రజల భూములు, అటవీ భూములు అటవీ సంపదను దోచుకోవడం జరిగిందని ఇవన్నీ తిరిగి ప్రభుత్వానికి అప్పగించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన కుమారుడు గతంలో చేసిన అక్రమాలు అన్యాయాలు వెలకట్టలేనివని ఇప్పుడు వాటిని బయటకు తీసే సమయం వచ్చిందన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తంబళ్లపల్లె మదనపల్లె నియోజకవర్గం మరియు పుంగనూరు తిరుపతిలో ఎక్కడ చూసినా వేలాది ఎకరాల భూమిని దొంగ రికార్డులు సృష్టించి కబ్జా చేయడం జరిగిందన్నారు. పెద్దిరెడ్డి భార్య పేరు మీద మదనపల్లెలో ఐదు ఎకరాల చెరువును కబ్జా చేసి ఆమె పేరు మీద ఎక్కించడం జరిగిందన్నారు. ప్రపంచానికే తలమానికమైనదన్నారు.

# పెద్దిరెడ్డి భూ ఆక్రమణలపై విచారణకు కమిటీ ఏర్పాటు


**విజయవాడ జనవరి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల ఆక్రమణలపై విచారణకు ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు జాయింట్ కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీలో చిత్తూరు కలెక్టర్ సుమిత్, ఎస్పీ మణికంఠ ,చందోలు, ఐఎఫ్ఎస్ అధికారి యశోదాబాయ్‌ను సభ్యులుగా నియమించింది. పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశించింది. కమిటీ నివేదిక అనంతరం ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోనుంది.

# డా.బిఆర్ అంబేద్కర్‌ను ఓడించి నేడు కపట నాటకాలా?

## - కాంగ్రెస్ నేతల తీరుపై లంక దినకర్ విమర్శలు

**అనంతపురం సిటీ, జనవరి 29 ప్రభాతవార్త** రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్‌ను గతంలో ఓడించిన కాంగ్రెస్ నేడు అంబేద్కర్ పట్ల కపట నాటకాలను ఆడుతోందని 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్ పేర్కొన్నారు. జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్ మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్‌ను ఎన్నోసార్లు ఘోరంగా అవమానించిన కాంగ్రెస్ పార్టీ నేడు అంబేద్కర్ పట్ల కపట ప్రేమ చూపిస్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎన్నికల్లో నిలబడితే అవమానించి ఓటమి పాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు రాజ్యాంగ పుస్తకాన్ని చేతుల్లో పెట్టుకొని అపద్దాలు మాట్లాడుతున్న తీరు ప్రజలంతా చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ కుయుక్తులను బిజెపి కార్యకర్తల్లో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు అందించేలా చూడాల్సిన బాధ్యత బిజెపిదన్నారు.

# పారదర్శకమైన సేవలందించాలి: మంత్రి నాదెండ్ల మనోహార్



సివిల్‌సప్లై కమీషనర్ సౌరబ్‌గౌర్‌ను అభినందిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహార్

**అమరావతి, జనవరి 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పౌరసరఫరాల వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించడం, నాణ్యమైన సేవలను ప్రజలకు చేరువ చేయడం ద్వారా మెరుగైన సేవలందించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ సూచించారు. నూతనంగా సివిల్‌సప్లయ్ శాఖ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సౌరబ్‌గౌర్ బుదవారం మంత్రిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఆయనకు సూచించారు.



## చంద్రబాబుని కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

### ,దక్షిణ నియోజకవర్గంలో ఎండోమెంట్ సమస్యను పరిష్కరించాలని వినతి వినతి

విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని జనసేన పార్టీ విశాఖపట్నం అధ్యక్షులు , దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కలిశారు . ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గంకు సంబంధించిన పలు సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా దక్షిణ నియోజకవర్గంలో ఎండోమెంట్ సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు.




## స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కలిసిన డీఎస్పీ శ్రీనివాస్

8 లో..



# సింహాచల భూ సమస్యకు పరిష్కారం

- 12,149 భవనాల రెగ్యులరైజేషన్కు నిర్ణయం
- దేవస్థానానికి ప్రత్యామ్నాయ భూములు
- 12,000 కుటుంబాలకు మేలు చేసిన కూటమి ప్రభుత్వం
- రెండు, మూడు నెలలు కోర్టు వ్యాజ్యాల పరిష్కారానికి చర్యలు



**విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త:** ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సింహాచల భూముల సమస్యలకు ప్రభుత్వం శుభం కార్డు వేయబోతోంది. అంతేకాకుండా 12 వేల కుటుంబాలకు శుభవార్త చెప్పింది. సింహాచల దేవస్థానం భూములలో నిర్మించుకున్న భవనాలు రెగ్యులరైజ్ కాక, వేలాది కుటుంబాలు సతమతమవుతున్న సంగతి తెలిసిందే. శిధిలమైన భవనాలను పునర్ నిర్మించుకోవడం, లేదా స్వల్ప మరమ్మతులు చేపట్టిన దేవస్థానం అధికారులు అడ్డుపడుతూ వస్తున్నారు. ఉన్న ఇంటిని విక్రయించి శు భకార్యాలు చేసుకుందామనుకున్న వారికి సైతం ఈ రెగ్యులరైజేషన్ సమస్య అడ్డుపడుతూ వచ్చింది. ఈ భూములకు సంబంధించి కొంతమంది కోర్టులకు ఎక్కడం వలన ఈ సమస్య అపరిష్కృతంగానే నిలిచింది. 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చినప్పుడు దీనికి సంబంధించి చర్యలు చేపట్టాలనుకున్నా సాధ్యం కాలేదు. 2018-19 మధ్య అప్పటి ప్రభుత్వం ఈ అంశంపై తీసుకున్న చర్యలు కూడా ముందుకు సాగలేదు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యను ఏదో ఒక విధంగా కొలిక్కి తీసుకురావాలని భావించి, పంచ గ్రామాల పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలను అమరావతికి పిలిపించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో బుధవారం జరిగిన సమావేశంలో పంచ గ్రామాల సమస్య పరిష్కారానికి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింహాచల దేవస్థానానికి గాజువాక, పెదగంట్యాడ ప్రాంతాలలో

తరువాయి 8లో..



## గణతంత్ర పెరేడ్‌లో ఏపీ శకటానికి మూడవ స్థానం

**ఏటికొప్పాక బొమ్మకు పెరిగిన ప్రాముఖ్యత**

**చాలాకాలం తర్వాత రాష్ట్రానికి బహుమతి**

**అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



**విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త:** ఢిల్లీలో ఈనెల 26వ తేదీన జరిగిన గణతంత్ర దినోత్సవ పెరేడ్ లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానం లభించింది. రాష్ట్రంలోని ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న ఏటికొప్పాక నుంచి ఏటికొప్పాక బొమ్మల శకటం గణతంత్ర దినోత్సవ పెరేడ్ లో అందరిని

తరువాయి 8లో..



## ఫిబ్రవరి 27న ఉపాధ్యాయుల, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు

వచ్చేనెల 3న నోటిఫికేషన్

నేటి నుండే ఎన్నికల కోడ్ అమలు

- వార్త 8లో..

## పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధిపై స్పీకర్ సమీక్ష



**త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశం**



భర్త అత్త,మామల వేధింపులకు

## వివాహిత ఆత్మహత్య

నా కుమార్తెను చంపేసారంటూ మృతురాలు తల్లి ఆరోపణ దర్యాప్తు చేపట్టిన డిఎస్పి శ్రావణి

- మిగతా 8 లో..







అరకు చలి ఉత్సవాలకు రానున్న ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి

- వార్త 8లో..

విశాఖ వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా పేడాడ రమణికుమారి



- వార్త 8లో..

## అభివృద్ధి పనులకు నిధులు తెచ్చిన ఘనత స్పీకర్ అయ్యన్నపాత్రుడుదే!

**నర్సీపట్నం మున్సిపాలిటీ బడ్జెట్ సాధారణ సమావేశంలో చింతకాయల పద్మావతి వెల్లడి**

**కౌన్సిల్ సమావేశానికి వచ్చేముందు అజెండా చదువుకోవాలి: కౌన్సిలర్ చింతకాయల రాజేష్ సూచన**



**నర్సీపట్నం, జనవరి 29, ప్రభాతవార్త:** నర్సీపట్నం మున్సిపాలిటీ 2025-26 సంవత్సర బడ్జెట్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న 26వ వార్డు కౌన్సిలర్, చింతకాయల పద్మావతి మాట్లాడుతూ నాలుగు నెలల కాలంలో వీఎంఆర్డిఏ నుంచి రూ. 4.11 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నుంచి రూ. 7.50 కోట్ల నిధులు మంజరయ్యాయన్నారు. వీటిని తెచ్చిన ఘనత గౌరవ అయ్యన్నపాత్రుడుదేనని స్పష్టం చేశారు. ఈ నిధుల ద్వారా 43 అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచినట్టు ఆమె పేర్కొన్నారు. స్మశానవాటిక రోడ్డు పనులు, కాలువల నిర్మాణానికి రూ. 1.20 కోట్లు కేటాయించారన్నారు. గతంలో ఖర్చు చేయకుండా మిగిలిన నిధులను తిరిగి రప్పించి, పలు అభివృద్ధి పనులకు వినియోగించామని పద్మావతి తెలియజేశారు. దీంతో పాటు పారిశుధ్య సమస్యలకు సంబంధించి కంపోస్ట్ యార్డులో పేరుకుపోయిన చెత్తను తొలగించి, వైజాగ్ జిందాల్ ప్లాంట్‌కు తరలించే కార్యక్రమం చేపట్టామన్నారు. అదనంగా, పెద్ద కాంపాక్టర్ కొనుగోలుకు నిర్ణయించినట్టు పేర్కొన్నారు. రెండు ట్రాక్టర్లు కొత్తగా కొనుగోలు చేసి మున్సిపాలిటీలపై అదనపు భారాన్ని తగ్గించినట్లు ఆమె వెల్లడించారు. గత ప్రభుత్వ హాయాంలో వీధి దీపాల పూర్తి స్థాయిలో లేక మున్సిపల్ వాసులు నానా ఇబ్బందులు పడ్డారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక మొత్తం మున్సిపాలిటీలో దాదాపుగా రెండువేల వీధి దీపాలను పూర్తిస్థాయిలో అమర్చినట్టు చెప్పారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల నాణ్యతపై కౌన్సిలర్లు దృష్టి సారించాలని, నాణ్యతా లోపం ఉన్నట్టయితే వాటిని గుర్తించి, సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకునే విధంగా అధికారులకు సిఫారసు చేయాలని కౌన్సిలర్ పద్మావతి గారు సూచించారు. చుట్టుపక్కల ఎక్కడా లేని విధంగా నర్సీపట్నం మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధిని గుర్తించాలన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాయకత్వంలో పనుల వేగం పుంజుకుందని సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు స్పష్టం చేశారు. వైసీపీ కౌన్సిలర్ కోనేటి రామకృష్ణ మాట్లాడుతూ, మున్సిపాలిటీలోని 20వ వార్డు ఎస్టీ వార్డుకావడంతోనే నిధులు కేటాయించలేదా? అని ప్రశ్నించారు. దీనిపై 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేష్ గారు స్పందిస్తూ, "కౌన్సిల్ సమావేశానికి రావడానికి ముందు మీకు అందించిన ఎజెండా చదువుకోవాలని సూచించారు. 20వ వార్డు ఎస్టీ వార్డుకు ఐదు నెలల కాలంలో

తరువాయి 8లో..




## ఉద్యోగ అవకాశాలపై గీతంలో సదస్సు

8 లో..

## విశాఖ ఎయిర్ పోర్ట్‌లో మాక్ డ్రిల్

**విపత్తులలో ప్రాణ,ఆస్తి నష్టాన్ని తగ్గించడమే లక్ష్యం: హెూం మంత్రి అనిత**

**దుబాయ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న హోంమంత్రి**

8 లో







## స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కలిసిన డీఎస్పీ శ్రీనివాస్

**నర్సీపట్నం, జనవరి 29, ప్రభాతవార్త:**

నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పోతిరెడ్డి శ్రీనివాస్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని బుధవారం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ప్రాంతంలో గంజాయి పై ఉక్కు పాదం మోపాలని స్పీకర్ డిఎస్పి కి సూచించారు. టౌన్ ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారించాలని, చింతపల్లి రోడ్లు ప్రధాన రహదారి కావడంతో ఎక్సైజ్ స్టేషన్ వద్ద ఉన్న గంజాయి వాహనాలు వల్ల అటువైపు వెళ్లే వాహనదారులు ఇబ్బందికి గురవుతున్నారని అవి అక్కడ నుంచి తీసే చర్యలు చేపట్టాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు.

## పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధిపై స్పీకర్ సమీక్ష

### త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశం

**నర్సీపట్నం, జనవరి 29, ప్రభాతవార్త:**

స్థానిక పెద్ద చెరువు ట్యాంక్ బండ్ ను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే పనులు వేగవంతం అవుతున్నాయి. ఈ క్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆర్ అండ్ బి, పర్యాటక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నవంబర్ 21న అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఇరు శాఖల అధికారులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి స్పీకర్ కి వివరించారు. ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో ఆయా శాఖల హెడ్ ఆఫీసులకు పంపించాల్సిందిగా స్పీకర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్పీకర్ అధికారులతో కలిసి పెద్ద చెరువు ప్రాంతాన్ని సందర్శించారు. పార్కింగ్, టాయిలెట్ల నిర్మాణాలు, విగ్రహాల ఏర్పాటు వంటి అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి శాఖ డి.ఇ. విద్యాసాగర్, ఏ.ఇ. నారాయణరెడ్డి, టూరిజం శాఖ డి.ఇ. స్వామి, ఈ.ఇ. రమణ, ఏ.ఇ. సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాలపై గీతంలో సదస్సు

**విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త:**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో పారిశ్రామిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతరం ఎలాంటి నైపుణ్యాలను పెంచుకోవాలో తెలియజేస్తూ ప్రముఖ కార్పొరేట్ సంస్థలలోని మానవ వనరుల విభాగాల అధిపతులతో (చీఫ్ హ్యూమన్ రీసోర్స్ ఆఫీసర్స్) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ బుధవారం ప్రత్యేక సదస్సును నిర్వహించింది. సదస్సును జీఎమ్ఆర్ ఇన్‌ఫ్రాలిమిటెడ్, ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం డైరక్టర్ డాక్టర్ ఈ .శంకరరావు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్పోరేట్ రంగంలో వస్తున్న మార్పులను వాటికి తగ్గ నైపుణ్యాలను యువత పెంచుకోవాలని సూచించారు. కృత్రిమ మేధ కారణంగా లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోతున్నప్పటికి అదే సంఖ్యలో కొత్త తరం ఉద్యోగాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. యువతరం డిజిటల్ అక్షరాస్యత, నిరంతర విజ్ఞాన సముపార్జన,లోతైన విషయ పరిజ్ఞానం, విశ్లేషనాత్మక దృష్టిని పెంచుకోవాలని సూచించారు. గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా గీతంలో మానవ వనురులకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. గీతం ఛీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ ఎన్.క్రిష్ మాట్లాడుతూ ఆత్మ విశ్వాసం, నిజాయితి, ఎవరితోనైనా పోటీ పడే సమర్థత అలవరుచుకోవాలన్నారు. గీతంలో విద్యార్థులను మెంటార్‌లుగా వ్యవహరించే నూతన పద్దతిని ప్రారంభించామని తగు శిక్షణ ద్వారా 14 వందల మంది సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మెంటార్‌లుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇది ప్రాంగణ నియామకాలుపెరగడానికి కారణమవుతోందని తెలిపారు. ఎడూన్ సంస్థ వ్యవస్థాపకుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ప్రతి విద్యార్థి ఉద్యోగాల కోసం ప్రపంచ స్థాయిలో పోటీ పడాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగ నైపుణ్యాలతో పాటు బతకడానికి అవసరమైన నైపుణ్యాలపైన దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణిపప్పు, జెమ్ కన్వీనర్ డాక్టర్ బి.కృష్ణకుమారి,జెమ్%-%25 ఛీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.ఎస్.మిశ్ర, జెమ్‌కో సిఇఓ కె.చెర్రి హేడ్‌స, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఇన్‌ఛార్జి డైరక్టర్ డాక్టర్ కె.లుబ్జ నిహార్, సదస్సు కన్వీనర్ డాక్టర్ టి.సౌదామిని తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఎయిర్ పోర్ట్‌లో మాక్ డ్రిల్

### విపత్తులలో ప్రాణ,ఆస్తి నష్టాన్ని తగ్గించడమే లక్ష్యం: హెూం మంత్రి అనిత

### దుబాయ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న హెూం మంత్రి

**విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త:**

తుపాను, వరదలు, అగ్నిప్రమాదం వంటి ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్‌సైజ్ ను బుధవారం విశాఖపట్నం విమానాశ్రయంలో నిర్వహించారు. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జాతీయ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థలు, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మేజర్ జనరల్ ఏకే వర్మ, విశాఖ ఎయిర్ పోర్టు అథారిటీ డైరెక్టర్ పురుషోత్తం, విశాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూం మంత్రి దుబాయ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. హెూంమంత్రి మాట్లాడుతూ హుద్ హుద్, తిత్లీ వంటి తుపానుల ప్రభావంతో విశాఖ ఎయిర్ పోర్టు కూడా ఎక్కువ ప్రభావానికి గురైందన్నారు. విశాఖ, రానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాలు విపత్తుల నుంచి సంరక్షించే నేపథ్యంలో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించామన్నారు. విపత్తుల నిర్వహణలో సంబంధించి వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్, మెడికల్%హెల్త్ , పిఆర్%ఆర్డీ, ఇతర శాఖలను సహాయక చర్యల్లో పాల్గొనే ఎన్డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ , సివిల్ డిఫెన్స్, ఆర్మీ, నేవీ, పోలీసు, ఫైర్ సిబ్బందిని సమన్వయ పరచుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారంగా గత అనుభవాలని దృష్టిలో ఉంచుకుని విపత్తుల నిర్వహణలో రాష్ట్ర స్థాయి , జిల్లా స్థాయి , గ్రామస్థాయిలోని అధికారులకు సుమారు 14వేల మందికి శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. మే నెల లోపు అన్ని శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ శాఖలు మాక్ డ్రిల్ లోని లోటుపాటులను గుర్తించి సరిచేసుకోవడం వలన తుపాను, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించుకోవడానికి దోహదపడుతుందన్నారు. రెవెన్యూ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ అర్బన్ ఫ్లడింగ్ ప్రస్తావించి గత సంవత్సరం వరదల్లో విజయవాడ నగరం దాదాపు 10 రోజుల పాటు ముంపునకు గురైందని టెక్నాలజీ వినియోగించి సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు. తుపాను, వరదలు సంభవించినపుడు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలోని స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి తీసుకునే అన్నిచర్యలు యధావిధిగా తీసుకున్నామని మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వివరించారు. తుపాను హెచ్చరిక జారీతో మాక్ ఎక్సర్ సైజ్ ప్రారంభించాము. తుపాను సమయంలో ఎయిర్ పోర్టు టెర్మినల్లో ఉన్న ప్రయాణికులను, సిబ్బందిని ఎన్డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రోప్ వే ద్వారా సురక్షితంగా తీసుకువచ్చారు. గాయపడిన వారిని అంబులెన్స్ లో హాస్పిటల్స్ కు తరలించారు. అగ్ని ప్రమాదం జరిగినపుడు భయభ్రాంతులకు గురికాకుండా ఎలా స్పందించాలో అగ్నిమాపక సిబ్బంది ప్రత్యక్షంగా ప్రదర్శించి ఆహుతులను చైతన్య పరిచారు. ఎన్డిఎంఏ, ఎస్డీఎంఏ, ఎయిర్ పోర్ట్ అథారిటీ, ఎన్డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ , సివిల్ డిఫెన్స్, ఆర్మీ, నేవీ, ఫైర్ సర్వీసెస్, పోలీసు, మెడికల్ & హెల్త్ , పిఆర్ & ఆర్డీ, ఇతర శాఖల అధికారులు, ఆపదమిత్ర వాలంటీర్లు మాక్ ఎక్సర్‌సైజ్ లో పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 27న ఉపాధ్యాయుల, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు

### వచ్చేనెల 3న నోటిఫికేషన్ - నేటి నుండే ఎన్నికల కోడ్ అమలు

**విశాఖపట్నం జనవరి 29, ప్రభాతవార్త:**

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయుల నియోజకవర్గం సభ్యుల కాలపరిమితి, ఆదేవిధంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గం సభ్యుల కాలపరిమితి బుధవారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో ఆయా నియోజక వర్గాల సభ్యుల ఎన్నికలను ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ నియోజక వర్గాలకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. 10వ తేదీ వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చు. 11వ తేదిన నామినేషన్ పత్రాల పరిశీలన, 13వ తేదీ లోగా నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. 27వ తేదిన ఉదయం 08.00 గంటల నుండి సాయంత్రం 04.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. మార్చి మూడున కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియామావళి ఈ రోజు నుండి అమల్లోకి వచ్చింది.

## విశాఖ వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా పేడాడ రమణికుమారి

**విశాఖపట్నం, జనవరి 29, ప్రభాత వార్త :**

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలుగా వైఎస్ ఆర్ సిపి సీనియర్ మహిళా నాయకురాలు శ్రీకాకుళం అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు పేడాడ రమణి కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైయస్.జగన్ మోహన్ రెడ్డికి, విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ గారికి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణికి, ఇతర ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సింహాచల భూ సమస్యకు పరిష్కారం

420 ఎకరాలు భూమి ఉన్నట్టు గుర్తించారు. ఈ భూమికి బదులు 610 ఎకరాలు భూమిని, సింహాచల దేవస్థానానికి, అనువంశిక ధర్మకర్తలకు సమాన రిజిస్ట్రేషన్ విలువతో బదలాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భూముల విలువ 5,300 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ 420 ఎకరాల భూమిలో ఉన్న భవనాలను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల సుమారు 12 వేల కుటుంబాలకు ఎంతో మేలు జరగనుంది. ఇది ఇలా ఉండగా గాజువాకలో ఈనాం భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది. ఆయా భూములకు సంబంధించి వివిధ కోర్టుల్లో ఉన్న కేసులన్నింటిపై గురువారం కౌంటర్ దాఖలు చేయాలని కూడా ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. కాగా బుధవారం జరిగిన ఈ సమావేశానికి సంబంధించిన నిర్ణయాలను క్యాబినెట్ లో చర్చించి దీనికి సంబంధించిన జీవోను ప్రభుత్వం విడుదల చేయబోతోంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అనేకమంది జీవితాలలో వెలుగు నింపింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై పంచ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబుతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు పల్ల శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణు కుమార్ రాజు, పీలా గోవింద్ గండి బాబ్జి, వి.ఎం.ఆర్.డి.ఏ.చైర్మన్ ప్రణవ్గోపాల్, ఆలయ ఉన్నతాధికారులు ఉన్నారు.

## గణతంత్ర పెరేడ్‌లో ఏపీ శకటానికి మూడవ స్థానం

ఎంతగానో ఆకట్టుకుంది. ప్రధాని మోదీ సైతం ఈ శకటాన్ని చూసి అభినందనలు తెలియజేయడం గమనార్హం. గణతంత్ర పెరేడ్లో పాల్గొన్న సకటాలలో ఉత్తరప్రదేశ్ శతకం ప్రథమ స్థానంలో నిలిచింది. త్రిపుర శకటం రెండవ స్థానం సంపాదించింది. ఆంధ్రప్రదేశ్ శకటం మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఈ ఫలితాలను రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ శకటానికి ఇంతటి గుర్తింపు రావడం ముదావహం. దీంతో కొండపల్లి బొమ్మకు మరింత ప్రాముఖ్యత పెరిగే అవకాశం ఉంది. ఆంధ్ర రాష్ట్ర వారసత్వ సంప్రదాయానికి ప్రతీకగా ఉన్న ఏటి కొప్పాక బొమ్మలతో రూపొందించి, ప్రదర్శించిన శకటం రిపబ్లిక్ డే పెరేడ్ ఉత్సవాలకే హైలెట్‌గా నిలిచి యావత్ దేశ ప్రజలందరి దృష్టిని ఆకర్షించింది. సామాజిక మాధ్యమాల్లో సైతం లక్షలాది మంది ఈ శకటానికి మంత్రముగ్ధులై, ప్రశంసలతో ముంచెత్తారు. రాష్ట్రంలో చేతివృత్తులు, హస్తకళలకు జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో విస్తృత ప్రచారం తీసుకురావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఈ శకటాన్ని రూపొందించింది. శకటం ముందు వినాయకుడు, చివర కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఎత్తైన రూపాలతో, ఇరువైపులా బొబ్బిలి వీణలు, తెలుగువారి కట్టుబొట్టు ప్రతిభింభించేలా అమర్చిన ఏటికొప్పాక బొమ్మల కొలువుతో శకటం ఆద్యంతం ఆకట్టుకుంది. శకటం నడుస్తున్నంత సేపు ఏటి కొప్పాక బొమ్మల ప్రాశస్త్యాన్ని చాటుతూ "బొమ్మలు బొమ్మలు ఏటికొప్పాక బొమ్మలు, ఆంధ్రప్రదేశ్ బొమ్మలు, ఇవి విద్యను నేర్పే బొమ్మలు, వినోదాల బొమ్మలు, భక్తి చాటే బొమ్మలు, హస్తకళల హంగులు, సహజ ప్రకృతి రంగులు" అంటూ సాగే గీతంతో ప్రజలందరి హృదయాలను దోచుకుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు సైతం ఈ శకటం మనోహరమైన రూపాన్ని చూసి పులకించిపోయారు. అలాగే నెటిజన్లు సైతం ఏపీ ప్రదర్శించిన ఏటి కొప్పాక బొమ్మల శకటాన్ని పెద్ద ఎత్తున సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసుకున్నారు. చాలా మంది నెటిజన్లు తమ సామాజిక మాధ్యమ సాధనల్లో తమ డీపీలుగా కూడా ఈ శకటాన్ని ప్రదర్శించారు. ఓటింగ్‌లో కూడా పెద్ద ఎత్తున ఏటికొప్పాక శకటానికి మద్దతు పలికారు.

**30 సంవత్సరాల తర్వాత తొలిసారి**

దేశ రాజధానిలో జరిగే గణతంత్ర దినోత్సవాల్లో ప్రదర్శించే శకటాలకు సంబంధించి 30 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ శకటానికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం లభించింది. ఏటికొప్పాక బొమ్మల శకటానికి కేంద్ర ప్రభుత్వం జ్యూరీ తృతీయ బహుమతి ప్రకటించింది.ఏటికొప్పా శకటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్‌లు సైతం ప్రశంసించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలు ఇద్దరూ తమ సామాజిక మాధ్యమాల వేదికగా ఈ శకటాన్ని ప్రశంసలతో ముంచెత్తారు.

## అభివృద్ధి పనులకు నిధులు తెచ్చిన ఘనత స్పీకర్ అయ్యన్నపాత్రుడుదే!

రూ. 25 లక్షల మున్సిపాలిటీ నిధులు కేటాయించామన్నారు. దాదాపుగా ఐదు నెలల కాలంలో రూ. 25 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేస్తే.. నిధులు కేటాయించడం లేదని మీరు ఎలా చెబుతారని అని ప్రశ్నించారు. దీంతో పాటు గత ఐదు నెలల కాలంలో నర్సీపట్నం మున్సిపాలిటీకి నిధులు స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో రూ. 11.60 కోట్ల మంజూరు చేశారన్నారు. ఈ నిధులను 28 వార్డులకు సమానంగా, పార్టీలకు అతీతంగా కేటాయించినట్టు ఆయన పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల టీడీపీ హయాంలో 25, 26తో పాటు మిగిలిన టీడీపీ సభ్యులు ఎన్నికైన వార్డులకు నిధులు కేటాయించకుండా, పక్కదారి పట్టించారని ఆరోపించారు. 24 వార్డు కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు మాట్లాడుతూ నర్సీపట్నం నుండి కృష్ణదేవిపేట వెళ్లే ప్రధాన రహదారి శివపురం వద్ద గత వైసిపి ప్రభుత్వంలో కల్వర్టుకు గుంత పడితే, దానికి తూతూ మంత్రంగా మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఇలా చేయడం వల్ల వర్షాలు వచ్చినప్పుడు పెద్ద చెరువులోకి వెళ్లాల్సిన నీరు సాగు భూములతో పాటు రోడ్డుపైకి చేరడంతో వాహనదారులు, పట్టణవాసులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నూతన కల్వర్టు నిర్మాణానికి రూ. 50 లక్షలు కేటాయించడంతో యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేసేందుకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు చర్యలు తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మున్సిపాలిటీలో వాహనాల మరమ్మతులకు ఏ కంపెనీ కొటేషన్స్ లేకుండా, అంచనా పేరుతో లక్షల రూపాయలు వైసిపి నాయకులు దోచుకున్నారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వంలో కొటేషన్లు సైతం ఎజెండాలో ఉంచి, బిల్లులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు.. గత వైసీపీ ప్రభుత్వ హాయాంలో 24 వార్డుకు రోడ్లు, డ్రైనేజీలు వంటి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఐదు నెలల కాలంలోనే సిసి రోడ్లు, డ్రైనేజీలకు రూ. 30 లక్షలు కేటాయించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు స్పష్టం చేశారు.

## భర్త అత్త,మామల వేధింపులకు వివాహిత ఆత్మహత్య

**అనకాపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:**

భర్త, అత్త, మామల వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. ఈ దుర్ఘటన కసింకోట మండలం వెదురుపర్తి గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ సంఘటనపై అనకాపల్లి డిఎస్పి ఎం శ్రావణి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సిఐ అల్లు స్వామి నాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కాపవరం గ్రామానికి చెందిన మిరియాల సుమ(29)కు, కసింకోట మండలం వెదురుపర్తి గ్రామానికి చెందిన పలివేల కృపా సాగర్ అలియాస్ నాగభూషణం కు 2019 సంవత్సరంలో వివాహం జరిగింది. వీరికి నాలుగేళ్లు, రెండేళ్లు ఉన్న ఇద్దరు కుమార్తెలున్నారు. కొంతకాలం పాటు వీరి కాపురం సజావుగా సాగింది. తర్వాత కొన్నాళ్లుగా భర్త, అత్త, మామ, ఆడపడుచు కలిసి సుమను వేధింపులకు గురి చేస్తున్నారని, అదనపు కట్నం తేవాలని, సుమను అవమానిస్తూ సూటిపోటి మాటలు అంటున్నారని బాధితురాలు తల్లి వెంకయమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఇటీవల సుమ పశ్చిమగోదావరి జిల్లాలోని తన పుట్టింటికి వెళ్లి వారం రోజుల కిందటే వెదురుపర్తి లోని భర్త ఇంటికి వచ్చింది. ఈ నేపథ్యంలో భర్త, అత్తింటి వేధింపులు ఎక్కువ కావడంతో తీవ్ర మనస్థాపానికి గురైన సుమ ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు చీర కట్టి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు సుమను బయటికి తీసేసరికే తుది శ్వాస విడిచింది. భర్త అత్తింటి ఆరళ్లకు తమ కూతురు బలైందని బాధితురాలు తల్లి వెంకయ్యమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. సుమ మృతికి భర్త కృపా సాగర్, అత్త పార్వతి, మామ అప్పారావు, ఆడపడుచు మేరీ కారణమని మృతురాల తల్లి ఫిర్యాదు చేయడంతో వీరిని కసింకోట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు,తల్లి వెంకయ్యమ్మ, ఇద్దరు సోదరులు ఉన్నారు. వెదురుపర్తి లోని సంఘటనా స్థలానికి అనకాపల్లి డీఎస్పీ ఎం. శ్రావణి, సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్ఐ లక్ష్మణరావు చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం సుమ మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్సై కె లక్ష్మణరావు కేసు నమోదు చేసినట్లు సీఐ అల్లు స్వామి నాయుడు చెప్పారు. కసింకోట తహసిల్దార్ అడబాల శ్రీనివాసరావు, స్థానిక వీఆర్వోల సమక్షంలో శవ పంచనామా నిర్వహించి సుమ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనంతరం సుమ మృతి పై డిఎస్పి ఎం శ్రావణి బుధవారం కసింకోట పోలీస్ స్టేషన్లో విచారణ చేపట్టారు. మృతు రాలు సుమ భర్తను, అత్తమామలను, ఆడపడుచును, బంధువులను, గ్రామస్థులను సుమ మృతికి గల కారణాలపై విచారణ చేపట్టారు. కుమార్తె సుమ మృతికి కారణమైన సుమ భర్త కృప సాగర్, అత్త పార్వతి, మామ అప్పారావు, ఆడపడుచు మేరీ లను కఠినంగా శిక్షించాలని సుమ తల్లి మిరియాల వెంకయ్యమ్మ డిమాండ్ చేసింది.

## అరకుచలి ఉత్సవాలకు రానున్న ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**పాడేరు,జనవరి29, ప్రభాతవార్త:**

ఈ నెల 31 వ తేదీ నుంచి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు ముడు రోజుల పాటు జరగనున్న అరకుచలి ఉత్సవం -2025 ముఖ్య అతిథిగా రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి అల్లూరి సీతారామరాజు జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.అంతే కాకుండా ఈ ఉత్సవాలను ఇంచార్జి మంత్రి హెూదాలో సంధ్యారాణి ప్రారంభించనున్నారు.ఈ ఉత్సవాలకు భారీ ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం చేపట్టింది.

## "ఆఫ్ లైన్ యాప్" ఎంతో ఉపయోగకరం

**గాజువాక,జనవరి29,ప్రభాతవార్త:**



రిటైల్ వ్యాపారస్తులకు హెూల్ సేల్ ధరలకే రకరకాల రెడీమేడ్ దుస్తులు, అనేక రకాల పాదరక్షలు అందించే బిజ్నిస్ అనే ఆఫ్ లైన్ యాప్ గాజువాక సమీపం పెదగంట్యాడలో మంగళవార%శీ% లాంచనంగా ప్రారంభమైంది. 500 మంది రిటైలర్‌లను ఒక తాటిపైకి తీసుకువచ్చి దీనిని ఆవిష్కరించారు.ఈ సందర్బంగా బిజ్నిస్ యాప్‌లోని మార్కెటింగ్ బృంద ప్రతినిధులు సుయాష్ జైన్,తరుణ్ గుప్తా మాట్లాడుతూ తాము వ్యాపారాన్ని సరళంగా రిటైలర్‌లకు సౌకర్యవంతంగా చేయాలనుకుంటున్నామని తెలిపారు.తమ 60 నిమిషాల డెలివరీ సేవతో రిటైలర్లు ఇకపై పెద్ద స్టాక్‌లను ఉంచాల్సిన అవసరం లేదని వారు ఎప్పుడైనా,ఏదైనా ఆర్డర్ చేయవచ్చని పేర్కొన్నారు.ఆర్డర్ చేసిన 60 నిమిషాల్లోనే డెలివరీ సర్వీస్ చేయడం తమ ప్రత్యేకత అని చెప్పారు.రిటైలర్‌లు వేగంగా స్టాక్ అప్ చేయడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని,కస్టమర్ డిమాండ్‌ల కంటే ముందు%శీ%దేందుకు ఈ యాప్ రూపొందించబడిందని తెలిపారు. ప్రతి లావాదేవీలో పూర్తి సంతృప్తి ,పారదర్శకతను నిర్ధారించుకునేందుకు రిటైలర్ల కోసం 'చెక్ బిఫోర్ యు పే' పాలసీని తీసుకొచ్చామని అన్నారు. ఈ సంస్థ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా కలుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైల్, హెూల్ సేల్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## బర్మాకాలనీ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త**

ఈ నెల 31న శుక్రవారం 11కెవి మురళినగర్ ఫీడర్ పరిధిలో మరమ్మత్తు పనుల నిమిత్తం ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు బర్మా కాలనీ, మురళీనగర్, వర్మ కాంప్లెక్స్, తెన్నేటి నగర్క్, బల భాను స్కూల్‌కి మొదలగు ప్రాంతాలలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని బి.కె.నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-2, విశాఖపట్నం తెలిపారు.

## పరిష్కారం దిశగా తొలి అడుగు

### పంచ గ్రామాల భూ సమస్యపై గంటా



**సింహాచలం, జనవరి 29:ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం దిశగా తొలి అడుగు పడిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కొండ దిగువున వరహా పుష్కరిణీ (కోనేరు)లో జరిగిన స్వామివారి తెప్పోత్సవంలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఈ సమస్యను కొలిక్కి తీసుకు రావడానికి అమరావతిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం మంచి ఫలితాన్ని ఇచ్చిందని చెప్పారు. పంచ గ్రామాల్లోని 12,149 కట్టడాలను క్రమబద్దీకరించి, బదులుగా అదే విలువైన ప్రభుత్వ భూములను దేవస్థానానికి బదలాయిస్తున్నామన్నారు. ఇదే విషయాన్ని కోర్టుకు నివేదిస్తామని, అనుకూల నిర్ణయం వెలువడగానే సింహాచలంలో భారీ సభ ఏర్పాటు చేసుకుని రెగ్యులరైజేషన్ పత్రాలు అందజేస్తామని ప్రకటించారు. సింహాద్రి అప్పన్న ఆశీస్సులతోనే పంచ గ్రామాల భూ సమస్యకు పరిష్కారం లభించిందని తెలిపారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని దేవస్థానం అనువంశిక ధర్మకర్త పి.అశోక్ గజపతి రాజు కూడా ఈ ప్రతిపాదనకు అంగీకారం తెలిపారన్నారు. కట్టడాలతో పాటు ఖాళీ స్థలాలు, రైతుల భూములు, గ్రామ కంఠం భూ సమస్యలను ప్రణాళికా బద్ధంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే ఒక కొలిక్కి తెచ్చామని, పని చేసే ప్రభుత్వానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో కూడా సింహాచలం భూములకు ఎల్.ఆర్.సి.లు ఇచ్చి రెగ్యులరెట్కజ్ చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని చెప్పారు. అయిదేళ్ల పాటు వైసీపీ ప్రభుత్వం కనీసం ఈ సమస్యను పట్టించుకోలేదని విమర్శించారు.

## ఉత్తమసేవా పురస్కారాలు అందుకున్న అధికారులకి సన్మానం



**ఆనందపురం జనవరి 29, ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విశాఖ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమసేవ పురస్కారాలు అందుకున్న అధికారులను బీజే పి నాయకులు బుధవారం సన్మానించారు. ఆనందపురంమండల తహిసీల్ధార్ పి.శ్యామ్ ప్రసాద్,ఎంపిడిఓ పి.జానకి, మండల ఆరోగ్య కేంద్రం డాక్టర్.గంగునాయుడును బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, బీజేపీ మండల అధ్యక్షురాలు పిల్లా విజయ,మాజీ మండల అధ్యక్షులు మీసాల రాము నాయుడు శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆనందపురం మండలంలో భవిష్యత్తు లో మరిన్ని సేవలు చేసి ఉన్నత అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.వి.ఎన్.కృష్ణారావు (గోపీ) పోతిన జీవన్ సంతోష్,మాదబత్తుల బుజ్జి, పిల్లా సూర్యనారాయణ,బంక సీతంనాయుడు, డి.సుధాకర్ వర్మ, డాక్టర్. ఎస్.కే.షానాజ్,గుడిలోవ నీటి సంఘం డైరెక్టర్ కొలుసు శ్రీను,మల్లారాపు కృష్ణ పిల్లా సూర్యా,ఉప్పాడ శివ, మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంబైబ్ ఏఐ పవర్డ్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ను ఇంటిగ్రేట్ చేసిన సామ్‌సంగ్

**విశాఖపట్నం, జనవరి 29, ప్రభాతవార్త:**

భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ ఏఐ ఆధారిత వ్యక్తిగతీకరించిన అభ్యాస ఫలితాల వేదిక అయిన ఎంబైబ్ తో భాగస్వామ్యం కుదుర్చు కుంది, దీనిని టీవీ కోసం రూపొందించిన విద్యా యాప్ అయిన సామ్‌సంగ్ ఎడ్యుకేషన్ హబ్ యాప్‌లో అనుసంధానించింది. ఈ భాగస్వామ్యం టీవీలు విద్యార్థులకు వ్యక్తిగతీకరించిన అభ్యాస అనుభ వాలను అందించే ప్రభావవంతమైన విద్యా సాధనాలుగా మారడానికి సహాయపడుతుంది. ఈ భాగస్వామ్యం ద్వారా సామ్‌సంగ్ ఎడ్యుకేషన్ హబ్ యాప్‌లో భాగంగా సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ, కేంబ్రిడ్జ్, అన్ని రాష్ట్ర బోర్డులు, ఐఐటీ జేఈఈ, నీట్ వంటి ప్రధాన ప్రవేశ పరీక్షలతో సహా అన్ని ప్రధాన పాఠ్యాంశాలకు మద్దతు ఇస్తూ విస్తృతమైన విద్యా కవరేజీని ఎంబైబ్ అందిస్తుంది. అత్యంత సంక్లిష్టమైన అంశాలను కూడా సులభంగా అర్థం చేసుకోవడానికి, నేర్చుకోవడానికి మరింత ఆకర్షణీయంగా ఉండేలా రూపొందించబడిన ప్రసిద్ధ లీనమయ్యే త్రీడీ వివరణాత్మక వీడియోల భారీ కలెక్షన్ నుండి విద్యార్థులు ప్రయోజనం పొందుతారు. "సామ్‌సంగ్ ఎడ్యుకేషన్ హబ్ యాప్ ఇళ్లలో టీవీల పాత్రను విస్తరిస్తుంది. వాటిని కేవలం వినోద కేంద్రాల నుండి ఆన్‌లైన్ అభ్యాసానికి సజావుగా ఉండే వేదికగా మార్చడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వినూత్నమైన 'టీవీ కోసం రూపొందించిన' విద్యా యాప్ ఆన్‌లైన్ అభ్యాస అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉంది. ఇది అందరికీ ఆకర్షణీయంగా, అందుబాటులో ఉంటుంది.

## ఉత్తమ అవార్డు పొందిన తహశీల్దారును సత్కరించిన కూటమి నాయకులు.



**పద్మనాభం, జనవరి 29,ప్రభాతవార్త:**

ఇటీవల గణతంత్రం దినోత్సవంలో ఉత్తమ తహశీల్దారుగా జిల్లా కలెక్టర్ హరీంద్రప్రసాదు చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న పద్మనాభం తహశిల్దారు కాకర ఆనందరావును బుధవారం కూటమి నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ముందుగా మండల బి.జె.పి.అధ్యక్షరాలు టి.నాగమణి,వైద్యవిభాగ కన్వీనరు రూపాకులు రవికుమార్, అనంతరం టీడీపీ సీనియర్ నాయకుడు ఎం.అప్పలరమణ,జనసేన అధ్యక్షుడు ఎం.రామస్వామినాయుడు ఎమ్మార్వోను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యదీక్ష, అంకిత భావంతో పనిచేసిన వారికి ఉత్తమ అవార్డులు లభిస్తాయని అన్నారు. ఎమ్మార్వోకు అవార్డు రావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారావు, సోమేశ్వరరావు,గౌరిరెడ్డి,బంగారునాయుడు పాల్గొన్నారు.

## కుర్రపల్లి గ్రామంలో గంజాయితో పట్టుబడ్డ ముగ్గురు వ్యక్తులు.

**పద్మనాభం, జనవరి 29,ప్రభాతవార్త:**

మండలంలో కుర్రపల్లి గ్రామంలో బుధవారం గంజాయితో ముగ్గురు వ్యక్తులు పట్టుబడినట్లు సి.ఐ. సి.హెచ్.శ్రీధర్ చెప్పారు. ఆయన అందించిన వివరాలు ప్రకారం మామిడి తోటలో కుర్రపల్లి గ్రామానికి చెందిన నిమ్మకాయల సాయిప్రసాదు, ఆనందపురం మండలం పందలపాక గ్రామానికి చెందిన తమట ప్రేమగోపాల్, సబ్బవరం మండలం వంతలపాక గ్రామానికి చెందిన పి.బొర్సులు కుర్రపల్లి గ్రామ సమీపంలో ఉన్న మామిడితోటలో గంజాయి ప్యాకెట్లు కడుతుండగా కేజిన్నర గంజాయితో పట్టుకున్నట్లు ఆయన అన్నారు. అలాగే వారివద్ద నుండి రెండు సెల్ ఫోన్లును స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసినట్లు చెప్పారు.

## ముఖ హాజరు తప్పని సరి : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు

**మధురవాడ, జనవరి 29, ప్రభాతవార్త**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వారు అక్కిరెడ్డిపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో నాతయ్యపాలెం, అక్కిరెడ్డిపాలెం సచివాలయం, ములగాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలను ఆకస్మికంగా సందర్శించి అక్కడ సిబ్బందికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి సమీక్ష చేసారు. దీనిలో భాగంగా ఎంఆర్%-%1, ఎంఆర్%-%2 బ్యాక్లాగ్స్ గురించి, ఓపి, ఐపి, సేవలు, ఈహెచఆర్, డయాగ్నొస్టిక్ సేవలు, మందులు వాటి లభ్యత ముఖ్యంగా ఎనసిడి 3.0 సర్వే గురించి, ఆర్బీఎస్‌కె, మొదలగు వాటి గురించి మెడికల్ అధికారులకు, సిబ్బంది అందరికి కాంప్రహెన్సివ్ స్క్రీనింగ్, రిఫరల్ సేవలు గురించి పూర్తిగా విశదీకరించారు. ముఖహాజరు విధిగా వేయాలని, సమయపాలన పాటించాలని తెలిపారు. అభ ఐడి మ్యాపింగ్ శతశాతం సాదించాలని వైద్యాదికారులకు, ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్శనలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖపట్నం వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులుగా రవీంద్ర భరత్

**జగదాంబ జనవరి 29 ప్రభాతవార్త**

పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, విశాఖపట్నం జిల్లా వైసీపీ అనుబంధం విభాగల అధ్యక్షులుగా సనపల రవీంద్ర భరత్ నియమింపబడ్డారు. ఈ మేరకు సనపల రవీంద్ర భరత్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు.



## జాతీయ హాకీ పోటీలకు నక్కపల్లి క్రీడాకారులు..!

నక్కపల్లి, జనవరి 29, ప్రభాతవార్త



జాతిస్తాయిలో జరిగే హాకీ పోటీలకు నక్కపల్లి హాకీ క్లబ్ తరపున ఎంపికైన విద్యార్థులు ఆడనున్నట్లు హాకీ క్లబ్ డైరెక్టర్ బలిరెడ్డి సూరిబాబు ప్రధాన కార్యదర్శి తాతాజీలు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ 19 హాకీ క్రీడా పోటీలు గత ఏడాది నవంబర్ 5,6,7 తేదీలలో కాకినాడలో జరగగా క్రీడాకారులు బాలురు విభాగంలో ఏం.మణికంఠ, కె.అనిల్ కుమార్, కె.సాయిరామ్, బాలికల విభాగంలో ఎం.పూర్ణిమ, మంచి ప్రతిభ కనబర్చడంతో ఆంధ్రప్రదేశ్ హాకీ జట్టుకు ఎంపిక అయినట్టు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజన్ కార్యదర్శి శ్రీలక్ష్మి, పీడీ తరుణ్ కుమార్, బియస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు సంయుక్తంగా తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు జనవరి 29 నుండి పిబ్రవరి 2వరకు జారండ్ రాజధాని రాంచిలో జరిగే జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారు అని అన్నారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజన్ కార్యదర్శి శ్రీలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం అయిన నక్కపల్లి క్రీడాకారులు వచ్చిన ప్రతి అవకాశం అందిపుచ్చుకుని విజయాలు సొంతం చేసుకుంటున్నారు. అటు చదువులోనూ ఇటు ఆటల్లోను ప్రతిభ కనబర్చి ఉజ్వల భవిష్యత్తు కు పునాది వేసుకొని ప్రభుత్వ ఉద్యోగం సాదించి గ్రామానికి, కన్న తల్లిదండ్రులుకు, గురువులకు పేరు తీసుకోని రావాలని ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు అత్యధికముగా ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. క్రీడాకారులుకు అన్నివిధాలా ప్రోత్సాహం అందిస్తున్న బి.యస్ హాకీ క్లబ్ కు అభినందనలని అన్నారు. ఈ జాతీయ పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులను బి.యస్ హాకీ క్లబ్ అధ్యక్షులు చిన్న అప్పారావు, కార్యదర్శి, కొల్నాటి తాతాజీ, కోచ్ రాంబాబు, జాతీయ సీనియర్ క్రీడాకారుడు రామచంద్రరావు, కొల్నాటి నానాజీ,గ్రామ పెద్దలు, క్రీడాకారులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## రైతుల ఆందోళన..!

నక్కపల్లి, జనవరి 29, ప్రభాతవార్త



ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ కారిడార్ విషయంలో సేకరించిన భూములకు సంబంధించిన డి- ఫారం లో ఉన్న పలసాయాలకు రైతులకు పరిహారం అందజేసి న్యాయం చేయాలని కోరుతూ నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ఆందోళన చేశారు. ఆదివారం జరిగిన రైతుల ఆందోళనలో తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తికి వినతిపత్రం అందజేశారు. నక్కపల్లి మండలం రాజయ్యపేట,డి ఎల్పురం, చందనాడ, వేంపాడు, బుచ్చిరాజు పేట రెవిన్యూ గ్రామాలకు చెందిన డి-ఫారం, సాగు భూమి సాగుదారులు కలసి మొరపెట్టుకున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు మాట్లాడుతూ నక్కపల్లి మండలం రాజయ్యపేట, డిఎల్ పురం, చందనాడ, బుచ్చిరాజుపేట, వేంపాడు రెవిన్యూ గ్రామంలో ప్రభుత్వం వారు ఏపీ ఐఐసి వారి ద్వారా వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూములు సేకరించారని అన్నారు. ఈ భూ సేకరణలో జిరాయితీ భూములు, డి -ఫారం భూములు, సాగు భూములు సేకరించినప్పటికీ జిరాయితీ, ఢి ఫారం భూములకు నష్టపరహారం చెల్లించడం జరిగింది అన్నారు స్తోత్రం. జిరాయితీ భూములలో ఉన్న తోటలకు నష్ట పరిహారం చెల్లించినప్పటికీ మిగతా రైతులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డి ఫారం, సాగు భూములో గల తోటలకు చెట్లకు నేటికీ నష్టపరహారం చెల్లించలేదు గతంలో అనేక పర్యాయాలు అనకాపల్లి జిల్లా కలెక్టర్కి, నర్సీపట్నం ఆర్డిఓకి, నక్కపల్లి తహసిల్దారుకి వినతి పత్రాలు ఇచ్చిన కారణంగా వారు డి-ఫారం, సాగు భూములలో గల తోటలకు,చెట్లకు కూడా నష్ట పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చి ఉన్నారు అన్నారు. గ్రామ కానీ నేడు ఆ ఆమీన అమలు చేయకుండా డీ ఫారం ,సాగు భూములలో గల తోటలకు, చెట్లకు నష్టపరహారం చెల్లించకుండా తొలగించడానికి సిద్ధపడటం అన్యాయం అన్నారు. అధికారులు ఈ విధంగా చేయడం వల్ల డి-ఫారం, సాగుభూములు ఎంతో కష్టపడి, వేల రూపాయలు పెట్టుబడి పెట్టి తోటలను,చెట్లు పెంచిన పేద సాగుదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. కావున డిఫారం, సాగు భూములు లోపల తోటలకు, చెట్లకు నష్ట పరిహారం చెల్లించే వరకు వాటిని తొలగించవద్దని కోరారు. అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం వంగలి గ్రామంలో ప్రభుత్వ వారు పెట్రో యూనివర్సిటీ కొరకు సేకరించిన భూములలో డీ-ఫారం భూములు ,సాగు భూములలో గల తోటలకు, చెట్లకు నష్టపరహారం చెల్లించడం జరిగిందన్నారు. అదేవిధంగా నక్కపల్లి మండలం బంగారమ్మపేట గ్రామములో క్వారంటైన్ ల్యాబ్ (రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రం )కొరకు సేకరించిన సాగుభూమి లో తోటలకు నష్టపరిహారం చెల్లించారు. అనేక ప్రాంతాలలో భూసేకరణ చేపట్టిన దగ్గర కూడా నష్ట పరిహారం చెల్లించారు. ఆ విధంగా చెల్లించాలని కోరారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ ధృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తాసిల్దారు ఆర్. నరసింహమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, ఆర్.శంకరరావు, మండల కార్యదర్శి ఎం.రాజేష్,డి ఎల్ పురం మాజీ ఎంపిటిసి గింజాల వెంకట రమణ, నాయకులు ఎం.మహేష్ బాబు, బి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన..!





నక్కపల్లి, జనవరి 29, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠ శాల నందు విద్యార్థినులకు తయారుచేస్తున్న భోజన పదార్థాలను బుధవారం ఎండిఓ దెందు కూరు సీతారామరాజు, ఎంఈఓ నరేష్లు ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ మేరకు తయారుచేసిన భోజన పదార్థాలను విద్యార్థినిలతో కలిసి వారు రుచి చూశారు. ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ప్రతి మూడో శనివారం స్వచ్ఛ దివాస్- స్వచ్ఛంద ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాముల శుభ్రం చేసుకోవాలని వారికి సూచించారు వారు విద్యార్థులకు వడ్డించారు. సాంబారుతో పాటు మిగతా భోజన పదార్థాలు కొద్ది రుచికరంగా ఉండేటట్లు చూసుకోవాల ని చెబుతూ సంతృప్తి అర్థం చేశారు. ప్రతినెల తనిఖీలు ఉంటాయని బాధ్యత తీసుకొని ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఏదాది వచ్చే తరగతి పరీక్షలు విషయంలో మంచి ఫలితాలు వచ్చేటట్లు కష్టపడి విద్యార్థులు చదవాలని సూచించారు.

## ఎండిఓ దెందుకూరిని సత్కరించిన మహిళా పోలీస్

నక్కపల్లి, జనవరి 29, ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అధికారి గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసలందు కున్న ఎండిఓ దెందుకూరు సీతారామరాజును మండలంలోని పని చేస్తున్న మహిళా పోలీసులు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. మీలాంటి అధికారి దగ్గర పని చేయడం ఎంతో గర్వంగా ఉందని సంతోష వ్యక్తం చేశారు. మహిళా పోలీసులు సునీతతో పాటు పలువురున్నారు.

## అగ్ని బాధితులకు సహాయం అందజేసిన జనసేన నాయకులు

నక్కపల్లి, జనవరి 29, ప్రభాతవార్త



మండలంలోని న్యాయంపూడి ఎస్సీ కాలనీలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన గోరింట సూరాలమ్మ కుటుంబానికి జనసేన నాయకులు సహాయం అందజేశారు. ఆ ఇల్లు తోపాటు గ్రామం చర్చి కూడా అగ్ని ప్రమాదానికి కాలిపోవడంతో ఆ కుటుంబాలను రాష్ట్ర పౌరసరఫరా డైరెక్టర్ బోడపాటి శివ దత్తు పరామర్శించి 50 కేజీలు బియ్యం వంట పాత్రలు ఇతర సామాన్లు అందజేశారు. ఆయనతోపాటు జనసేన నాయకులు ఎంపీటీసీ ఆకేటి గోవింద ఉపమాక జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి కురం దాసు అప్పలరాజు. ఎలమంచిలి చంద్రరావు. మెరుగు మహేష్, గోవిందు. శ్రీను. బంగార్రాజు. కందెల బుజ్జి. సోము.గోవిందు జనసేన నాయకులు ఉన్నారు.

## బిజెపిలో చేరిన పలువురు..!





నక్కపల్లి, జనవరి 29, ప్రభాతవార్త

మండలంలోని చిన్నతీనార్ల గ్రామానికి చెందిన గ్రామకాపురస్తులు ఒరుపుల తలుపులు, ఒరుపుల ప్రసాద్ పార్టీలు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ద్వారపూడి పరమేశ్వర రావు పార్టీ కండువ వేసి ఆహ్వానించారు. అనంతరం పోల్నాటి నానాజీ జిల్లా పార్టీ అధ్యక్షులను మర్యాద పూర్వకంగా కలసి సత్కరించారు. ఆయనతోపాటు మాజీ జిల్లా ఓబీసి మోర్చా అధ్యక్షులు ఈగల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## 31న పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

అనకాపల్లి, జనవరి 29, ప్రభాతవార్త

33 /11 కేవీ కసింకోట సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా పలు గ్రామాలలో విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతుందని కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ తెలిపారు. కొత్తూరు సెక్షన్ కార్యాలయం పరిధిలో గల కొత్తూరు, మూలపేట, సత్యనారాయణపురం, సంపతిపురం, వేట జంగాల పాలెం, కూండ్రం, కుంచంగి, రొంగలి వాని పాలెం, పిసినికాడ గ్రామాలకు శుక్రవారం 9 గంటల నుండి ఒంటి గంట వరకు గృహ అవసరాల విద్యుత్, వ్యవసాయ విద్యుత్ సరాఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు అందరూ సహరించాలని కోరారు.

## కల్లుగీత కార్మికులకు మద్యం షాపులకు దరఖాస్తు ఆహ్వానం

ఎలమంచిలి, జనవరి 29, ప్రభాతవార్త



ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్, యలమంచిలో పరిధిలో కల్లుగీత కార్మికుల కొరకు ప్రభుత్వం అనకాపల్లి జిల్లాకి 15 షాపులు కేటాయించిందని ఎక్సైజ్ సీఐ తేజో వెంకట్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ తేజో వెంకట కుమార్ మాట్లాడుతూ యలమంచిరి మండలంకి ఒక మద్యం షాపు, రాంబిల్లి మండలానికి ఒక మద్యం షాపును ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా జారీ చేయడం జరిగిందని తెలిపారు. యలమంచిలి రూరల్ కి గౌడ సబ్ కులం వారికి కేటాయించారని, రాంబిల్లికి శెట్టిబలిజను ప్రభుత్వం కేటాయించడం జరిగిందని అన్నారు. అప్లికేషన్ దరఖాస్తు కొరకు ఒక షాప్కి 2 లక్షలు కేటాయించడం జరిగిందని, ఇది నాన్ రిటర్న్ బిల్ అమౌంట్ అని, ఈ అప్లికేషన్ ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఆన్ లైన్, కానీ ఆఫ్ లైన్ రిజిస్ట్రేషన్ చేసి సబ్మిట్ చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు పరిశీలన ఫిబ్రవరి 6వ తారీఖున జరుగుతుందని, డ్రా అనకాపల్లి కలెక్టర్ ఫిబ్రవరి 7వ తేదీన ఉదయం 10 గంటలకు ఎస్ఆర్ శంకరన్ మీటింగ్ కాంప్లెక్స్, అనకాపల్లి జరుగుతుందని అన్నారు. కావున కల్లుగీత కార్మికులు మద్యం షాపుల కొరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు.

## మద్యం అనధికారిక అమ్మకాలపై కఠిన చర్యలు ఎక్సైజ్ సీఐ తేజో వెంకట కుమార్..

ఎలమంచిలి, జనవరి 29, ప్రభాతవార్త

ఎలమంచిలి ఎక్సైజ్ పరిధిలో అనధికారిక మద్యం అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రొవిషన్ ఎక్సైజ్ సీఐ తేజ వెంకట కుమార్ తెలిపారు. ఎలమంచిలి రాంబిల్లి అచ్చుతాపురం మండలాల్లో ఎక్సైజ్ నేరాలకు సంబంధించిన గంజాయి, బెల్ట్ షాపులకు, సంబంధించిన బెల్ట్ షాపుల కోసం గ్రామాలలో పాటలు పెట్టిన, సారాకి సంబంధించి ఏ ఇతర డ్రగ్స్కి సంబంధించిన ఏ ఇన్ఫర్మేషన్ ఉన్న అధికారులకు తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఎవరైనా గ్రామాలలో మద్యం పాటలు నెరవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎంపీపీ బోదెపు

అనకాపల్లి, జనవరి 29, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ జన్మదిన వేడుకలు సందర్భంగా జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యలమంచిలి ఎంపీపీ బొదెపు గోవింద రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ యువ నాయకుడు ప్రసాద్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా పార్టీ కేడర్ జరుపుతుండడం అభినందనీయమని అన్నారు. పార్టీ కేడర్ తో పాటు మునగపాక గ్రామస్తులు కూడా జన్మదిన వేడుకలలో ఉత్సాహంగా పాల్గొనడం చూస్తుంటే ప్రసాద్ సంపాదించుకున్న ప్రజాభిమానం కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బొడ్డేడ ప్రసాద్ యువ సైన్యం పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన బిజెపి

గొలుగొండ, జనవరి 29, ప్రభాతవార్త



బీజేపీ పార్టీపై కాంగ్రెస్ పార్టీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దళిత వాడలో అంబేద్కర్ విగ్రహం వద్ద జేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఎస్సీ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర బిజెపి నాయకులు గాదె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం గొలుగొండ ఎస్సీ కాలనీలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో దళితులకు బిజెపికి మధ్య వివాదం సృష్టించే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు రాజ్యాంగ అమలకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అదే నినాదం తో గడచిన పదేళ్లుగా దేశవ్యాప్తంగా అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గం బి జె పి సీనియర్ నాయకులు కాళ్ళ సుబ్బారావు, గొలుగొండ బి జె పి నాయకులు గళ్ళా నూకరాజు జనసేన పార్టీ నాయకులు బోయిన చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలపై వైసీపీ, కాంగ్రెస్ దుష్ప్రచారాలను తిప్పికొట్టండి

### జిల్లా టీడీపీ అధ్యక్షులు తాతయ్యబాబు

అనకాపల్లి, జనవరి 29, ప్రభాతవార్త



సూపర్ సిక్స్ పథకాలపై వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్య అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కూటమి ప్రభుత్వం అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు పదే పదే చెబుతున్నారని అన్నారు. అయితే వైసీపీ మాజీ మంత్రులు మాత్రం సూపర్ సిక్స్ పథకాలు అమలుకు శుభం కార్డు పలికారని, ఆర్థిక సమస్యల కారణంగా అమలు చేయడం లేదని అబద్ధపు ప్రచారాలతో ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో పెన్షన్ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇచ్చిన మాట ప్రకారం 3000 నుండి 4000 రూపాయలు దివ్యాంగులకు 6000 రూపాయలు ప్రతి నెల లబ్ధిదారులు ఇంటి వద్దనే చెల్లిస్తున్నారని, నిరుద్యోగ యువతీ యువకులకు మెగా డీఎస్సీలో 16367 పోస్టులకు ప్రభుత్వం పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతకం చేశారని, అలాగే మహిళలకు ఉచిత సిలిండర్ పథకంలో సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు పథకం అమలు చేశారని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి చర్యలు తీసుకున్నారని ఏప్రిల్ నుండి అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. తల్లికి వందనం ఆర్థిక పరిస్థితి దృశ్య 2025-26 విద్యా సంవత్సరంలో అమలు చేస్తామని ఇప్పటికే ప్రకటించారని అయినప్పటికీ వైసీపీ పనిగొట్టుకొని సాక్షి పత్రిక సాక్షి మీడియాలో సూపర్ సిక్స్ పథకాలు నిలిపివేశారని ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వడం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. అలాగే ఎన్నికల్లో పేద మహిళల పేరట ఉచిత ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలం ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నారని, అదే వైసీపీ ప్రభుత్వంలో పేదలకు ఇళ్ల స్థలాలు అంటూ ఊరుకు దూరంగా, స్మశానాలకు దగ్గరగా, చెరువులలో, ముంపుకు గురయ్యే ప్రాంతాల్లో లేఔట్లు వేసి ఇచ్చారని, గృహ నిర్మాణానికి ఒక్కొక్క లబ్ధిదారులను 35 వేల రూపాయలు వసూలు చేసి నిర్మాణాలు చేయలేదని వైసీపీ పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, ప్రధాన కార్యదర్శి సకుల రమణమ్మ ఉపాధ్యక్షురాలు కాయల ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎల్ పురంలో కొనసాగుతున్న పారిశుధ్యం పనులు

గొలుగొండ, జనవరి 29, ప్రభాతవార్త



ఏఎల్ పురం మేజర్ పంచాయతీలో పారిశుధ్యం పనులు కొనసాగుతున్నాయి. వీధి కాలంలో పేరుకుపోయిన పూరికితీత పనులను సర్పంచ్ లోచుల సుజాత, కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా పనులు నిర్వహిస్తు న్నారు. మేజర్ పంచాయతీ కావడంతో మురుగునీరు ప్రవాహానికి ఇటువంటి ఆటంకం కలగకుండా పంచాయతీ మొత్తం కాలువల పూడుకు తీర్థ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని ప్రధాన కాలువలతో పాటు, వీధి కాలువలు కూడా పూర్తిగా శుభ్రం చేస్తున్నామని అన్నారు. ప్రజల కూడా సహకరించి చెత్తను వీధి కాలువల్లో వేయకుండా కేటాయించిన ప్రదేశాలు కానీ పంపిణీ చేసిన చెత్తబుట్టలో కానీ తడి పొడి చెత్తను వేరు చేసి ఉంచాలని కోరారు. అలా ఉంచిన చెత్తను పంచాయతీ కార్మికులు సేకరించి సంపద కేంద్రానికి తరలిస్తారని ప్రజలకు తెలియజేశారు.

## తిమ్మరాజుపేటలో ఉచిత పశువైద్య శిబిరం

అనకాపల్లి, జనవరి 29, ప్రభాతవార్త



తిమ్మరాజుపేట గ్రామంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్, మిల్క్ సొసైటీ ప్రెసిడెంట్ శరగడం జగన్నాధరావు, బీవీ కృష్ణారావు, ఉప సర్పంచ్ జగన్, టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ బీవీ రమణ, ఎస్ రాము, జనసేన పార్టీ ప్రెసిడెంట్ భాస్కర్, డా.పద్మజ, నాగులాపల్లి హాస్పిటల్ వెటర్నరీ డా.కోదండ రావు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల గౌరవం పెంచుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అనకాపల్లి, జనవరి 29, ప్రభాతవార్త



ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆత్మార్పణ దినోత్సవం జనవరి 31న మొట్ట మొదటిసారిగా ఆర్యవైశ్యుల మనో భావాలకు అనుగుణంగా పెనుగొండ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పట్టు వస్త్రాలు సమర్పించ డానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు విచ్చేయడం ఆర్యవైశ్యులు ఆనందోత్సవాల్లో ఉన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి సూరే సతీష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ఆర్యవైశ్యులు కోల్పోయిన గౌరవాన్ని కూటమి ప్రభుత్వం పెంచుతుందని, గత వైసిపి పాలనలో ఆర్యవైశ్యులను వేధించిందని, వ్యాపారవేత్తలకు ఇబ్బందులు కలుగుచేసారని, ప్రకాశం జిల్లాలో ఆనాటి వైసిపి నాయకుడిగా ఉన్న గుప్తాను బాలిరెడ్డి శ్రీనివాసు ప్రశ్నించారని, ఒక లాడ్జిలో గుప్తాను పెట్టి హత్యాయత్నం చేశారని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు దూండి రాకేష్ పై అక్రమ కేసులు బనాయించారని, ఆర్యవైశ్య పదం వినబడితే చాలు జగన్ చిరాకు పడే వారిని, ఆర్యవైశ్య సంఘాలను వేధించే వారిని, వైసిపి హయాంలో ఆలయాలను ఆలయ సిబ్బందిని ఇబ్బంది పెట్టారని, ఆర్యవైశ్యుల వ్యాపారాలను దెబ్బతీశారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకుంటున్నారని, ప్రభుత్వం కూడా భరోసాగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుండా సాయి, ఆర్యవైశ్య సంఘ నాయకులు ఏలమర్తి లక్ష్మణరావు, బొగ్గారపు సర్వారావు తదితరులు పాల్గొన్నారు.

## అవంతి కళాశాలలో జనవరి 31, ఫిబ్రవరి1లో సాంకేతిక సమావేశం

మాకవరపాలెం, జనవరి 29, ప్రభాతవార్త

మాకవరపాలెం మండలం అవంతి ఇంజనీరింగ్ కళా శాలలో సెనర్జీ 2025 జాతీయస్థాయిలో జరుగునున్నట్లు అవంతి ప్రిన్సిపాల్ సి.మోహన్ రావు తెలిపారు. ఈ మేరకు ప్రిన్సిపల్ మాట్లాడుతూ జనవరి 31 ఫిబ్రవరి 1 తేదీలో అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్యంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ఎన్ఐటి(రాయపూర్) డైరెక్టర్,ఎస్ వి,రమణారావు ప్రత్యేక అతిథులగా మరికొంతమంది పాల్గొంటారు. సాంకేతి సమావేశ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా 10,000 ద్వితీయ బహుమతిగా 5000 అందజేయడం జరుగుతుందన్నారు. సాంకతిక విజ్ఞానంలో అవగాహన పెంపొందుకునేందుకు సమావేశం ఎంతో బాధ పడుతుందని మోహన్ రావు తెలిపారు.

## రసభాసగా నర్సీపట్నం మున్సిపాలిటీ బడ్జెట్, సాధారణ సమావేశం

నర్సీపట్నం, జనవరి 29,ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ 2025-26 సంవత్సర బడ్జెట్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న 26వ వార్డు కౌన్సిలర్, చింతకాయల పద్మావతి మాట్లాడుతూ నాలుగు నెలల కాలంలో వీఎంఆర్డిఏ నుంచి రూ.4.11 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.7.50 కోట్ల నిధులు మంజరయ్యాయన్నారు. వీటిని తెచ్చిన ఘనత స్పీకర్ గౌరవ అయ్యన్నపాత్రుడు దేనని స్పష్టం చేశారు. ఈ నిధుల ద్వారా 43 అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచినట్టు ఆమె పేర్కొన్నారు. స్మశానవాటిక రోడ్డు పనులు, కాలువల నిర్మాణానికి రూ.1.20 కోట్లు కేటాయించారన్నారు. గతంలో ఖర్చు చేయకుండా మిగిలిన నిధులను తిరిగి అభివృద్ధి పనులకు వినియోగించామని పద్మావతి తెలియ జేశారు.దీంతో పాటు పారిశుధ్య సమస్యలకు సంబంధించి కంపోస్ట్ యార్డులో పేరుకుపోయిన చెత్తను తొలగించి, వైజాగ్ జిందాల్ ప్లాంట్కు తరలించే కార్యక్రమం చేపట్టామన్నారు. అదనంగా, పెద్ద కాం పాక్టర్ కొనుగోలుకు నిర్ణయించినట్టు పేర్కొన్నారు. రెండు ట్రాక్టర్లు కొత్తగా కొనుగోలు చేసి మున్సి పాలిటీలపై అదనపు భారాన్ని తగ్గించినట్లు ఆమె వెల్లడించారు. గత ప్రభుత్వ హాయాంలో వీధి దీపాల పూర్తి స్థాయిలో లేక మున్సిపల్ వాసులు నానా ఇబ్బందులు పడ్డారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక మొత్తం మున్సిపాలిటీలో దాదాపుగా రెండువేల వీధి దీపాలను పూర్తిస్థాయిలో అమర్చినట్టు చెప్పారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల నాణ్యతపై కౌన్సిలర్లు దృష్టి సారిం చాలని, నాణ్యతా లోపం ఉన్నట్టయితే వాటిని గుర్తించి, సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకునే విధం గా అధికారులకు సిఫారసు చేయాలని కౌన్సిలర్ పద్మావతి సూచించారు. చుట్టుపక్కల ఎక్కడా లేని విధంగా నర్సీపట్నం మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్దిని గుర్తించాలన్నారు. గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాయకత్వంలో పనుల వేగం పుంజుకుందని సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు స్పష్టం చేశారు. వైసీపీ కౌన్సిలర్ కోనేటి రామకృష్ణ మాట్లాడుతూ, మున్సిపాలిటీలోని 20వ వార్డు ఎస్టీ వార్డు కావడంతోనే నిధులు కేటాయించలేదా? అని ప్రశ్నించారు.దీనిపై 25వ వార్డు కౌన్సిలర్ చింత కాయల రాజేష్ స్పందిస్తూ, "కౌన్సిల్ సమావేశానికి రావడానికి ముందు మీకు అందించిన ఎజెండా చదువుకోవా లని సూచించారు. 20వ వార్డు ఎస్టీ వార్డుకు ఐదు నెలల కాలంలో రూ. 25 లక్షల మున్సి పాలిటీ నిధులు కేటాయించామన్నారు. ఎజెండాలో సీరియల్ నంబర్ 12లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు కేటా యించిన నిధులను పరిశీలించాలన్నారు. దాదాపుగా ఐదు నెలల కాలంలో రూ. 25 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేస్తే నిధులు కేటాయించడం లేదని మీరు ఎలా చెబుతారని అని ప్రశ్నించారు. దీంతో పాటు గత ఐదు నెలల కాలంలో నర్సీపట్నం మున్సిపాలిటీకి నిధులు స్పీకర్ గౌరవ అయ్యన్నపాత్రుడు చొరవతో రూ.11.60 కోట్ల మంజూరు చేశారన్నారు. ఈ నిధులను 28 వార్డులకు సమానంగా, పార్టీలకు అతీతంగా కేటాయించినట్టు ఆయన పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల టీడీపీ హయాంలో 25, 26తో పాటు మిగిలిన టీడీపీ సభ్యులు ఎన్నికైన వార్డులకు నిధులు కేటాయించకుండా, పక్కదారి పట్టించారని ఆరోపించారు. 24 వార్డు కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు మాట్లాడుతూ నర్సీపట్నం నుండి కృష్ణదేవిపేట వెళ్లే ప్రధాన రహదారి శివపురం వద్ద గత వైసిపి ప్రభుత్వంలో కల్వర్టుకు గుంత పడితే, దానికి తూతూ మంత్రంగా మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఇలా చేయడం వల్ల వర్షాలు వచ్చినప్పుడు పెద్ద చెరువులోకి వెళ్లాల్సిన నీరు సాగు భూములతో పాటు రోడ్డుపైకి చేరడం తో వాహనదారులు, పట్టణవాసులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత నూతన కల్వర్టు నిర్మాణానికి రూ. 50 లక్షలు కేటాయించడంతో యుద్ధ ప్రాతిపది కన ఈ పనులు పూర్తి చేసేందుకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు చర్యలు తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మున్సిపాలిటీలో వాహనాల మరమ్మతులకు ఏ కంపెనీ కొటేషన్స్ లేకుండా, అంచనా పేరుతో లక్షల రూపాయలు వైసిపి నాయకులు దోచుకున్నారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వంలో కొటేషన్లు సైతం ఎజెండాలో ఉంచి, బిల్లులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హాయాంలో 24 వార్డుకు రోడ్లు, డ్రైనేజీలు వంటి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఐదు నెలల కాలంలోనే సిసి రోడ్లు, డ్రైనేజీలకు రూ.30 లక్షలు కేటాయించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాలా తీయడానికి గల కారణం గత ప్రభుత్వం చేసిన అప్పులే.... ప్రగడ

ఎలమంచిలి, జనవరి 29, ప్రభాతవార్త



రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో 10 లక్షల కోట్ల రూపాయలు అప్పును గత ప్రభుత్వం తీసుకుందని, ఏడాదికి 71 వేల కోట్ల రూపాయలు అసలు చెల్లింపులు భారం లక్ష 40 వేల కోట్ల వడ్డీ చెల్లింపులు భారం కారణంగా ఆర్థిక వ్యవస్థ దివాలా తీసింది అని, గడిచిన ఏడు నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ బకాయిలను 22 వేల కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వం చెల్లించిందని, ఏడాదికి 71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాలని, ఇది కూటమి ప్రభుత్వానికి గుద్దిబండ లా మారిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు, ధాన్యం బకాయిలు, ఉద్యోగుల బకాయిలు, ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు, గృహ నిర్మాణం బకా యిలు, ఉపాధిహామీ బకాయిలు ఇలా మొత్తం లక్ష40,000 కోట్లు రూపాయలు ఉన్నాయని, ఇంత మొత్తంలో ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదని, తెచ్చిన అప్పులు ప్రభుత్వం ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు,ఖర్చు చేసి తినేసారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి విలాసాలకు, జల్సాలకు ప్రభుత్వ దుబారాగా 19,871 కోట్లు రూపాయలు దుబారాగా ఖర్చు చేసిందని, సెంటు పట్టాల పేరుతో భారీ దోపిడీ జరిగిందని, రేషన్ బియ్యం లోనే దోపిడీ జరిగిందని, సచివాలయం రంగులు వేసేందుకు తొలగించేందుకు, సర్వే రాళ్ల మీద జగన్ ఫోటోలు పెట్టి ఖర్చు చేసేందుకు, ఋషికొండ పై విలాసవంతమైన భవన నిర్మాణాలకు, ప్రకటనల పేరుతో తన సొంత పత్రిక దోచి పెట్టారని, తాడేపల్లి ప్యాలెస్కు మరింత ఎక్కువ ఖర్చు పెట్టారని, జగన్మోహన్ రెడ్డి కుటుం బం, అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎనిమిది లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని, భూ కేటాయిం పులు, గనులు తవ్వకాలు, సోలార్ అనుమతులు.. ఇలా ప్రతి దాంట్లో అశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్ల సంపాదించారని, ఆంధ్రప్రదేశ్కు గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టారని, టిడిఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోలు, రేషన్ బియ్యంలో చేతివాటం చూపారని, చివరకు చిన్నారు లకు పోషణ కింద పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వాటిలో కూడా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని అన్నారు.

## గిరి గ్రామంలో వైద్య శిబిరం- పశుసంవర్ధక శాఖవైద్యాధికారి రాజశ్రీ

డుంబ్రిగుడ రూరల్, జనవరి 29, ప్రభాతవార్త



నులిపురుగుల నివారణకు డి వార్మింగ్ తప్పకుండా పశువులకు వేయించాలని పశు సంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం గసభ పంచాయతీ గ్రామాల్లో వైద్య అధికారి రాజశ్రీ ఆధ్వర్యంలో సర్పంచ్ సునిత చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. ఈనెల 21 నుంచి 31వ తేదీ వరకు మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీ కేంద్రంలో పశువారికి శిబిరాలు నిర్వహించి నులి పురుగు నివారణ మందులను ప్రతి రైతు వారి వారి మేక, గొర్రె, పశువులకు వేయించుకునేలా సిబ్బంది అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాంగి సురేష్, సిపిం నాయకుడు సత్యనారాయణ, పశువైద్య సిబ్బంది, దివ్య, సంజీవ్, మనోజ్, అప్పారావు, అనంతరావు, లోకేష్, ప్రకాష్, అనంతరావు, రత్నం, రమేష్,రాజు జయరాజు,జానకి,ప్రకార్,తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఏఎస్ఆర్ జిల్లా కార్యదర్శిగా బొంతు చక్రి

దేవీపట్నం, జనవరి 29, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూరు పేట గ్రామంనకు చెందిన మండల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ బొంతు చక్రిని సమాచార హక్కు సాదన చట్టం కమిటీ ఏ ఎస్ ఆర్ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. కార్యదర్శిగా నియమించడంతో ఇందుకూరుపేట సర్పంచ్ కారం కృష్ణ బాబు,,ఆదివాసి రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మండల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యలగడ నాగేశ్వరరావు, బిజెపి మండలాధ్యక్షుడు కారం రామన్న దొర తోటి పాత్రికేయ మిత్రులు, పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు పలు సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి బొంతు చక్రి మాట్లాడుతూ అవినీతి అక్రమాలను వెలికి తీసి న్యాయస్థానం ద్వారా పరిష్కరించడం, నిరుపేద సామాన్యులకు న్యాయ సలహాలు అందివ్వడం ప్రజల సమస్యల ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అన్ని విభాగాల్లో ఆర్.టి.ఐ చట్టం అమలు జరిగే వరకు చర్యలకు కృషి చేయడం సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడం విద్యా వైద్యంలో ఉన్న లోపాలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం మానవ హక్కుల ఉల్లంఘనకు నిరోధించడం ప్రభుత్వ ఆస్తులు కాపాడటం ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడటం ప్రభుత్వ కార్యాలయాలులో అవినీతి అ అసమర్థ అధికారులను ఆధారాలతో నిరూపించి సమాజంలో దోషులుగా నిలబెట్టడం అవినీతి అక్రమాలపై రాజీలేని పోరాటం లీగల్ ప్రొసీజర్‌తో పనిచేయడం ప్రతి గ్రామంలో రెవెన్యూ, అటవీ, చెరువుశిఖాలు, బంచరాయి బంజరు, పోరంబోకు, గ్రామకంఠం భూములు లెక్క తేల్చడానికి కృషి చేయడం,భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవడం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ వినతులు విజ్ఞప్తులు స్వీకరించడం వాటిలో ఉన్నత అధికారులకు ఇవ్వడం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంస్థ కృషి చేస్తుంది రాజకీయ పార్టీలతో ఎలాంటి సంబంధం లేకుండా మానవ సంబంధాలు మానవ హక్కులు మెరుగుపరచడం మానవత్వాన్ని ఉంచడం ఏ జెండాతో ముందుకు పోవడం సంస్థ ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ చంటి ముదిరాజ్, ఇతర కార్యవర్గ సభ్యులకు ధన్యవాదములు తెలియజేశారు.

## మిజిల్స్ వ్యాధి బాధితులందరికి పూర్తి స్థాయి వైద్యం అందిస్తాం

### రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,జనవరి29,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు ప్రభుత్వ జిజిహెచ్‌లో పెదబయలు మండలం గిన్నెల కోట పంచాయతీకి చెందిన కందులు పెదపాడు పుట్టకోట మెత్తగూడ గొట్చంగి గ్రామాలకు చెందిన గిరిజనులు పలువురు మిజిల్స్ వ్యాధితో బాధపడుతున్న వారిని మాజీ మంత్రి,టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రతి పేషెంట్ దగ్గరకి వెళ్లి ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందనీ పూర్తి స్థాయిలో వైద్యం అందిస్తామన్నారు. ఈ వ్యాధి ఎలా వచ్చింది?అనే దానిపై డబ్లుహెచ్ఓతో పరిశోధన చేస్తున్నాం అని ప్రతీ ఒక్కరూ ధైర్యంగా ఉండాలని మిజిల్స్ వ్యాధితో బాధపడుతున్న వారిని ధైర్యం చెప్పారు. మిజిల్స్ వ్యాధితో బాధపడుతున్న వారిని పరామర్శిస్తున్న సందర్భంలో పాడేరు శ్రీ కృష్ణా పురం స్కూల్లో చదువుతున్న కీముడు అంకితకు లక్షణాలు ఉన్నాయి అని వెంటనే శ్రీ కృష్ణాపురం స్కూల్లో వైద్య సిబ్బంది వెళ్ళాలని డిఎమ్ అండ్ హెచ్ఒకు చైర్మన్ ఆదేశించారు అలాగే గిన్నెలకోట పంచాయతీ నుండి వైద్యం పొందు తున్న వారికి పూర్తి స్థాయి వైద్యం అందించి ఎప్పటికీ అప్పుడు పర్యవేక్షించి ఆసుపత్రి సూపరిడెండెంట్ డా.విశ్వ మిత్రకు ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో సమావేశమై ఆసుపత్రి లో ఉన్న సమస్యలను అడిగి: తెలుసుకుంటూ అంబులెన్స్ ల అవసరం ఉందని అలాగే సిబ్బంది కొరత ఉందని వైద్య సిబ్బంది కోరగా చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ సానుకూలం గా స్పందించి ప్రభుత్వం దృష్టి కి తీసుకు వెళ్లి పరిష్కరిస్తానని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ డా.విశ్వ మిత్ర, డాక్టర్ తమర్బ నర్సింగరావు ,డాక్టర్ రవి కిరణ్, మాజీ జడ్పీటీసీ సుబ్బారావు ,దారేల సర్పంచ్ పాండు రంగ స్వామి, స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి తిరుపతిరావు, గిన్నెలకోట ఎంపీటీసీ రాధ, కొండబాబు, అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి ఆనందరావు, పెదబయలు మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మురళి, అచ్చి బాబు ,ఎస్టీ సెల్ కార్యదర్శి శంకర్, బీజేపీ నాయకులు గంగరాజు ,జగదీష్, టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణుల వసతి గృహాల నిర్మాణాలకు

## 14 కోట్ల జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు విడుదల

చింతపల్లి, జనవరి 29, ప్రభాతవార్త



సబ్ డివిజన్ పరిధిలో నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణుల వసతి గృహాలు(బర్త్ వెయిటింగ్ హాల్) నిర్మాణాలకు 14 కోట్ల జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం)ని ధులను ప్రభుత్వం విడుదల చేసిందని గిరిజన సంక్షేమ శాఖ డి.ఈ.ఈ. జి.రఘునాథ రావు నాయుడు అన్నారు. మంగళవారం సబ్ డివిజన్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రసవానికి ముందుగా గర్భిణులు వైద్యుల పర్యవేక్షణలో ఐద చేసేందుకు అనువుగా వసతిగృహాలను నిర్మించడం జరుగుతుందన్నారు. గూడెం కొత్త వీధి మండలంలో నీరేడు ,పెదవలస, జర్రెల, చింతపల్లి మండలంలో లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గర్భిణుల వసతి గృహాలు మంజూరు అయ్యాయన్నారు. ఒక్కొక్క గర్భిణుల వసతి గృహం నిర్మాణానికి రూ. 35 లక్షల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. జలవం పెదవలసలో వసతిగృహం నిర్మాణాలకు పనులు ప్రారంభించామన్నారు. నీరేడులో స్థలం కేటాయించకపోవడం వల్ల పనులు ప్రారంభం కాలేదని అన్నారు. జెర్రెలలో నిర్మాణాలు టెండర్ ప్రక్రియ పూర్తికాలేదన్నారు. గర్భిణుల వసతి గృహాలను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే లంబసింగి గిరిజన సంక్షేమ శాఖ సమగ్ర భవనాల పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు యాదకిషోర్, శ్రీదేవి పాల్గొన్నారు.

## మార్చి ఒకటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు: జేసి డా.అభిషేక్ గౌడ

పాడేరు,జనవరి29, ప్రభాతవార్త



మార్చి ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగనున్నందున పరీక్షా కేంద్రాల వద్ద కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని, పరీక్షల అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ డా.ఎం.జె అభిషేక్‌గౌడ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై జరిగిన సమీక్షా సమావేశం లో జేసి మాట్లాడుతూ ముందుగా ఫిబ్రవరి ఐదవ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2నుండి 5వరకు జిల్లా వ్యాప్తంగా 60 కళాశాలలలో జరుగుతాయన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు 26 కేంద్రాలలో జరుగుతాయని వివరించారు. పబ్లిక్ పరీక్షలు 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఎంపిక చేసిన 26 కేంద్రాలలో నిర్వహిస్తామన్నారు. అందులో పాడేరు డివిజన్‌లో 16 కేంద్రాలు, రంపచోడవరం డివిజన్‌లో ఏడు కేంద్రాలు, చింతూరు డివిజన్‌లో మూడు కేంద్రాలు గుర్తించడం జరిగిందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రం చుట్టుపక్కల జిరాక్స్ షాపులు మూసివేయించాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో తాగు నీరు ఏర్పాటు చేయాలని, ఒక ఎఎన్ఎంను కేటాయించి హెల్త్ కిట్ సిద్ధంగా ఉంచాలని, కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని జేసి సంబంధిత అధికారులను ఆదేశించారు. పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేయాలని, ఆన్సర్ షీట్లను రిసెప్షన్ కేంద్రం నుండి పోస్ట్ ఆఫీస్ వరకు పోలీసు వారి సహకారం తో జాగ్రత్తగా తరలించాలని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు వెంటనే స్పీడ్ పోస్ట్ ద్వారా పంపాలని ఆదేశించారు.రంపచోడవరం, చింతూరులకు సంబంధించి రాజమండ్రి ఇంటర్మీడియట్ ప్రాంతీయ కార్యాలయంలోను, పాడేరు డివిజన్ కు సంబంధించి అనకాపల్లి జూనియర్ కళాశాలలోను డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డివిఇఓ కె.అప్పల రామ్, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఎల్ రజని, డిఇఓ పి. బ్రహ్మాజీ రావు, ఎపిసి స్వామి నాయుడు, డిఎంహెచ్ఓ డా.జమాల్ బాషా, డిపిఆర్ఓ పి. గోవింద రాజులు, ఐసిడిఎస్, పోస్టల్, ఆర్టీసి శాఖల ప్రతినిధులు, పాల్గొన్నారు.

## బ్లడ్ క్యాన్సర్ బాలుడికి అయ్యప్ప స్వామి సేవా సంఘం దాతల సాయం..!

కొయ్యూరు, జనవరి 29 ప్రభాతవార్త



'ఈ బాలుడిని ఆదుకోండి' అంటూ వార్త దినపత్రికలో ప్రచురించబడిన బ్యానర్ కథనానికి అనేకమంది దాతలు స్పందిస్తున్నారు. బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన గోకిరి శ్యాంప్రకాష్‌కు దాతలు ఎవరికి తోచిన సాయం వారు అందిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని కొయ్యూరులో నూతనంగా ఆవిర్భవించిన అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు తమవంతుగా బుధవారం బాధిత బాలుడికి రూ. 5వేలు సాయం అందించారు. సంఘఅధ్యక్షులు ధనకొండ సాయి శర్మ (శివాలయం పంతులు) అలాగే సంఘసభ్యులు మాట్లాడుతూ 'మనం ఉన్నంత వరకు చేతనైనంత సాయం చేద్దాం' అనే నినాదంతో సంఘం స్థాపించినట్టు తెలిపారు. సంఘముఖ్య లక్ష్యం కొయ్యూరు గ్రామంలో మల్లెపూల చదును అనే ప్రాంతంలో అయ్యప్పస్వామి ఆలయం నిర్మాణం చేపట్టడమేనన్నారు. కొయ్యూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తమ కోరికని, అదేవిధంగా ఆరోగ్యపరంగా సమస్య ఉన్నవారికి సహాయం చేయడానికి, సంఘాన్ని బలోపేతం చేయడానికి ఫిబ్రవరి 8 నుంచి సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు వివరించారు. సభ్యత్వ నమోదుచేసి సంఘాన్ని బలోపేతం చేసి ప్రతి ఒక్కరికే సేవ చేయాలన్న ఉద్దేశంతోనే ఈ సేవా సంఘాన్ని ప్రారంభించినట్టు సభ్యులు కరాచీ రాజేష్, గంగిశెట్టి రామకృష్ణ, బత్తిన వినయ్, గాలి రాజశేఖర్, ధనుకొండ పద్మ, గగనం నానాజీ, తెలిపారు. వివరాలకు 9490430354, 9492414761 సెల్ నంబర్లను సంప్రదించవచ్చునన్నారు.

## 31న జి.మాడుగుల, హుకుంపేట మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు, జనవరి 29, ప్రభాతవార్త

ఈ నెల 31 వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు సబ్ స్టేషన్ పరిధిలోని ఫీడర్ మరమ్మతులు నిమిత్తం పలు మండలాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవిఎన్ ఎం అప్పారావు బుదవారం పేర్కొన్నారు. జి.మాడుగుల సబ్ స్టేషన్‌లో 11కేవీ సొలభం ఫీడర్ మరమత్తులు నిమిత్తం సొలభం, గడతూరు, వంతల, పెదలొచలి గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంతుందని అయన తెలిపారు. హుకుంపేట సబ్ స్టేషన్‌లో 11కేవీ మట్టం ఫీడర్ మరమత్తులు నిమిత్తం శోభకోట, మట్టం, గంపరాయి, కోడాపల్లి కిమిడిపల్లి గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించి సహకరించ వలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవిఎన్ ఎం అప్పారావు కోరారు.

## ఫిబ్రవరి 27న ఉపాధ్యాయుల, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు : కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు,జనవరి29, ప్రభాతవార్త

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయుల నియోజకవర్గం సభ్యుల కాలపరిమితి, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గం సభ్యుల కాలపరిమితి మార్చి 29తో ముగియనున్న నేపధ్యంలో ఆయా నియోజక వర్గాల సభ్యుల ఎన్నికలను ఎన్నికల కమిషన్ ప్రకటించిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ రెండు నియోజక వర్గాలకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని, 10వ తేదీ వరకు నామ పత్రాలు సమర్పించావచ్చని తెలిపారు. 11న నామ పత్రాల పరిశీలన ఉంటుందని, 13వ తేదీ లోగా నామినేషన్లు ఉపసంహరించు కోవచ్చని తెలిపారు. 27వ తేదీన ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని, మార్చి మూడున కౌంటింగ్ ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియామావళి తక్షణమే ఈ రోజు నుండి అమలులోకి వస్తుందని కలెక్టర్ స్పష్టం చేసారు.

## పోలవరం ప్రాజక్ట్ నిర్మాణం వల్ల నిర్వాసితులకు తీరని అన్యాయం..

చింతూరు,జనవరి 29, ప్రభాతవార్త



ఏపి రాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల మన్యంలోని ఆదివాసీ గిరిజనులకు తీరని అన్యాయం జరుగు తుందని, సిపిఎం మాజీ కేంద్ర కమిటి సభ్యు లు, మాజీ ఎంపి పి.మధు ఆరోపించారు. బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా. కూనవరం మండలం, బొజ్జరాయిగూడెం గ్రామంలో సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యాదర్శి బొప్పిన.కిరణ్ అధ్యక్షతన పోలవరం నిర్వాసితుల పతాక యాత్ర సభ జరిగింది. సభకు మధు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారదేశంతో పాటు చైనా, జపాన్, ఆస్ట్రేలియా తదితర అనేక దేశాల్లో పోలవరం ప్రాజక్ట్ తరహాలో భారీ జల విద్యుత్ ప్రాజెక్టులు నిర్మించారన్నారు. అయితే పోలవరం ప్రాజెక్ట్ తరహాలో ఒకే సామాజిక వర్గం (గిరిజనులు) లక్షకు పై చిలుకు జనాభా నిర్వాసితులు అయినది మరెక్కడా లేదని మధు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద నరేంద్ర మోది నేతృత్వంలోని బిజెపి దళితులు, గిరిజనులకు ఉన్న రిజర్వేషన్లను తొలగించే కుట్ర చేస్తుందని ఆరోపించారు. అందులో భాగమే లేటర్ ఎంట్రి అని ఆయన అన్నారు. లేటర్ ఎంట్రి అనే ఒక కొత్త చట్టాన్ని తీసుకొని వచ్చి, విద్యా, ఉద్యోగం, ఉపాధి అన్నింట్లోనూ రిజర్వేషన్లు లేకుండా చేయబోతుందన్నారు. ఇదే జరిగితే అణగారిన వర్గాలు మరింత అణిచివేతకు గురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు దడాల సుబ్బారావు మాట్లాడారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడేది ఒక్క ఎర్ర జండా మాత్రమేనన్నారు. హిందుత్వం,హిందూ దేవుళ్ళ పేరుతో, గిరిజనుల సంస్కృతిని, సాంప్రదాయాలను కనుమరుగు చేసే యోచనలో బిజెపి నిమగ్నమైందన్నారు. ఈ విషయంలో గిరిజనులు మేల్కొకుంటే, రాను రాను గిరిజన జాతి సంస్కృతి, సాంప్రదాయాలు కనుమరుగయ్యే ప్రమాదం లేకపోలేదన్నారు. వి.ఆర్.పురం ఎంపిపి కారం. లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు, మర్లపాటి నాగేశ్వరరావు, సున్నం రాజులు పల్లపు వెంకట్, మేకల నాగేశ్వరరావు, సీసం సురేష్, పులి సంతోష్ కుమార్, మడకం నాగమణి, కొమరం పెంటయ్య, బాబు బొర్రయ్య, తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, పోలవరం నిర్వాసితులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సభాపతి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..

చింతపల్లి, జనవరి 29, ప్రభాతవార్త



విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొ రేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాటాడుతూ 1/70 యాక్ట్ సడలించాలని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపిపి కొరాబు అనూష దేవి వైస్ ఎంపిపిలు సాగిన వెంగళరావు గోపినాథ్ శారద అన్నారు అత్యున్నత స్థాయి సభాపతి పదవిలో ఉండి గిరిజనుల మనోభావాలు దెబ్బతినే విధంగా 1/70 యాక్ట్ సడలిస్తే ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారని చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. టూరిజం ముసుగులో 1/70 యాక్ట్ సడలిస్తే గినజన ప్రాంతంలో తిష్టవేసి గిరిజన భూములు కాజేయలనీ ఎత్తుగడగా ఉందనీ ఎద్దేవా చేశారు. ఇప్పటికే టూరిజం ప్రాంతాల్లో 1/70 యాక్ట్‌ను తుంగ లో తొక్కి మైదాన ప్రాంతా వాసులు భూములు కాజేసి రిసార్ట్స్ కట్టి నిరాటంకంగా వ్యాపారాలు కొనసాగిస్తూ ఉన్నారన్నారు.కర్ణుడికీ కవచకుండాలు ఎంత ముఖ్యమో గిరిజనులకు 1/70 యాక్ట్ అంతే ముఖ్యం అన్నారు. ఆరోజు మాయోపాయలతో కవచ కుండాలు కాజేసి కర్ణున్ని హతమార్చారు.ఈరోజు గిరిజనులకు కవచ కుండాలు లాంటి 1/70 యాక్ట్ ను నిర్వీర్యం చేసి గిరిజన ప్రాంతాల్లో తిష్ట వేయాలనే దుర్మార్గపు ఆలోచనలతో చేసే వ్యాఖ్యలు అన్నారు. గిరిజన చట్టాలు హక్కులను నిర్వీర్యం చేయాలని ఎంతటి వారు ప్రయత్నించినా ప్రతిఘటిస్థామన్నారు. గిరిజన ప్రాంతంలో ఉన్న విలువైన ఖనిజ సంపదను దోచుకోవడానికి ఇది ఒక ఎత్తుగడగా భావిస్తున్నామని అన్నారు.ఈరోజు టూరిజం డెవలప్మెం ట్ కార్పొరేషన్ ఎంత మంది గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిందని ఒక ప్రకటనలో ప్రశ్నించారు. గిరిజన ప్రాంతంలో ఏన్ని చట్టాలున్నా అక్రమార్కులు ఆ చట్టాలను చుట్టాలుగా చేసుకుని విలాసవంతమైన భవంతులు నిర్మించుకొని విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. చట్టాలు కాపాడవలసిన అధికారులు ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తున్నారు. చేతనైతే గిరిజన చట్టాలు నిర్వీర్యం కాకుండా చూడాలని కోరుతున్నా మనీ అంతేగానీ ఉన్న చట్టాలను నిర్వీర్యం చేసి పబ్బం గడుపుకోవాలనీ చూస్తే గిరిజన సమాజం చూస్తూ ఊరుకోదు అని, ప్రతిఘటిస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు.

## ముమ్మరంగా పశువైద్య ఆరోగ్య శిబిరాలు..!

కొయ్యూరు, జనవరి 29, ప్రభాతవార్త



మండలంలోని రెండు వేర్వేరు వేరు పంచాయతీల్లోని నాలుగు గ్రామాలలో బుధవారం పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసారు. ఎం.మాకవరం, పనసలపాడు గ్రామా లలో కొయ్యూరు పశువైద్యాధికారి డా. కె.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలోనూ, కొండ గోకిరి, కినపర్తి గ్రామాలలో డౌనూరు పశువైద్యాధికారి డా.ఆర్జే దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మాలలో మొత్తం 76 అనారోగ్య పశువులకు వైద్యం అందించారు. 130 పెద్ద పశువులకు, 64 పెయ్యలకు, 189 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ, గొర్రెలకు కోళ్లకు రోగ నిరోధక టీకాలు వేశారు. డా. కె.రాజేష్ కుమార్ మాట్లాడుతూ- కోళ్లు, జీవాలలో ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని లేదంటే మందలో ఒకటి జబ్బు పడినా, మంద మొత్తం వ్యాపించి రైతుకు భారీగా ఆర్థిక నష్టం కలిగిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డి.శ్రీనివాస్, సిబ్బంది గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## గిరిజన చట్టాలపై అయ్యన్న వ్యాఖ్యలు బాధాకరం : వైస్ సర్పంచ్ రాంబాబు

గూడెంకొత్తవీధి, జనవరి 29, ప్రభాతవార్త



గిరిజనులకు గుండె కాయ లాంటి 1/70 చట్టాన్ని సడలించాలని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సభాధ్యక్షులు చింతకాయల అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలు ఆదివాసి బిడ్డలకు తీవ్ర మనోవేదనకు గురి చేసిందని జీకేవీధి ఉప సర్పంచ్ కొర్ర రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. టూరిజం అభివృద్ధి నెపంతో ఆదివాసి గిరిజన బిడ్డల హక్కులను కాలరాసే ప్రయత్నం సరి కాదన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో గిరిజనుల హక్కుల పరిరక్షణకు తాము సిద్ధంగా ఉన్నామని రాష్ట్రంలో పరిస్థితులను చక్కబెట్టాల్సిన నాయకులు ప్రాంతీయ విభేదాల లక్ష్యంగా వ్యవహరించడం ఆదివాసి గిరిజనుల మనోభావాలు దెబ్బతీయడమేనన్నారు. అందరిని సమన్వయం చేయాల్సిన అధికార ప్రజాప్రతినిధులు ఒకరిని మభ్యపెట్టి మరొకరికి అన్యాయం చేయాలనుకోవడం ముమ్మాటికి ఆదివాసి గిరిజనులపై వివక్ష మాత్రమే అన్నారు. గిరిజనులకు ద్రోహం చేయదలిస్తే చూస్తూ ఊరుకోబమని సంక్షేమం అభివృద్ధి వైపు కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

## గిరిజన చట్టాలు ఉల్లంఘిస్తే ప్రజాగ్రహం తప్పదు..

పాడేరు,జనవరి29,ప్రభాతవార్త



విశాఖపట్నంలో నిర్వహించిన ప్రాంతీయ పెట్టుబడిదారులు సదస్సులో స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారనీ దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్టి సెల్ అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో 1/70 యాక్ట్ చట్టం సవరణతోనే గిరిజన ప్రాంతంలో పెట్టుబడులు వస్తాయని చులకనగా మాట్లాడటం సరికాదన్నారు. రాజ్యాంగం కల్పించిన ఉన్నత బాధ్యత గల పదవిలో ఉండి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం స్పీకర్ అయ్యన్నకు సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ గిరిజన హక్కులను,చట్టాలను కాలరాసే ప్రయత్నం చేస్తే ప్రజాగ్రహం తప్పదని ఆమె హెచ్చరించారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడే 1/70 యాక్ట్ సవరణ చేయాలని అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తి మాట్లాడడంపై గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. స్పీకర్ మాట్లాడిన వ్యాఖ్యలపై తక్షణమే క్షమాపణ చెప్పాలని. ఈ వ్యాఖ్యలపై కూటమి ప్రభుత్వం వివరణ ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రజా హక్కులపై చట్టాలపై అవగాహన లేని వాళ్ళు ఈరోజు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల కోసం చేసేదేమీ లేకపోవడంతో గిరిజన హక్కుల చట్టాలను సవరణ చేసేందుకు కుట్ర పన్నుతున్నారని భాగ్యలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నాలుగు మండలాల్లో రూ.7 కోట్లు స్త్రీ నిధి రుణాలు

రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త



నాలుగు మండలాల్లో మహిళా సంఘాలకు రూ.7 కోట్లు రుణాలు అందించే లక్ష్యంలో ఇప్పటికి రూ. 5.86 కోట్లు రుణాలను ఇవ్వడం జరిగిందని అడ్డ తీగల క్లస్టర్ స్రీ నిధి మేనేజర్ నానాజీ తెలిపారు. బుధవారం రాజవొమ్మంగి మండల సమాఖ్య కార్యాలయానికి వచ్చిన స్రీ నిధి మేనేజర్ నానాజీ ప్రభాత వార్తతో ప్రగతిపై వివరించారు. అడ్డతీగల మండలంలో 363 మందికి రూ 1.86 కోట్లు, గంగవరం మండలంలో 215 మందికి రూ.1.15 కోట్లు, రాజవొమ్మంగి మండలంలో 352 మందికి రూ.2.85 కోట్లు రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. వై.రామవరం మండలంలో రూ.12 లక్షలు మొండి బకాయిలు వలన అక్కడ రుణాలను ఇవ్వలేదని తెలిపారు. క్షేత్రస్థాయిలో వి.ఓ వారీగా రుణ పరిశీలన చేసి కొత్తగా రుణాలు పెంపుదల జరుగుతుందని అన్నారు. క్లస్టర్ స్రీ నిధి మేనేజర్ నానాజీ, సి.సి.లు. ఎం.సుధాకర్, సి. హెచ్.వి.వి. సత్యనారాయణ, వి. కల్యాణ చక్రవర్తి, ఎల్. లింగమ్మ, ఎల్. రామకృష్ణ, సిబ్బంది రాజశేఖర్, విజయ్‌రాజ్, వి.ఓ.ఏలు పాల్గొన్నారు.

## గిరిజన హక్కులు చట్టాలు ఉల్లంఘిస్తే ఖబడ్దార్..

పాడేరు,జనవరి29, ప్రభాతవార్త




నిన్న విశాఖపట్నంలో గిరిజన ప్రజలు హక్కులను ఉల్లంఘించి మాట్లాడిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలకు ఉన్నటువంటి జీవనాడి లాంటి జీవో 1/70 ఇది రాజ్యాంగం కల్పించిన చట్టం అలాంటి గిరిజన ప్రజలకు ఉన్నట్టువంటి జీవోనీ విశాఖపట్నంలో నిర్వహించిన సదస్సులో అరకు చలి ఉత్సవాలు పేరుతో శాసన సభ స్పీకర్‌గా ఉన్న అయ్యన్న పాత్రుడు 1/70 సడలించాలని చేసినా వ్యాఖ్యలపై పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు తీవ్రంగా ఖండించారు. గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే 1/70 సడలిలిస్తేనే చెందుతుందా? ప్రభుత్వం పెట్టుబడులతో అభివృద్ధి చెయ్యండన్నారు. గిరిజన ప్రజల చట్టాలు హక్కులు జోలికి వస్తె నాకున్న ఎమ్మెల్యే పదవికి పక్కన పెట్టి ఎంతటి ఉద్యమానికి కైన సిద్ధమేనని అయన స్పష్టం చేసారు. అయ్యన్న పాత్రుడు 1/70 సడలిస్తనంటే గిరిజన ప్రాంతంలో ఉన్న కూటమి నాయకులు ఏమాత్రం నోరు మేధపట్లేదు ఇదేనా మన గిరిజన ప్రాంత ప్రజలపై మీకున్న గౌరవం? రాష్ట్ర ప్రజలు అధికారం ఇచ్చింది అభివృద్ధి సంక్షేమం చెయ మని ఇచ్చారు, చేతనైతే మీరు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టండి అంతే కానీ గిరిజన ప్రాంతంలో ఉన్న చట్టాలపై భంగం కలిగించే విధంగా గురి పెడితే మాత్రం ఊరుకునిదే లేదని అయ్యన్నపై ఎమ్మెల్యే మండిపడ్డారు. క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు తీమోతి, సర్పంచ్ గబ్బడి చిట్టిబాబు, మాజీ సర్పంచ్ శరభ సూర్య నారాయణ, సీనియర్ నాయకులు పి.రాజేష్, భూర మహేష్, కూడ సుబ్రమణ్యం, మహిళా అధ్యక్షురాలు ఊర్వశీ రాణి పాల్గొన్నారు.

## 1/70చట్టాన్ని సవరించాలని స్పీకర్ చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించిన సి.పి.ఎం పార్టీ

పాడేరు, జనవరి29, ప్రభాతవార్త



అసెంబ్లి స్పీకర్ అయ్యన్న పాత్రుడు వాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని సి.పి ఎం పార్టీ అల్లూరి జిల్లా కమిటీ కార్యదర్శి పి.అప్పలనరస డిమాండ్ చేశారు. విశాఖపట్నం కేంద్రంగా నిర్వహించిన ప్రాంతీయ పెట్టుబడిదారుల సదస్సులో అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కమిటిగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం సవరణ ద్వారానే ఏజెన్సీ ప్రాంతాల్లో పెట్టుబడులు వస్తాయని, అవకాశాలు ఉంటాయని స్పీకర్ వాఖ్యలుచేశారనీ అయితే ఉన్నత పదవిలోను, రాజ్యాంగ పదవిలో ఉండి స్పీకర్ స్థాయిలో ఇటువంటి వాఖ్యలు చేయకూడదని రాజ్యాంగం పేర్కొందన్నారు. స్పీకర్ వాఖ్యలు ప్రభుత్వ వైఖరిని ప్రకటించినట్లు ఆదివాసీ సమాజం బావిస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతాఎన్ని అభివృద్ధి చేయడానికి ఒక టూరిజం పరిశ్రమ ద్వారానే సాధ్యమనే తప్పుడు అభిప్రాయంతో పాలకులు ఉన్నారన్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతలను కార్పొరేట్ కంపెనీలో అప్పగించి కుట్ర జరుగుతోందని సి.పి ఎం పార్టీ ఆరోపించింది. ఇప్పటికి గిరిజన ప్రాంతంలో 1/ 70 చట్టాన్ని పాలకులు నిర్వీర్యం చేశారనీ, చట్టాన్ని అమలు చేయవలసిన ప్రభుత్వాలే టూరిజం పేరుతో వందలాది ఎకరాల భూములను ఇప్పటికి ఆక్రమించారని, 1/70 చట్టాన్ని సవరించాలని వాఖ్యనించడం రాజ్యాంగ హక్కులను, ఆదివాసి చట్టాలను ధిక్కరించడం అవుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చిన్న తరహా పరిశ్రమలను ఐటిడిఏ ద్వారా ఏర్పాటు చేయవచ్చని సి.పి.ఎం పార్టీ అయన ఆన్నారు. గతంలో బాక్సైట్ తవ్వకాలకు అడ్డుగా ఉందని 1/70చట్టానికి సవరణలు చేయాలని నాటి టి.డి.పి ప్రభుత్వం గిరిజన సలహా మండలి(టి.ఏ.సి)లో తీర్మానం పెట్టిందని కేవలం సి.పి.ఎం పార్టీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య మాత్రమే దాని తీవ్రంగా వ్యతిరేకించారనీ అప్పలనరస గుర్తు చేశారు.

## ప్రభుత్వ పథకంలో ఇళ్ళు నిర్మాణ లక్ష్యం పూర్తి చేయాలి

రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త



ప్రభుత్వ పథకంలో ఇళ్ళు నిర్మాణ లక్ష్యం పూర్తి కావడానికి ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్స్, గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి లక్ష్యం పూర్తి చేయాలని రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సమా వేశం జరిగింది. ఎంపిడిఓ మాట్లాడుతూ ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ కూడా పూర్తి చేయాలన్నారు. ప్రతీ పాఠశాలకు వస్తున్న విద్యార్థులు వివరాలు, హాజరు శాతం అందించాలని తహసీల్దారు ఏ. సత్యనారాయణ, యం. ఇ. ఓ టి. సూరయ్యరెడ్డిసి ఆర్పీలు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు సూచించారు. ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు, తహసీల్దారు ఏ.సత్యనారాయణ, యం.ఇ.ఓటి. సూరయ్య రెడ్డి, హౌసింగ్ ఏ.ఇ వెంకట్రాజు, వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు, సిఆర్పీలు శ్రీనివాస్, మంగరాజు, విష్ణు వర్ధన్, సతీష్, ఆదినారాయణ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## మార్చి 3,4 తేదీల్లో గంగమ్మ తల్లి ఉత్సవాలు

ముంచంగిపుట్టు, జనవరి 29, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలంలో సుజన కోట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఉత్సవాల తేదీలను ఆలయ ఉత్సవ కమిటీ లు బుధవారం ఖరారు చేశారు. గ్రామంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్తుల సమక్షంలో తేదీలను ఖరారు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు సమరెడ్డి శంకర్రావు, సర్పంచ్ వెంగడ రమేష్ లు మాట్లాడుతూ మార్చి 3,4, తేదీల్లో గంగమ్మ తల్లి జాతర మహోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి వెంగడ. నాని బాబు, ఉపాధ్యక్షులు నీలకంతం, గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


రి.క.నెం.68/2025/ఎ

తహాశీల్దార్ వారి కార్యాలయము
గోపాలపట్నం

**పత్రికా ప్రకటన**

గోపాలపట్నం మండలం, మాధవధార గ్రామ కాపురస్తురాలు, శ్రీమతి శెట్టి సంధ్య తండ్రి శంకర్ డోగ్రా, ఇంటి నెం. 39-19-2/1/5, మాధవధార గ్రామం, గోపాలపట్నం మండలం, విశాఖపట్నం నందు ఈక్రింది పట్టికలో తెలిపిన స్థలమునకు నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వే నెం | విస్తీర్ణము |
|---|---|---|
| ఇంటి నెం. 39-19-2/1/5 మాధవధార గ్రామం | 32/1 Part | 23.68 చ.గజాలు (508.07 చ.గజాలు undivided) |

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" మంజూరు చేయుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన వెలువడిన 15 దినములలోగా శ్రీ జాయింటు కలెక్టర్ మరియు కాంపిటేంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి మరియు శ్రీ తహాశీల్దారు, గోపాలపట్నం వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహాశీల్దార్
గోపాలపట్నం మండలం, విశాఖపట్నం



కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్,
బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ [illegible]

... విస్తరణ నిమిత్తం నల్లసామి రామసామి పళనిసామి మరియు ఇతరులు gvmc కి ఇచ్చిన ఖాళీ స్థలం దాటి 20 అడుగుల వెడల్పు రోడ్డు; దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు; పడమర: పిళ్ల అచ్చన్న పాత్రుడు మరియు ఇతరులకు చెందిన స్థలము; ఉత్తరం: రోడ్డు విస్తరణ నిమిత్తం నల్లసామి రామసామి పళనిసామి మరియు ఇతరులు gvmc కి ఇచ్చిన ఖాళీ స్థలం దాటి 20 అడుగుల వెడల్పు రోడ్డు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.104 కు హద్దులు: తూర్పు: శూన్యాకాశము; దక్షిణం: శూన్యాకాశము; పడమర: వరండా నుండి కొంతమేరకు, ఫ్లాట్ నెం.103 విస్తీర్ణము; ఉత్తరం: శూన్యాకాశము. టైటిల్ హోల్డర్ యొక్క పేరు: గొలక లక్ష్మి.

తేది: 27-01-2025, ప్రదేశం: విశాఖపట్నం    సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్,
బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1. కేత లక్ష్మీ నారాయణ, తండ్రి: కె. నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం. 202, సక్షిత అపార్ట్‌మెంట్, దేశపాత్రునిపాలెం, పరవాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
2. కె యస్ వి లక్ష్మి, భర్త: కె. లక్ష్మీ నారాయణ, ఫ్లాట్ నెం. 202, సక్షిత అపార్ట్‌మెంట్, దేశపాత్రునిపాలెం, పరవాడ, విశాఖపట్నం – 531021.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, కూర్మన్నపాలెం బ్రాంచ్ నుండి కేత లక్ష్మీ నారాయణ మరియు కె యస్ వి లక్ష్మి పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| హౌసింగ్ లోన్-ఎన్‌పి- కమర్షియల్ రియల్ఎస్టేట్ అకౌంట్ నెం. 164003963280 | రూ. 34,00,000/- తేది: 22-11-2023 | రూ.33,41,001.00 | 9.95% |
| హౌసింగ్ లోన్-ఎన్‌పి- కమర్షియల్ రియల్ఎస్టేట్ అకౌంట్ నెం. 164003963353 | రూ. 34,00,000/- తేది: 22-11-2023 | రూ.33,44,819.00 | 10.2% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా [illegible]

**తనఖా / తాకట్టు పుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

[illegible]

తేది: 24-01-2025, ప్రదేశం: విశాఖపట్నం    సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్




## అరకు చలి ఉత్సవానికి చురుగ్గా జరుగుతున్న ఏర్పాట్లు

అరకులోయ, జనవరి 29, ప్రభాతవార్త

అరకు చలి ఉత్సవం పర్యాటకులకు కను విందు చేయబోతోంది. ఆంధ్రా ఊటీ అరకులోయ కేంద్రంలో చలి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. చలి అరుకు ఉత్సవం 25 నిర్వహణకు ఏర్పాట్లు చురుగ్గా జరుతున్నాయి. ఈనెల 31, వచ్చేనెల 1,2 తేదీల లో అరకు వ్యాలీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో చలి అరకు ఉత్సవానికి అధికార యంత్రాం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అరకు వ్యాలీ అందాలు, గిరిజన ఆచార సాంప్రదాయాలను ప్రతిబింభించే విధంగా ఉత్సవం ఏర్పాటు చేస్తున్నారు. ప్యారా గ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్ మూడు రోజుల పాటు, రంగ వల్లులు ధింసా నృత్యం, వివిద గిరిజన నృత్యాలు ఏర్పాటు చేస్తున్నారు. పద్మాపురం గార్డెన్లో పూల ప్రదర్శన చేయడం జరుగుతుంది. వివిద రాష్ట్రాల నుండి గిరిజన కళాకారులు అరుకు ఉత్సవంలో పాల్గొంటారు. దేశ నలు మూలల నుండి గిరిజన కళాకారులు వస్తున్నారు.గిరిజన ఉత్పత్తులతో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. గిరిజన ఫుడ్ కోర్టు, బస్తర్ బ్యాండ్ ఏర్పాటు చేస్తున్నారు. గిరిజన ధింసా నృత్యం, గిరిజన ఫ్యాషన్ షో నిర్వహిస్తారు. పారాగ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్ ను అందుబాటులోకి తీసుకుని వచ్చారు.అదేవిధంగా హెలీకాప్టర్లో విహరించడానికి ఏర్పాటు చేసారు. సందర్శకులకు ఎటువంటి అసౌకర్య కలగకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అరకు చలి ఉత్సవం లో భాగంగా బొర్రా జంక్షన్ నుండి డిగ్రీ కళాశాల మైదానం వరకు సైక్లింగ్ నిర్వహించనున్నారు. అరకు వ్యాలీ పట్టణంలో ఐదు కిలో మీటర్ల మారథాన్ రన్ నిర్వహిస్తారు. పర్యాటకులకు మూడు రోజులు పాటు మరపురాని తీపి జ్ఞాపకాన్ని మిగిల్చే విధంగా చలి అరకు ఉత్సావాన్ని నిర్వహిస్తున్నామని, పర్యాటకులను ఆకర్షించేలా అన్ని ఏర్పాటు చేస్తున్నామని, మూడు రోజుల పాటు వివిద కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగిందని సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆత్మ పరిరక్షణలో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం .. సమగ్ర శిక్ష ఎపిసి స్వామినాయుడు

పాడేరు,జనవరి29,ప్రభాతవార్త



జిల్లాలో గల 92 మండల పరిషత్ ప్రాధిమికొన్నత పాఠశాలలో 6 నుండి 8 తరగతుల్లో చదువుచున్న 1737 మంది విద్యార్థినులకు, 269 జిల్లా పరిషత్, కెజిబివి, గిరిజన సంక్షేమం మరియు హై స్కూల్ ప్లస్ పాఠశాలలో 6 నుండి 9 తరగతులు చదువుచున్న 29,220 మంది విద్యార్థినులకు రాణి లక్ష్మీ భాయి ఆత్మ రక్ష పరిరక్షణ పథకం క్రింద శిక్షణ అందించడానికి అర్హత గల సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త స్వామి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు 20 సెషన్స్ క్రింద కరాటి లేధా టైక్యాండో వంటి యుద్ధ కళల్లో శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వివిధ నిబంధనల ప్రకారం ఆయా యుద్ధ కళల్లో కనీసం 3 సంవత్సరములు నుండి ఉనికిలో ఉండి విద్యార్థినులకుశిక్షణ ఇచ్చుచున్న సంస్థల దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. ఆసక్తి, అర్హత గల సంస్థలు సమగ్ర శిక్ష కార్యాలయం నుండి వివరాలు తెలుసుకొని అందుబాటులో ఉంచిన దరఖాస్తును పూర్తిచేసి ఫిబ్రవరి ఒకటవ తేదీ లోగా సమర్పించాలని, ఆ రోజు సాయంత్రము 5గంటలలోపు వచ్చిన ధరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకోవటం జరుగుతుందని ఎపిసి స్పష్టం చేసారు.

## స్పీకర్ వాక్యలకు నిరసన తెలిపిన మహిళా సంఘాలు

హుకుంపేట జనవరి 29, ప్రభాతవార్త




రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 1/70 చట్టం సవరించాలని చెప్పిన వ్యాఖ్యలను ఖండిస్తూ దానికి నిరసనగా బుధవారం ఆదివాసీ గిరిజన మహిళ సంఘం జిల్లా కమిటి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బీ ప్రభావతి మాట్లాడుతూ టూరిజం అభివృద్ధికి 1/70 చట్టం అడ్డుగా ఉందని చట్టం సవరించాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రకటించడన్ని తీవ్రంగా ఖండిస్తు1/70 చట్టం పై తెలుగుదేశం పార్టీ వైకిరి ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీగిరిజన మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.హైమవతిఅన్నారు 1/70 చట్టానికి వ్యతిరేకమైన టూరిజం ప్రమోట్ చేస్తున్నా అరకు చలి ఉత్సావాలను ఆదివాసీ సమాజం వ్యతిరేకించాలని పిలుపిచ్చారు. పెట్టుబడి పేరుతో చట్టం సవరణ అంటూ గిరిజన ప్రజలకు మోసం చేయడం అన్నారు. గిరిజనుల పట్ల తెలుగుదేశం ప్రభుత్వం వైఖరి స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే 1/70 పటిష్టంగా అమలు చేస్తాం గిరిజనులకు 100% ఉద్యోగాలు కల్పిస్తామంటూ నీతులు చెప్పి గిరిజనులకు మనుగడకే ముప్పుబాటే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం అనుసరించడం సరికాదన్నారు. చట్టం జోలికొస్తే ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వీ.వీ జయ మహిళ సంఘం జిల్లా నాయకులు ఆదివాసీ గిరిజన మహిళ సంఘం నాయకురాలు కె.సశికల తదితరులు పాల్గొన్నారు.



## ఊర్లకులపాడు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం

రాజవొమ్మంగి, జనవరి 29, ప్రభాతవార్త

ఊర్లకులపాడు గ్రామంలో బుధవారం సర్పంచ్ తొంటా ఆది రాజు అధ్యక్షతన డా. తరుణ్ కుమార్ అద్వర్యంలో పశు ఆరోగ్య శిభిరం జరిగింది. పశువులకు వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి ఆదిరాజు, మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనసూరి లక్ష్మనరావు, కూటమి నాయకులు, వార్డు మెంబర్స్ మేలిన ఆదిలక్ష్మి, పశుసంవర్ధక శాఖ సహాయకులు జి.రమణ, సి.హెచ్.వెంకటేష్ పి.సుబ్బరాజు, సి.హెచ్.వీర బాబు, టి.రవి కుమార్, కె. చిన్నయ్య పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఆదివాసి విద్యా ఫౌండేషన్ నిర్వాహకులు

ముంచంగిపుట్టు జనవరి 29, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఆదివాసీ విద్యా ఫౌండేషన్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సుమారు నెల రోజుల పాటు నిరుద్యోగ యువతి యువకులకు జీడీ కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు నాణ్యమైన పేకల్టితో శిక్షణ తరగతులు ఇప్పించి అనంతరం బుధవారం ఉచితంగా పూర్తి స్టడీ మెటీరియల్‌ను ఆదివాసీ విద్య ఫౌండేషన్ నిర్వాహకులు అభ్యర్థులకు అందించడం జరిగింది. అనంతరం ఆదివాసి విద్యా ఫౌండేషన్ ప్రతినిధులు ముక్కి రామకృష్ణ బజ్జంగి బాబురావు, వెంగడ రవి, స్థానిక ఎస్సై జె. రామకృష్ణ ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ నిరుద్యోగులు అందరూ ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో రాబోవు పోటీ పరీక్షల్లో సంసిద్ధం కావాలని ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు రావాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా రాబోవు రైల్వే ఉద్యోగ పోటీ పరీక్షకు సైతం శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఆదివాసి విద్య ఫౌండేషన్ సంసిద్ధంగా ఉందని దీనిని ప్రతి నిరుద్యోగ యువత యువకులను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది మరియు పర్యవేక్షకులు బోగడయత్తు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య గుండం ఉత్సవ కమిటీ ఎన్నిక

హుకుంపేట, జనవరి 29 ప్రభాతావార్త



ప్రముఖ పుణ్య క్షేత్ర మైన మత్స్య గుండం దేవాలయంలో వచ్చే నెల 25,26,27వ తేదీలలోజరిగే మహా శివ రాత్రి జాతర కోసం, ఉత్సవ కమిటీ ఎన్నిక బుధవారం మత్స్య గుండం మత్స్య లింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించామని ఆలయ కమిటీ అధ్యక్షులు తమర్భ అప్పారావు తెలిపారు. .ఆలయఉత్సవ కమిటి చైర్మన్ గా మఠం పంచాయతీ సర్పంచ్ మఠం శాంత కుమారి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గా మినుముల గోపాల పాత్రుడు, ప్రధాన కార్యదర్శి గా పాంగి మత్స్య కొండ బాబు, కోశాధికారి గా చెట్టి హరినాథ్, ఉపాధ్యక్షులు గా వంతల ఈశ్వర్ రావు, మఠం ఈశ్వర్ నాయుడు,సహాయ కార్యదర్శులు గా అల్లంగి బాలయ్య, అంగనైనీ ఆనంద్, సప్పి వాసు దేవ్, కార్యవర్గ సభ్యులు గా ఏం సింహ చలం నాయుడు,టి భీమ్ బాబు, ఏం రామ్ బాబు నాయుడు, ఏం రమేష్ నాయుడు, ఏం సింహ చలం, కే గోపాల్, కే కేశవ రావు, ఉల్లి సాయి దేవాలయం కమిటీ, పంచాయతీ పెద్దల సమక్షంలో ఏక గ్రీవంగా ఎన్నికయ్యారని అన్నారు, వచ్చే నెల లో ప్రభుత్వం, జిల్లా యంత్రంగం ఆధ్వర్యంలో పంచాయతీ ప్రజలు సహకారం తో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు నూతన ఉత్సవ కమిటీ పని చేస్తుందని అన్నారు, అనంతరం ఇటీవల బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షురాలు గా నియమితులైన మఠం పంచాయతీ సర్పంచ్ శాంత కుమారికు ఆలయ కమిటీ మరియు పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, స్వామి వారి చిత్ర పటాన్ని బహుకరించారు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సొమెలి సింహ చలం,మఠం కేశవ రావు నాయుడు, పంచాయతీ కార్యదర్శి శివ కృష్ణ, సచివాలయం సిబ్బంది, పంచాయతీ యువత తదితరులు పాల్గొన్నారు.

## 1/70 చట్టం సవరణ గూర్చి అసెంబ్లీ స్పీకర్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి: గిరిజన ఉద్యోగులసంఘం డిమాండ్

పాడేరు,జనవరి29,ప్రభాతవార్త:




ఏపీ టూరిజం డెవలపమెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో ప్రాంతీయ పెట్టుబడి దారుల సదస్సులో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి 1/70 చట్టం సవరణ చేయడానికి స్టడి చేయాలని మాట్లాడటాన్ని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ వాక్యలను తిరిగి ఉపసంహ రించుకోవాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి,ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం డిమాండ్ చేసారు. సుధీర్ఘ కాలం చట్టసభల్లో అనుభవం ఉన్న అయ్యన్న ఆదివాసీల గురించి హేళనగా మాట్లాడడం, వివక్ష కనబరచడం, ఆదివాసీల కు రక్షణ కచంగా ఉన్న 1/70చట్టం గూర్చి, దాని ప్రాధాన్యం గూర్చి తెలియ పోవడం చాలా దారుణం. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 1/70చట్టం, చట్టం పూర్తిస్థాయిలో అమలు కాక నిర్వీర్యం అవుతుంటే దాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సింది పోయి ఏకంగా చట్టాన్ని సవరణ చేయడమంటే దీనికెనుక ఆదివాసీల హక్కులు నిర్వీర్యం చేయడానికి కుట్ర ఉందని బావిస్తున్నా మన్నారు. ఆదివాసీల హక్కుల జోలికి వస్తే సహించేది లేదని తెలియజేస్తున్నామన్నారు.. అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలు గూర్చి కూటమి ప్రభుత్వం వెంటనే సమాధానం ఇచ్చి తమ వైఖరి చెప్పాలని వారు డిమాండ్ చేసారు.

## అసాంఘిక శక్తులకు గిరిజన యువత దూరంగా ఉండాలి..

ముంచంగిపుట్టు జనవరి 29, ప్రభాతవార్త



గిరిజన యువత అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే ప్రతి ఒక్కరూ చదువుకోవాలని యువతను ఉద్దేశించి ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని రంగబయలు పంచాయతీని బుధవారం ఆయన సందర్శించడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి ప్రజలతో మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఉన్నత స్థానాలను అధిరోహించాలని, మావోయిజం తోపాటు అసాంఘిక శక్తులకు దూరం కావడం వలనే గిరిజనులు అభివృద్ధి చెందుతున్నారని, రోడ్డు మరియు ఇతర మౌలిక సదుపాయాలు జరుగుతున్నాయని తెలిపారు, ప్రజలు సారాయి, గంజాయి వంటి చెడు మార్గాలను వీడి మంచి మార్గంలో నడిచి సమాజ అభివృద్ధికి దోహదపడాలని తెలియజేశారు, ఆన్లైన్ ఫ్రాడ్లు పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఎటువంటి అవసరాలు ఉన్న సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అక్కడి ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
దువ్వాడ బ్రాంచ్, విశాఖపట్నం-530046.
ఫోన్: 0891-2546909, 99515 39451

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినను, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 07.02.2025 శుక్రవారం మ॥ 3.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం దువ్వాడ బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 606406540010084 | పాలడుగు ఉమాకాంత్, తండ్రి: రామ్ ప్రసాద్, ఫ్లాట్ నెం. 401, సంపత్ ఎన్క్లేవ్, రోడ్ నెం.8, శాతవాహన నగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046 | 16.90 గ్రాములు |
| 606406540015113 | పక్కి రాణి, డి.నెం.27-8-28/4, శ్రీ రామ్ నగర్, ఈశ్వర్ ఆలయం దగ్గర, శ్రీ నగర్, గాజువాక, విశాఖపట్నం-530026 | 15.80 గ్రాములు |
| 606406540013649 | పదాల కుమారి, భర్త: హేమాంబరం డి.నెం.31-31-40, పెద్దయాత పాలెం, రాజీవ్ నగర్, కూర్మన్నపాలెం విశాఖపట్నం-530046 | 17.10 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 07.02.2025 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "దువ్వాడ బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 29.01.2025    సం/- బ్రాంచ్ మేనేజర్, ఫోన్: 99515 39451



పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం.
డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్
వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ [illegible]

... తూర్పు : ప్లాట్ నెం.80, దక్షిణం : 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.76. ప్లాట్ నెం. 80లోని 276.19 చ॥గ॥ల విస్తీర్ణంకు హద్దులు : తూర్పు: ఇతరుల భూమి, దక్షిణం : 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.79, ఉత్తరం : ఈ లే అవుట్ లోని మిగిలిన భూమి. మొదటి అంతస్తు నందు 1100 చ॥అ॥ల విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.203కు హద్దులు : తూర్పు : లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : మెట్లు & ఓపెన్ టు స్కై, ఉత్తరం : కామన్ కారిడార్.

తేది : 24-01-2025    సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం    పంజాబ్ నేషనల్ బ్యాంక్



పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం.
డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్
వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**ఉద్దేశించిన అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8 (6)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారం నోటీసు)

వీరికి :
శ్రీ దూపగుంట్ల రమేష్ & శ్రీమతి దూపగుంట్ల రాధిక, బ్లాక్ సి-501, వసంత్ విహార్, కొమ్మాది, మధురవాడ, విశాఖపట్నం – 530048. శ్రీ దూపగుంట్ల రమేష్ & శ్రీమతి దూపగుంట్ల రాధిక, హేమ అబోడ్స్, మెలోడికా బ్లాక్, ఫ్లాట్ నెం.701, 7వ అంతస్తు, సర్వే నెం.3/4, ఎన్‌హెచ్-5, డోర్ నెం.39-6-71, బొత్సా స్క్వేర్ అపార్ట్‌మెంట్ ప్రక్కన, [illegible]

తేది : 23-01-2025    సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం    పంజాబ్ నేషనల్ బ్యాంక్

# ఐసిడీఎస్‌ను క్రమబద్ధీకరించి, గ్రాడ్యుటి అమలు చేయాలి..

## గౌరవ రాష్ట్రపతికి అంగన్వాడి కార్యకర్తలు వ్యక్తిగత దరఖాస్తు..



పార్వతీపురం, జనవరి 29, ప్రభాతవార్త

అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) అఖిల భారత కమిటీ పిలుపు మేరకు ఐసీడీఎస్ క్రమబద్ధీకరణ, గ్రాడ్యుటి, కనీస వేతనం 26,000 అమలు తదితర సమస్యలపై రామభద్రాపురం సెక్టార్ మీటింగ్, బూసాయి వలస సెక్టార్ మీటింగ్, ఆరికీ తోట సెక్టార్ మీటింగ్, సందర్భంగా వ్యక్తి గత దరఖాస్తులు వ్రాసి పోస్టల్ ద్వారా గౌరవ రాష్ట్రపతికి పంపిస్తున్నామని మండల కార్దర్శి బలస.శ్రీను యూనియన్ సెక్టార్ లీడర్లు సత్యవతి, కళ, అరుణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఐసిడిఎస్ ఏర్పాటు యాభై ఏళ్ళు పూర్తయిందని, ఈ నేపథ్యంలో ఐసిడిఎస్‌ను క్రమబద్ధీకరించి, బడ్జెట్లో కేటాయింపులు పెంచాలన్నారు. దశాబ్దాలుగా సర్వీస్ అందిస్తున్న వర్కర్లకు, హెల్పర్లకు కనీస వేతనం 26000 అమలతో పాటు, సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం గ్రాడ్యుటి చెల్లించే విధంగా గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రామని, లక్ష్మి,శ్రీదేవి, రమ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్‌తో సమస్య

పార్వతీపురం, జనవరి 29, ప్రభాతవార్త



ఆరికతోట గ్రామంలో ఇండియన్ పెట్రోల్ బంకు స్టోరేజ్ ట్యాంక్ పక్కన ఎలక్ట్రికల్ ట్రాన్సుర్మర్ పెట్టడం వల్ల ఎప్పటికైనా సమస్య వస్తుందని మానవ హక్కుల సభ్యులు కిల్లాడచిన్నారావు ఎలక్ట్రికల్ ఏఈకి అలాగే బాడంగి ఫైర్ స్టేషన్ సంబంధించిన ఎస్సైకి దీని విషయంపై ఎప్పటికైనా ప్రమాదం వస్తుందని తెలిపారు. వెంటనే ఇరువురు వచ్చి ఆ స్థలంలో ట్రాన్స్ఫుర్ ఉండడం వల్ల ఎప్పటికైనా సమస్య వస్తుందని ఆ స్థలం నుంచి వేరే స్థలంలో పెట్టుకోమని చెప్పియున్నారు

# సచివాలయాలు అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

దత్తిరాజేరు, జనవరి 29, ప్రభాతవార్త

మండలంలోని పోరలి గడసాం టీ.భూర్జువలస గ్రామ సచివాలయాలు, అంగన్వాడి కేంద్రాలను ఎంపీడీవో వై.వి రాజేంద్రప్రసాద్ బుధవారం పరిశీలించారు ముందుగా సచివాలయ భవనాలకు వెళ్లి సిబ్బంది హాజరు రికార్డు పరిశీలించి సిబ్బంది విధులకు సమయపాలన పాటించాలన్నారు అంగన్వాడి కేంద్రానికి వెళ్లి పిల్లలకు మెనూ ప్రకారం వండి పెట్టాలని క్రమం తప్పకుండా ప్రతిరోజు గుడ్డు పాలు పిల్లలకి ఇవ్వాలని ఆయాకు తెలిపారు గర్భిణీలకు పౌష్టికాహారం గుడ్డు పాలు చెక్కిలు. ఎండు ఖర్జూరం ఆకుకూరలు తినడం వల్ల రక్తహీనత నిర్మూలన జరిగి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటాడన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అంగన్వాడి హెల్పర్ పాల్గొన్నారు.

# రావాడలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలిన

దత్తిరాజేరు, జనవరి 29, ప్రభాతవార్త



కుమారి ఉప్పాడ అనూష రెడ్డి, అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్, భోగాపురం మండలంలో గల రావాడ గ్రామ పంచాయతీలో గల అంగన్వాడీ కేంద్రం, రావాడలో మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుల సలహాదారు ఉప్పాడ సూర్యనారాయణ రాజు, వైస్ ఎంపీపీ దంతులూరి సూర్యనారాయణ రాజు, సర్పంచ్ అప్పరభుక్త పైడి నాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎంపీడీఓ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జీడీ ప్రాసెసింగ్ యూనిట్లకు స్థల పరిశీలన



పార్వతీపురం, జనవరి 29, ప్రభాతవార్త

పట్టణంలో జీడీపప్పు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు స్థలాన్ని ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం పరిశీలించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆర్టికల్ 275 (1) కింద కేంద్ర ప్రభుత్వ నిధులతో రెండు జీడీపప్పు ప్రాసెసింగ్ యూనిట్లు పార్వతీపురం సమగ్ర గిరిజనా భివృద్ధి సంస్థకు మంజూరు కాబడిన సంగతి విదితమే. అందులో భాగంగా పార్వతీపురం వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు గల అనుకూల పరిస్థితులను పీఓ పరిశీలించారు. ఈ పర్యటనలో ఐటీడిఏ ఏపీఓ ఎ.మురళీధర్, డీఆర్డిఏ పథక సంచాలకులు వై.సత్యంనాయుడు, జీసీసీ డీఎం, ఏడీ మార్కెటింగ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పోలమాంబ అంపకోత్సవం

మక్కువ, జనవరి 29, ప్రభాతవార్త



సంబర పోలమాంబ అంపకోత్సవం బుధవారం ఉదయం ప్రారంభించి చదురు గుడి నుండి సావిడి వీధి మీదగా వనం గుడి వద్దకు అమ్మవారి ఘటాలను మేల తాళాల మధ్య ఉయ్యాల కంబాల నిర్వహించిన తర్వాత భామాకలాపంతో అంపకో త్సవం నిర్వహించారు. అమ్మవారు వనం గుడికి చేరే సరికి మొక్కులను భక్తులు చెల్లించుకోవడం ప్రారంభిం చారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి వివి సూర్యనారాయణ, చైర్మన్ నైదాన తిరుపతిరావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**ఆలయానికి పెరిగిన ఆదాయం..**

పోలమాంబ అమ్మవారి బహిరంగ వేలంపాట ద్వారా, టికెట్ రూపంలో గత ఏడాది కంటే ఈ ఏడాది మూడు లక్షల 91000 రూపాయలు అధికంగా వచ్చిందని కార్యనిర్వాహక అధికారి తెలిపారు. గత ఏడాది మొత్తం టికెట్ల ఆదాయం21.11 కాగా ఈ ఏడాది 25.02 లక్షలు వచ్చిందని ఆయన అన్నారు.

# ఎమ్మెల్యే కోళ్లను అడ్డుకున్న ఆతవ గ్రామస్తులు



వేపాడ,జనవరి29, ప్రభాతవార్త

దశాబ్దాల కాలంగా అద్వానంగా ఉన్న ఆతవ రహదారికి నిధులు మంజూరు చేసి పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ శృం గవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కారును ఆతవ గ్రామస్తులు అడ్డుకున్నారు. బుధవారం సాయంత్రం వేపాడ తీర్థ మహోత్సవానికి వెళుతున్న ఎమ్మెల్యే కోళ్ల కాన్వాయ్ ను సిపిఎం నాయకుడు చల్లా జగన్, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సోంపురం- అనందపురం ఆర్ అండ్ బి రహదారి ప్రక్కన ఆతవ బస్ షెల్టర్ వద్ద గ్రామస్తులు అడ్డుకున్నారు. దశాబ్దాల కాలంగా అధికారంలో ఉన్న కోళ్ల కుటుంబీకులు ఈ రహదారిని పట్టించుకోకపోవడం విచారకరమని, తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించి రహదారిని అభివృద్ధి చేసే వరకు ఇక్కడ నుండి వెళ్ళనీయమని గ్రామస్తులు నిరసన తెలియజేశారు. రాళ్లు తేలిపోయి కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా ఉన్నా ఈ రహదారిని అభివృద్ధి చేయాలంటూ గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వల్లంపూడి పోలీసులు ఎమ్మెల్యే కారుని అడ్డుకున్న గ్రామస్తులకు నచ్చజెప్పి రోడ్డును క్లియర్ చేసి ఎమ్మెల్యే కాన్వాయ్ ను పంపించారు.

# మత్తులో జీవితాలు చిత్తు కాకూడదు.. డీఎస్పీ రాఘువులు..



చీపురుపల్లి, జనవరి 29, ప్రభాతవార్త

ఉన్నతమైన శిఖరాలకు ఎదగవలసిన యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోకూడదని చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘువులు అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలో గల గాయత్రి కాలేజీలో మత్తు పదార్థాల పైన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.ఎస్.పి రాఘువులు మాట్లాడుతూ మత్తు పదార్థాలను వాడడం గానీ, కలిగి ఉండడం గానీ, రవాణా చేయడం గాని, చట్టరీత్యా నేరమన్నారు. మత్తు పదార్థాలను సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు గురై ఎంతోమంది యువత ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆయన హితవు పలికారు. రహదారి ప్రయాణాలలో ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతలను పాటించాలన్నారు. సైబర్ నేరాలపట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. కొత్త రకమైన సైబర్ నేరాలతో సైబర్ కేటుగాళ్లు పాల్పడుతున్న నేరాలపట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రత్యేకించి మహిళల పట్ల జరుగుతున్న దాడుల పట్ల మహిళలు చైతన్యవంతులు కావాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు ఎటువంటి ఒత్తిడికి గురకాకుండా విద్యార్థులు పరీక్షలు రాయడం వలన ఉత్తమ ఫలితాలను సాధించగలరన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శంకరరావు, చీపురుపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఎల్. దామోదర్, ప్రిన్సిపాల్ డి.శివ ప్రసాద్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో చేసిన తప్పులు మరిచిపోయారా.. ప్రశ్నించిన టిడిపి నేతలు

గుర్ల, జనవరి 29, ప్రభాతవార్త



గతంలో చేసిన తప్పులు మరిచిపోయి ఇప్పుడు మాట్లాడుతున్న తీరు చూస్తే విస్తీ పోయేలా ఉందని మండల టిడిపి నేతలు ఖండించారు.బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో మండల నేతలు వెన్నె సన్యాసినాయుడ, తిరుమలరాజు కిరణ్ కుమార్ చనమల మహేష్ నిన్న జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ అధికారులను బాధ్యులను చేసి మాట్లాడడం పట్ల టిడిపి నేతలు ఖండించారు. వారు మాట్లాడుతూ మేము ఎప్పుడు అధికార దుర్విని యోగం చేయలేదని అందరిని సమానంగా చూస్తామని ఎవరిని కించపరచలేదని అధికారులకు గౌరవిస్తూ చట్టప్రకారంగా తాము వెళ్ళామని అన్నారు. వైసిపి అధికారం ఉండగా ఒకవైపు ఫీల్డ్ అసిస్టెంట్లను ఇంకోవైపు గ్రామైక్య సంగం సభ్యులను అప్పట్లో తొలగించారని కనీసం ఎటువంటి తీర్మానం లేకుండానే చేసిన ఘనత వారికి ఉందన్నారు.అలాంటివారు ప్రస్తుతం జిల్లా రాజకీయాల్లో ఉంటూ ఇక్కడ ఇలా మాట్లాడడం భావ్యంగా లేదన్నారు అప్పట్లో ఏ తీర్మానాలు గాని ఏ గ్రామ సర్పంచి తీర్మానాలు గాని ఎవరు సలహాలు గాని ఏమీ లేకుండానే మొత్తం తొలగించిన ఘనత వైసిపి నాయకులుకే దక్కుతుందన్నారు. అధికారులును బెదిరించి పనులు చేసుకోవాలనుకోవడం అంతకంటే దారుణం ఉండదన్నారు.ప్రతి విషయంలో కూడా వైసిపి నాయకులు అప్పట్లో చేసిన పనులు గుర్తు తెచ్చుకుంటే మంచిదన్నారు.ఎప్పటికైనా పార్టీలు గతీతంగా పనులు చేస్తున్నామని గుర్తు చేశారు. ఎవర్ని ఇబ్బంది పెట్టాలని ఆలోచన ఎవరిని తొలగించాలని ఆలోచన తమకు లేదన్నారు చట్టం ఎవరికి చుట్టం కాదని అందరికీ అదే చట్టం వర్తిస్తుందని గుర్తు చేసుకుంటే మంచిదన్నారు. తాము దూకుడుగా ప్రవర్తించడం అధికారులను ఇబ్బంది పెట్టడం తమకు తెలియదు అన్నారు. ఇప్పటికైనా మంచి ఆలోచన చేసి గ్రామ స్థాయిలో సలహాలు ?

# పాలూరు వెంకట్ నాయుడు ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు ఫోటో ఏర్పాటు

బలిజిపేట, జనవరి 29, ప్రభాతవార్త



స్థానిక బలిజిపేట మండల కేంద్రంలో, ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీసులో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో, జనసేన పార్టీ మండల నాయకులు పాలూరు వెంకట్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బంకురు పోలి నాయుడు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి గంటేడ స్వామి నాయుడు, కూటమి నాయకులు శంభాన గౌర్ నాయుడు, కుమార్ మాస్టర్, పైల ప్రసాద్, గంటేడ సోమేశ్వరరావు, పరుచూరి వెంకటరమణ, కోట్ల ఫకీర్ నాయుడు, రావివలస శంకర్, మండలఎస్సీ సెల్ అధ్యక్షుడు, రాంబాబు మొదలగువారు పాల్గొన్నారు.

# చెత్త కాల్చడంతో పొగతో నానా ఇబ్బందులు : ప్రజలు



సాలూరు, జనవరి 29, ప్రభాతవార్త

సాలూరు పట్టణ బంగారమ్మ పేట పరిసరాలలో డంపింగ్ యార్డ్ తలపించే విధంగా మున్సిపాలిటీ చెత్త వేసి తగల బెట్టడం వల్ల చుట్టుపక్కల పరిసరాల్లో పొగకమ్ము కుని అక్కడ నివసించే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే విధంగా గత 2022 సంవత్సరంలో మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ 2 ఏర్పాటు చేస్తే అక్కడ ప్రజలు వ్యతిరేకిం చారు. ఇప్పుడు మరల 15 రోజులుగా చెత్త వేసి కాల్చడంతో చుట్టుపక్కల పొగ కమ్ముకొని రోగాలను బారిన పడతామని స్థానిక ప్రజలు ఆవేదన చెందు తున్నారు. అంతేకాకుండా ఇక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ని అలాగే సానిటరీ ఇన్స్పెక్టర్‌ని ప్రజల కోరుతున్నారు.

# రెవెన్యూ సదస్సులులో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి



రామభద్రపురం, జనవరి 29, ప్రభాతవార్త

మండలంలో ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలని స్పెషల్. డిప్యూటీ కలెక్టర్ నూకరాజు కోరారు. మండలంలో తాసిల్దార్ కార్యంలో బుధవారం రెవిన్యూ కార్యంలో రెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులన్నీ పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని సమస్యలు పరిష్కరించారు ఇంకా ఏ విధమైన సమస్యలు పెండింగ్లో ఉన్నాయని విషయాలను రెవిన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతు నుంచి వచ్చిన 196 దరఖాస్తు కంప్యూటర్లో ఆన్లైన్ చేసి పరిష్కరించామని తాసిల్దారు ఆకుల సులోచన రాణి తెలిపారు మిగిలిన సమస్యలు కూడా త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. హెచ్ డి టి గిరిధర్ పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల ఊపిలో నెట్టిన జగన్ సర్కార్.. తెదేపా జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున..

చీపురుపల్లి, జనవరి 29, ప్రభాతవార్త



రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి ఆర్థిక వ్యవస్థ దివాళా తీయించిన జగన్ ప్రభుత్వంకి దక్కుతుందని ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి గుదిబండగా జగన్ చేసిన అప్పులు మిగిలాయని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. బుధవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడచినా 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయంబర్స్మెంట్ లాంటి జగన్ ప్రభుత్వం చేసిన బకాయిలు రూ. 22 వేల కోట్లను చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం చెల్లించింది అన్నారు. ప్రస్తుతం అప్పులు, కూడా పుట్టని స్థితి ఏర్పడింది అన్నారు. ఏడాదికి రూ. 71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాల్సి రావడంతో ఇవి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారాయని అయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో విద్యార్థుల కొరకు డిగ్రీ ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు రూ. 2,832 కోట్లు, చిక్కీలు, కోడిగుడ్లు . 256 కోట్లు, వసతి దీవెన 989 కోట్లు ఆరోగ్య శ్రీ బకాయిలు 1800 కోట్లు అప్పులు మిగిల్చారన్నారు. అదే విధముగా ధాన్యం బకాయిలు : 1600 కోట్లు, ఉద్యోగులకు బకాయిలు 20,000 కోట్లు, ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు 19,000 కోట్లు, గృహ నిర్మాణం బకాయిలు 7,800 కోట్లు,ఉపాధి హామీ బకాయిలు 2,100 కోట్లు రూపాయలు అప్పులుగా మిగిల్చారన్నారు. మొత్తం జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి ర 1.40 లక్షల కోట్లు ఉన్నాయి అన్నారు. ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదని నాగార్జున వివరించారు.జగన్ తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేశారు అని ఆరోపించారు.జగన్ విలాసాలు, జల్సాలకు ప్రభుత్వ ధనం దుబారా 19,871.35 కోట్లు ఖర్చు చేశారన్నారు. అంతేకాకుండా కోట్లాది రూపాయల వ్యయంతో వివిధ పథకాలలో దోపికి పాల్పడ్డారు అన్నారు. గడిచిన అయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి రూ.8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. భూకేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలారు అనుదుతులు.. ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారు అన్నారు.ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి నచివాలయాన్ని కూడా తాకట్టుపెట్టాడు అని ఆరోపించారు. టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళ్లు, రేషన్ బియ్యంలో చేతివాటం, చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

# వాలీబాల్ రాష్ట్ర కార్యదర్శి భగవాన్‌దాస్‌కు ప్రతిష్టాత్మక గౌరవం

## జాతీయ వాలీబాల్ పోటీల జూరీ సభ్యుడుగా నియామకం

విజయనగరం, జనవరి 29 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి, విజయనగరానికి చెందిన టివి భగవాన్‌దాస్ కు ప్రతిష్టాత్మక గౌరవం దక్కింది. ఉత్తరాఖండ్ లోని రుద్రపూర్‌లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో భాగంగా పురుషుల, మహిళల వాలీబాల్ క్రీడల నిర్వహణకు సంబంధించిన జూరీ కమిటిలో సభ్యుడుగా భగవాన్‌దాస్‌ను నియమిస్తూ ఉత్తరాఖండ్ ఒలింపిక్ అసోసియేషన్ డైరెక్టర్ ఆఫ్ కాంపిటీషన్స్ డాక్టర్ డి.కె.సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు భగవాన్ దాస్ ఉత్తరాఖండ్‌లోని రుద్రపూర్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ జాతీయ క్రీడల నిర్వహణలో భాగంగా వాలీబాల్ క్రీడలో ఎలాంటి వివాదాలు తలెత్తినా జూరీ కమిటి తుది నిర్ణయం తీసుకుంటుంది. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటుంది. విజయనగరం జిల్లా వాలీబాల్‌కు నాలుగు దశాబ్దాలుగా అవిశ్రాంతంగా దిశా నిర్దేశం చేస్తూ రాష్ట్ర స్థాయిలో విజయనగరం జిల్లాకు కీర్తి ప్రతిష్టలు పెంచుతున్న భగవాన్‌దాస్‌కు జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల నిర్వహణకు సంబంధించి గౌరవ ప్రదమైన స్థానం దక్కడంతో జిల్లా వాలీబాల్ క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా భగవాన్‌దాస్‌ను జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరిబాబు, కార్యదర్శి టి.వి.ఎన్.రాజు (చిన్నారి), అసోసియేషన్ ప్రతినిధి కొంచాడ సన్యాసినాయుడు, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కృష్ణంరాజు, వెంకటనాయుడు, బుజ్జి, మహిళా ప్రతినిధులు శ్రీగౌరి, దేవమణి సీనియర్ క్రీడాకారులు అభినందించారు. అలాగే జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు, జిల్లా కబడ్డీ, ఖోఖో అసోసియేషన్ ప్రతినిధులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

# పూతికపేట ఫీల్డ్ అసిస్టెంట్ తొలగింపు

నెల్లిమర్ల, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని పూతికపేట గ్రామ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకురాలు బి.కొండమ్మను విధుల నుంచి తొలగించినట్లు ఎపిఓ అరుణకుమారి తెలిపారు.కొండమ్మ గత కొంత కాలంగా విదులకు హాజరు కాకపోవడంతో జిల్లా ప్రోజెక్టు డైరెక్టర్ తొలగింపు ఉత్తర్వులు జారీ చేశారని ఆమె తెలిపారు.

# అమల్లోనికి ఎంఎల్‌సి ఎన్నికల కోడ్

నెల్లిమర్ల, జనవరి 29 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోనికి వస్తుందని తహసీల్దార్ బి.సుదర్శనరావు తెలిపారు. ఇందుకు సంబంధించి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శిలు, విఆర్‌ఓలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలుకు అంకిత భావంతో పనిచేయాలని, కోడ్ ఉల్లంఘించిన వారిపై నిఘా ఉంచాలని ఆయన సూచించారు.

# పిఎం సూర్యఘర్ రిజిస్ట్రేషన్‌లు ప్రారంభం



గజపతినగరం, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని పురిటిపెంట గ్రామంలో పైలెట్ ప్రోజెక్టుగా అమలుచేస్తున్న పిఎం సూర్యఘర్ యోజన పథకం రిజిస్ట్రేషన్‌లు ప్రారంభమయ్యాయి. ఈ పథకం కింద సబ్సిడీ పై లబ్దిదారులు రూఫ్ టాప్ పై సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునేందుకు వీలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశం కల్పిస్తున్నాయి. అందులో భాగంగా కొద్ది రోజుల క్రిత ం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గజపతినగంలో ఈ పథకాన్ని ప్రారంభించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోలార్ విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ అధికారుల మామిడి బంద కాలనీలో ఈ పదకం వర్తింపుచేసేందుకు రిజిస్ట్రేషన్‌లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం లోపింటి సత్యనారాయణ,టిడిపి నాయకులు వైకుంఠం ప్రదీప్‌కుమార్, గొర్లె బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరణ

గజపతినగరం, జనవరి 29 ప్రభాతవార్త



కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించిన మద్యం దుకాణాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ జె.జనార్ధనరావు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. విజయనగరం జిల్లా కు కేటాయించిన 15 మద్యం దుకాణాలకు గాను, గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గజపతినగరానికి ఒక దుకాణం కేటాయించినట్లు తెలిపారు.ఈ మద్యం దుకాణాన్ని జిల్లాలో గల యాత కులస్తులకు కేటాయించామని తెలిపారు. ఇందుకు సంబంధించి ఆసక్తి గల వారు పిబ్రవరి 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రెండు లక్షల రుసుముతో పాటు కుల ధృవీకరణ, స్వస్థల నిర్ధారిత ధృవీకరణ పత్రం సమర్పించాలని జనార్ధనరావు తెలిపారు.

# కెంగువ, ముచ్చెర్లల్లో పొలం పిలుస్తోంది

గజపతినగరం, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని కెంగువ, ముచ్చెర్ల గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మొక్కజొన్న పంట సాగులో ఎరువుల యాజమాన్యం, పురుగు తెగుళ్ల నివారణకు చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శైలజ, సన్యాసిరావు, రైతులు పాల్గొన్నారు.



# వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులను అవలంభించాలి

## రణస్థలం వ్యవసాయాధికారి విజయభాస్కర్

రణస్థలం, జనవరి 29 ప్రభాతవార్త



వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులను అవలంభించాలని రణస్థలం వ్యవసాయాధికారి విజయభాస్కర్ సూచించారు. మండలంలోని రణస్థలం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులు పాటించడం వలన పంట దిగుబడి అధికంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం వాతావరణం దృష్ట్యా మొక్కజొన్నలో తెగులు మరియు పురుగు ఉధృతి ఎక్కువగా ఉండటం వలన వ్యవసాయాధికారుల సూచనలు మేరకు పురుగు మందులు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిన్నింటి వెంకటభానోజినాయుడు, మాజీ ఎంపిటీసీ సభ్యులు గొర్లె జనార్ధన, రైతులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ ఏర్పాటును నిరసిస్తూ నేడు బంద్

రణస్థలం, జనవరి 29ప్రభాతవార్త



మండల కేంద్రం జెఆర్‌పురంలో ఫ్లైఓవర్ ఏర్పాటును నిరసిస్తూ గురువారం స్థానికులు, వ్యాపారులతో కలిసి బంద్ పాటించనున్నట్లు ఫ్లైఓవర్ వ్యతిరేక కమిటీ పిలుపునిచ్చింది. రెవెన్యూ, హైవే అధికారులు స్థానికులకు, వ్యాపారులకు కనీసం సమాచారం ఇవ్వకుండా ఫ్లైఓవర్ ఏర్పాటుకు సర్వే చేయడం సమంజసం కాదని ఫ్లైఓవర్ వ్యతిరేక కమిటీ పెర్కొంది. రాజకీయ పార్టీలకు అతీతంగా చేపట్టనున్న ఈబంద్ నాయకులు, వ్యాపారులు, విద్యాసంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు సహకరించాలని కోరారు.



# మేము సైతం...

రణస్థలం, జనవరి 29ప్రభాతవార్త

మండలంలోని నెలివాడ గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలుడు ఎందువ కీర్తివర్ధన్ బ్రెయిన్ కేన్సర్‌తో బాధ పడుతున్నట్లు సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న కొండములగాం మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృంధం తక్షణమే స్పందించి విద్యార్థులకు తెలియజేయడంతో మేము సైతం కీర్తివర్ధన్‌కు అండగా ఉంటామని కీర్తివర్ధన్ అపరేషన్ నిమిత్తం రూ.30వేలు ఆయన తల్లిదండ్రులకు బుధవారం స్వయంగా అందజేశారు. విద్యార్థుల సహాయంపై ప్రిన్సిపాల్ వారి అభినందించారు.

# కొల్లూరు, రాగుపురంలలో పశుఆరోగ్య శిబిరాలు

కంచిలి, జనవరి 29 ప్రభాతవార్త




కొల్లూరు, రాగుపురం గ్రామాల్లో బుధవారం మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.శిరీష ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. 54 దూడలకు ఏలిక పాముల మందులు, 135 ఆవులకు వ్యాధి నిరోధక టీకాలు, 18 ఆవులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ పి.దేవదాస్‌రెడ్డి, గ్రామపెద్దలు, సిబ్బంది రాజేష్, అశోక్, ఈశ్వర్ పాల్గొన్నారు.

# ప్రజావిశ్రాంతి మండపం నిర్మాణానికి భూమిపూజ

కంచిలి, జనవరి 29 ప్రభాతవార్త



కంచిలి మండలం జాడుపూడి గ్రామ పంచాయతీ ప్రజల కోరిక మేరకు సర్పంచ్ ద్రాక్షాయని జయరాం, ఎంపీటీసీ జామి జయల ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం ఎంపీపీ నిధులు 4లక్షల రూపాయల వ్యయంతో జాడుపూడి గ్రామ పరిధిలో గల స్మశానవాటికలో ప్రజా విశ్రాంతి మండపం నిర్మాణంనకు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి చేతుల మీదుగా భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దుర్గాశి ధర్మారావు, మాజీ ఎఎబి చైర్మన్ లడ్డుకేశవపాత్రో, మాజీ ఏఏబి మెంబర్ తలగాన తిరుపతిరావు, పెద్దశ్రీరాంపురం సర్పంచ్ బల్లెడ సుమన్, గ్రామపెద్ద రెడ్డి పిలక సోమేశ్వరరావు, జామి నూకయ్య, గ్రామపెద్దలు, వార్డు మెంబర్లు, యువకులు, వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దేవుడు భూముల్లో అక్రమ నిర్మాణాలపై ఈఓ దాగుడుమూతలు

రాజాం, జనవరి 29 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీ పరిధి డోలపేటలో ఉన్న ఉమాలింగేశ్వర దేవాలయానికి చెందిన దేవుడు మాన్యంలో కొందరు అక్రమదారులు నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ నిర్మాణాలు జిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు ఆనుకుని ఉన్న దేవుడు భూముల్లో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. గతంలో కూడా పలుమార్లు ఈ నిర్మాణాలపై వార్తపత్రికలో ప్రచురించడం జరిగింది. ఈ నిర్మాణాలపై దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ చర్యలు చేపట్టే దిశలో నిర్మాణదారులకు నోటీసులు పంపమని ఆదేశాలు జారీ చేసి పోలిపల్లి పైడితల్లి ఈఓ మాధవరావు మాత్రం ఏసీ ఆదేశాలను బేఖాతర్ చేశారు. ఈ విషయంపై దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ వివరణ కోరగా ప్రస్తుతం నేను సెలవులో ఉన్నానని, సెలవులు ముగించిన అనంతరం వీటిపై తగు చర్యలు తీసుకునే దిశలో చర్యలు చేపడతామని తెలిపారు.

# సిద్ధబత్తుల బందలో అక్రమ లేఅవుట్‌లు



రాజాం, జనవరి 29 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో వస్త్రపు కాలనీ ఎదురుగా ఉన్న సిద్ధబత్తుల బందలో సుమారుగా 3 ఎకరాల్లో అక్రమంగా లేఅవుట్లు వేశారు. గతంలో ఈ బందపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్ను పడడంతో పూర్తిగా మట్టితో కప్పి వేసి అక్రమంగా లేఅవుట్లు వేసి, వీటిని అమ్మకానికి చూపి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాంటి ప్రభుత్వ స్థలాల్లో, చెరువుల్లో నిర్మాణాలు చేస్తున్న వారిపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో దీనికి ప్రధాన కారణం. తక్షణమే ఈ లేఅవుట్‌లపై అధికారులు స్పందించి అలాగే విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సంతకవిటి, జనవరి 29 ప్రభాతవార్త



సంతకవిటి మండలం కాకరాపల్లి గ్రామ చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం మామిడిపల్లిలో రాష్ట్ర తూర్పు కాపుకార్పోరేషన్ మాజీ చైర్మన్ కోళ్ల అప్పలనాయుడను మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను వివరించారు. సమస్యలను పరిష్కారం చేయాలని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంజరాం పంచాయతీ నీటి సంఘం అధ్యక్షులు వావిలపల్లి సింహాచలం, దన్నాన భవనారాయణ, వావిలిపల్లి శ్రీనివాస్, చాపర సోమేశ్వరరావు పాల్గొన్నారు.

# వేరుశెనగకు సాగుకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

కోటబొమ్మాళి, జనవరి 29 ప్రభాతవార్త



రబీ సీజన్‌లో వేరుశనగ సాగు చేస్తున్న రైతులు నీటి ఎద్దడి లేకుండా సమయానికి సాగునీరు పెట్టాలని మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు అన్నారు. మండలం దుప్పిలపాడు గ్రామంలో బుధవారం ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వేరుశనగ విత్తు నాటిన 45 రోజులు తర్వాత ఎలాంటి అంతర సేద్యం చేయరాదని, ఈ దశలో చేనుకు పూత, ఊడలు దిగే సమయం కనుక నీటి ఎద్దడి లేకుండా తడులు పెట్టాలని సూచించారు. లద్దెపురుగు, శనగపచ్చ పురుగు నివారణకు ఇమామిక్టిన్ బెంజిమెట్ 100 గ్రాముల మందును ఒక లీటరు నీటిలో కలిపి స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ కె.అప్పలరాజు, గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

## వ్యవసాయశాఖామంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, జనవరి 29 ప్రభాతవార్త

వివిధ సమస్యలపై ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకార, పాడిపరిశ్రమ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వైద్యుల హాజరు పట్టిక, రోగుల ఓపిని పరిశీలించారు.ఆసుపత్రికి ఎంత మంది రోగులు రోజు వస్తున్నారని, ఆసుపత్రిలో ఉన్న పరికరాలు పనిచేస్తున్నాయా లేదా అని ఆసుపత్రి సూపరింటెండెంట్ పొన్నాడ గణేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనరల్ వార్డును,బాలింతల వార్డును ఆయన పరిశీలించి ఆసుపత్రిలో అందుతున్న సేవలు గూర్చి సమయానికి నాణ్యమైన ఉచిత భోజనం, మందులు, వైద్యసేవలు గూర్చి రోగులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం వైద్యం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని వైద్యులు, సిబ్బంది రోగుల పట్ల సేవా దృక్పదంతో పని చేసి వారికి సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్రరామకృష్ణ, బోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ఉపయోగాలు

టెక్కలి, జనవరి 29 ప్రభాతవార్త

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరహా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నో ఆవిష్కరణలు సాధ్యమవుతుందని సామ్‌సంగ్ అత్యుత్తమంగా తయారు చేసిన ఉత్పత్తి గెలాక్సీ ఎస్25 అని కంపెనీ ప్రెసిడెంట్, మొబైల్ ఎక్స్‌పీరియన్స్ డివిజన్ హెడ టిఎంరోహ్ తెలిపారు. గెలాక్సీ ఎస్ 25 అనేది కెమెరా మరియు బ్యాటరీ కోసం హార్డ్‌వేర్‌లో సాటిలేని నాయకత్వంతో వస్తున్న అతి సన్నటి మరియు అత్యంత మన్నికైన స్మార్ట్‌ఫోన్ అన్నారు. ఇది గెలాక్సీలో అత్యుత్తమ పనితీరు కలిగిన కస్టమైజ్డ్ ప్రాసెసర్‌ని కలిగి ఉంది. ఇప్పటికే మా ఎస్ సిరీస్ యొక్క అత్యుత్తమ కెమెరా అనుభవంకు మరింత కలిపి సుసంపన్న చేయబడింది. గెలాక్సీ ఏఐతో ఏఐ ఆధారిత చిత్ర నాణ్యత మరియు ఇమేజ్ ఎడిటింగ్ సామర్థ్యాలు ఏర్పడతాయని ఆయన తెలిపారు.

# నూతన ఫ్యాషన్ ఆవిష్కరణలు

ఎచ్చెర్ల, జనవరి 29 ప్రభాతవార్త

ఫ్యాషన్ టూర్ బ్లెండర్స్‌తో నూతన ఫ్యాషన్ ఆవిష్కరణలు జరుపుతూ బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ఇప్పటి వరకు తమ అత్యంత గొప్ప ఎడిషన్‌ను విడుదల చేసింది. ఫ్యాషన్ కేవలం ప్రారంభం మాత్రమే అయిన ద వన్ అండ్ ఓన్లీ ప్రపంచాన్ని సృష్టిస్తోంది. ఈ టూర్ యొక్క 2025 ఎడిషన్ అసాధారణమైనదిగా మారిన ఆధునికమైన అవతారాన్ని విడుదల చేస్తుంది. అంతర్జాతీయ ఫ్యాషన్, మ్యూజిక్ మరియు స్వచ్ఛమైన ఆశ్చర్యాన్ని ప్రేరేపించే వినోదంలో గొప్ప ప్రదర్శనలు తెస్తోంది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌డిసిఐ)తో మరోసారి చేతులు కలిపిన ఫ్యాషన్ టూర్ తమ అందమైన మరియు ప్రలోభపరిచే సారాంశాన్ని భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన భారతదేశంలో అత్యంతగా కోరుకునే స్టైల్ దిగ్గజాలు కొంత మందితో కలిసి సంబరం చేస్తోంది.

# సెకండ్ షిఫ్ట్ రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్ పునఃప్రారంభం

కంచిలి, జనవరి 29 ప్రభాతవార్త




సోంపేట (ఆర్ఎస్) కంచిలి రైల్వేస్టేషన్‌లో గడచిన నాలుగు నెలలుగా సెకండ్ షిఫ్ట్ రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్ నిలిపి వేయడం జరిగింది. ఈ విషయంపై జెడ్‌ఆర్‌యుసిసి మెంబర్ శ్రీనివాస్, కంచిలి రైల్వేస్టేషన్ కన్సల్టింగ్ కమిటీ సభ్యులు పలుమార్లు పై అధికారులతో సంప్రదించగా బుధవారం కంచిలి రైల్వేస్టేషన్‌లో సెకండ్ షిఫ్ట్ రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్‌ను పునఃప్రారంభించారు. ఈ మేరకు కంచిలి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంచిలి రైల్వేస్టేషన్ కన్సల్టింగ్ కమిటీ సభ్యులు కోరారు.

# నిబంధనలు పాటించని బంకు యజమానులు? -బైక్‌కు మంటలు

ఆముదాలవలస, జనవరి 29 ప్రభాతవార్త



ఆముదాలవలస పట్టణంలో గల లెప్పర్స్ కాలనీ సమీపంలో ఉన్న పెట్రోల్ బంకు నిబంధనలు పాటించడం లేదని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. ఈ బంకులో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు ఏవి అమలు చేయడం లేదని వాహనదారులు చాలా రోజుల నుంచి అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని పలు ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు ఉదాహరణగా బుధవారం సరుబుజ్జిలి మండలం కొండవలస గ్రామానికి చెందిన అల్లాడ రాజు బైకు శ్రీకాకుళం వెళ్లడానికి పట్టణంలో ఉన్న బంకుకు వెళ్లి పెట్రోలు కొట్టించారు. పెట్రోలు కొట్టిన వెంటనే మూత పెట్టి బైక్ స్టార్ట్ చేసే క్రమంలో ఒక్కసారి మంటలు బండి నుంచి ఎగిసి పడటంతో బకంఉ సిబ్బంది ఆ బైక్‌ను రోడ్డు మీదకు లాగివేశారు. మంటలను అదుపు చేయడం ఎవరి వల్ల కాలేదు. బంకు యజమానులు పెట్రోలు బంకులో కనీసం ఫైర్ సేఫ్టీ మిషన్లు లేవు. ఇసుక మూటలు లేవు. చివరకు బైకు పరిసర వాహన యజమానులు వచ్చి రోడ్డుసైడ్‌లో ఉన్న ఇసుకను, నీళ్లు తెచ్చి బైక్ నుంచి వస్తోన్న మంటలను అదుపు చేశారు. బైకు యజమాని రాజు మాట్లాడుతూ పెట్రోల్ వేసి మూత పెట్టి కిక్ కొట్టినప్పటికీ పెట్రోల్ ట్యాంకు నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చాయని,పెట్రోల్ నాణ్యత ప్రమాణాలు లేకపోవడం వల్లే నా బైక్ పూర్తిగా బూడిదైందని వాపోయారు. ఈ విషయంపై సివిల్ సప్లయ్ డిటి మురళీకృష్ణ వచ్చి బంకులో జరిగిన విషయాలు ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి బంకు దగ్గర జరిగిన సంఘటనలను నమోదు చేసుకున్నారు. ఒకానొక సందర్భంలో వాహనదారులకు, బంకు యజమానికి వాదోపవాదాలు జరగడంతో పోలీసు సిబ్బంది వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. ఏది ఏమైనప్పటికీ ఆ పెట్రోల్ బంకుల్లో నిబంధనలు పాటించడం లేదని, కల్తీ విక్రయాలు జరుగుతున్నాయని ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ పెట్రోల్ బంకుపై చర్యలు చేపట్టాలని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు.

# గిరిజనాభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలు

## ఐటిడిఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి

సీతంపేట, జనవరి 29 ప్రభాతవార్త



సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉన్న గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తన కార్యాలయంలో స్థానిక విలేకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా పరిధిలో 16 ట్రైబల్ సబ్ ప్లాన్ మండలాలో 672 ఆవాస ప్రాంతాలు ఉన్నాయన్నారు. 93,877 గిరిజన జనాభా కలిగి ఉన్నారని, మన్యం జిల్లా పరిధిలో 4 ట్రైబల్ సబ్‌ప్లాన్ మండలాల 567 గ్రామాల్లో 69,124 గిరిజన జనాభా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామాల అభివృద్ధికి ఉపాధిహామీ పథకం కింద పెద్దఎత్తున నిధులు సమకూర్చి రహదారులు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. మారుమూల ప్రాంతాలలో మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం నిధులతో మల్టీ పర్పస్ హెల్త్ కేంద్రాలను నెలకొల్పడం జరుగుతుందని అన్నారు. ప్రతి గిరిజన గ్రామానికి త్రాగునీరు వైద్యం విద్యుత్ ఉపాధి వంటి మౌళిక సౌకర్యాలకు అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజన వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# ఓపెన్ పరీక్ష కేంద్రం మంజూరు చేయండి

ఇచ్ఛాపురం, జనవరి 29 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం ఓపెన్ పదో తరగతి మరియు ఇంటర్ పరీక్ష కేంద్రం మంజూరు చేయాలని రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. ఏడేళ్ల నుంచి పదో తరగతి ఓపెన్ పరీక్ష కేంద్రం మరియు నాలుగేళ్ల నుంచి ఇంటర్ పరీక్ష కేంద్రం టెక్కలినకు తరలించారని చెప్పారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేస్తే ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట, మందస మరియు ఇతర రాష్ట్రాల విద్యార్థులకు, సముద్ర తీరప్రాంత గ్రామాలకు మేలు కలుగుతుందని చెప్పారు. వెంటనే పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# ఇటుకల బట్టీల్లో టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు

ఇచ్ఛాపురం, జనవరి 29 ప్రభాతవార్త




మండలం మున్సిపాలిటీ పరిధిలో గల ఇటుకల బట్టీల్లో టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు చేపట్టింది. బట్టీల్లో పని చేస్తున్న వలస కార్మికుల పిల్లలు బడికి దూరంగా ఉండడంతో సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ పి.జనార్ధనరావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ విజయ్‌కుమార్ నేతృత్వంలోని బృందం బట్టీలను పరిశీలించింది. బట్టీల వద్ద పిల్లలకు చదువు చెప్పేందుకు వలంటీర్లును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బడి బయట ఉన్న విద్యార్థుల వివరాలు సేకరించి బ్రిడ్జి కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె.అప్పారావు, చైల్డ్‌లైన్ బృందం స్వాతి, బ్రెడ్స్ కోఆర్డినేటర్, సిఆర్‌టిలు తులసీరావు, సత్యన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జీఓ 117 సవరణల మెమోకు విరుద్ధంగా విద్యార్థుల మ్యాపింగ్

## ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ

ఆముదాలవలస, జనవరి 29 ప్రభాతవార్త



117 సవరణల పేరుతో విడుదల చేసిన మెమోలో 1 నుంచి 5 తరగతుల వరకూ 60 మంది పిల్లలున్న పాఠశాలలో పంచాయతీకి ఒకటి మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేయాలని మోడల్ ప్రైమరీ పాఠశాలలు కాని వాటిని బేసిక్ ప్రైమరీ పాఠశాలగా కొనసాగించాలని ఒక పంచాయతీలో ఒకటి కూడా మోడల్ ప్రైమరీ పాఠశాల చేసేందుకు పూర్తిగా వీలు కాని పక్షంలో తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థులను సమీప పాఠశాలలో మ్యాపింగ్ చేయవల్సి వస్తే తల్లిదండ్రులు కమిటీ తీర్మానం ఆమోదం తీసుకోవాలని స్పష్టంగా మెమో చెబుతున్నా దానికి విరుద్ధంగా తల్లిదండ్రుల కమిటీ తీర్మానాన్ని పక్కన బెట్టి విద్యార్థులు మ్యాపింగ్‌ని జిల్లాలో విద్యాశాఖ అధికారులు పూర్తి చేసి తదుపరి సమాచారాన్ని హెచ్‌ఎంలకు పలువురు మండల విద్యాశాఖ అధికారులు తెలియజేయడం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ అన్నారు. ఇటీవల విద్యాశాఖ మంత్రి పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీయెట్ విద్యపై అధికారులతో జరిగిన సమీక్షలో జీఓ 117 ఉపసంహారణలపై క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ చేసి అందరికీఆమోదయోగ్యమైన పరిష్కార మార్గాన్ని సూచించాలని చెబుతుంటే దానికి విరుద్ధంగా అధికారులు విద్యార్థులు మ్యాపింగ్‌ను పూర్తి చేయడం పూర్తిగా నిబంధనలను ఉల్లంఘించడమేనని జి.రమణ ఒక ప్రకటనలో అధికారుల నిర్ణయాన్ని తప్పుబట్టారు.

# పేకాట శిబిరంపై దాడి... ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

వీరఘట్టం, జనవరి 29 ప్రభాతవార్త



మండలంలోని కొంచ గ్రామ సమీపంలో జరుగుతున్న పేకాట శిబిరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్సై జి.కళాధర్ బుధవారం విలేకర్లకు తెలిపారు. తమకు వచ్చిన సమాచారం మేరకు దాడులు చేయగా ముగ్గురు వ్యక్తుల నుంచి 32వేల 150 రూపాయల నగదుతో పాటు నాలుగు బైకులను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సంక్షేమ ఫలాలు అందరికీ అందిస్తాం

కోటబొమ్మాళి, జనవరి 29 ప్రభాతవార్త



ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయాశాఖా మంత్రికి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రజలు, అధికారులతో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అందరికీ చేరువ చేస్తామని వివరించారు. వివిధ సమస్యలపై వచ్చిన వినతులు వెంటనే పరిశీలించి, ప్రజాదర్బార్‌కు హాజరైన అధికారులతో మాట్లాడి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేశం నేతలు వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, తర్ర రామకృష్ణ, కర్రి అప్పారావు, ఎన్.శ్రీనివాసరావు, బోయిన రమేష్, నాలుగు మండలాలకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన బిజేపీ నూతన అధ్యక్షుడు

కోటబొమ్మాళి, జనవరి 29 ప్రభాతవార్త



జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు బుధవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రవి బాబ్జి, రెడ్డి భాగ్యలక్ష్మి, మెట్ట తిరుమలరావు తదితరులు ఉన్నారు.

# ఆర్థిక విధ్వంసం గత ప్రభుత్వ పుణ్యమే



పాలకొండ, జనవరి 29 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం గత వైకాపా ప్రభుత్వ పుణ్యమేనని తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పడాల భూదేవి అన్నారు. బుధవారం విలేకర్లతో మాట్లాడారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగన్మోహన్‌రెడ్డి ఎనిమిది లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని విమర్శించారు. జగన్ చేసిన అప్పులను అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం చెల్లించడం జరిగిందన్నారు. ముఖ్యంగా జగన్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి పెండింగ్‌లో ఉన్న 22 వేల కోట్ల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం సమపాళ్లల్లో అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు.

# మంత్రి దృష్టికి ప్రజాసమస్యలు

మెళియాపుట్టి, జనవరి 29 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలంలో గత ఐదు సంవత్సరాల నుంచి ఉన్న పలు ప్రజా సమస్యలపై బుధవారం కోటబొమ్మాళిలో గల మంత్రి క్యాంపు కార్యాలయానికి వెళ్లి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కలిసి ఆయన దృష్టికి తీసుకుని వెళ్తూ మండలంలో పశు వైద్యశాలలో పర్మినెంట్ డాక్టర్ లేక ఇన్‌చార్జ్‌లతో నడుస్తున్నప్పటికీ అత్యవసరంలో పశువైద్యులు అందుబాటులో లేక పశువులు మృత్యువాత పడిన సంఘటనలు ఎన్నో జరిగాయి. అటువంటివి పునరావృతం కాకుండా పర్మినెంట్ పశువైద్యాధికారిని నియమించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ అలాగే మండలంలో ఎక్కువ శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలే ఉండడం వల్ల పాడి పశువులను పెంచుతూ పాల సేకరణ చేసి ప్రస్తుతం విశాఖ డెయిరీ పాల కేంద్రంకు పాల ఉత్పత్తి చేస్తున్నారు కానీ ప్రస్తుత పరిస్థితులు బట్టి రైతన్నలకు విశాఖ పాల కేంద్రం ద్వారా అనుకున్న గిట్టుబాటు ధరలు లేక ఇతర పాలకేంద్రాలు ఇబ్బంది పాలవుతున్నారని తెలియజేస్తూ మండల పరిధిలో కొన్ని గ్రామాల్లో హెరిటేజ్ పాలకేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని వర్లాన వసంతరావు మంత్రి అచ్చెన్నాయుడుకి వినతిపత్రం ద్వారా తెలియజేయడం జరిగింది.



# బ్రేక్ కాని రికార్డులు

## వీటిని అధిగమించడం అసాధ్యం

### అద్భుతాలు చేసిన టీమిండియా స్టార్‌లు

**ఢిల్లీ:** క్రికెట్ చరిత్రలో రికార్డుల జాబితా చాలా పెద్దది. ఎన్నో రికార్డులు నమోదవుతూనే ఉన్నాయి. మరెన్నో బద్దలవుతున్నాయి. అయితే, కొన్ని మాత్రం ఎప్పటికీ బ్రేక్ కాకుండా అలానే ఉండిపోతున్నాయి. ఇది బద్దలు కొట్టడం అసాధ్యం అనిపిస్తోంది. ఇలాంటి వ్యక్తులను క్రికెట్‌లో అద్భుతాలుగా పేర్కొంటుంటారు. ఇలా ఎవరూ అధికమించలేని భారీ రికార్డులు కొట్టిన ప్లేయర్ల జాబితాలో టీమిండియా నుంచి ఐదుగురు ఆటగాళ్లు ఉన్నారు. వారిని గూర్చి తెలుసుకుంటే ఎంఎస్ ధోని కెప్టెన్ కూల్, ఫినిషర్ లేదా ఫాస్టెస్ట్ వికెట్ కీపర్ అని పిలుస్తుంటారు. క్రికెట్‌లో మహి సాధించిన విజయాలను ఎవరైనా లెక్కించవచ్చు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక స్టంపింగ్‌లు చేసిన ఆటగాడిగా ధోనీ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ కెరీర్‌లో స్టంపింగ్ ద్వారా 195 వికెట్లు పడగొట్టాడు. అలాగే లిటిల్ మాస్టర్‌గా ఫేమస్ అయిన సునీల్ గవాస్కర్ కూడా తన కెరీర్‌లో ఎన్నో రికార్డులు నెలకొల్పాడు. వాటిలో కొన్ని బద్దలు అయ్యాయి. కానీ, ఆ రికార్డును ఇంకా ఎవరూ సరిచేయలేకపోయారు. గవాస్కర్ టెస్టులో 4 ఇన్నింగ్స్‌ల్లోనూ డబుల్ సెంచరీలు సాధించిన ఘనత సాధించాడు. ఇప్పటి వరకు ఈ రికార్డును ఎవరూ పునరావృతం చేయలేకపోయారు. ఇక 60 ఏళ్ల క్రితం తన బౌలింగ్‌తో అద్భుతం చేసిన భారత బౌలర్. 1964లో బ్రిటిష్ వారి ముందు వరుసగా 21 మెయిడిన్ ఓవర్లు బౌలింగ్ చేసి అద్భుత రికార్డు సృష్టించాడు నాదకర్ణి. ఇది ఇప్పటికీ కొనసాగుతోంది. మరో ప్లేయర్ గాడ్ ఆఫ్ క్రికెట్ సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల గొప్ప రికార్డు గురించి అందరికీ తెలుసు. వన్డేల్లో సచిన్ సెంచరీల రికార్డును విరాట్ కోహ్లీ బద్దలు కొట్టాడు. అయితే, ఇప్పటి వరకు ఎవరూ 100 సెంచరీల సంఖ్యను అందుకోలేకపోయారు. కాగా ప్రస్తుత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను హిట్‌మ్యాన్ అని పిలుస్తుంటారు. రోహిత్ వన్డేల్లో ఎన్నో ఫీట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన రికార్డ్ ఒకటి ఉంది. మూడుసార్లు డబుల్ సెంచరీ చేసి రికార్డులు సృష్టించాడు. వన్డే ఇంటర్నేషనల్స్‌లో 264 పరుగులు చేసిన రోహిత్ రికార్డును ఇంకా ఎవరూ చేరుకోలేకపోయారు.

# ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో.. సత్తా చాటిన టీమిండియా ప్లేయర్లు



**ఢిల్లీ:** ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు సత్తా చాటారు. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఏకంగా 25 స్థానాలు మెరుగుపర్చుకుని తొలిసారి టాప్5లోకి చేరాడు. ఇంగ్లండ్ సిరీస్లో తొలి మూడు మ్యాచ్‌ల్లో 10 వికెట్లు తీసిన వరుణ్ 679 రేటింగ్ పాయింట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక వెటరన్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఈ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి ఎగబాకాడు. రషీద్ స్పిన్నర్ అకీల్ హుసేన్‌ను రెండోస్థానానికి దించి అగ్ర పీఠాన్ని అధిరోహించాడు. రషీద్ ఖాతాలో 718 రేటింగ్ పాయింట్లు ఉండగా, అకీల్ ఖాతాలో 707 పాయింట్లు ఉన్నాయి. అలాగే ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ కూడా గణనీయంగా తన ర్యాంక్‌ను మెరుగుపర్చుకున్నాడు. ఆర్చర్ 13 స్థానాలు ఎగబాకి 6వ స్థానానికి చేరాడు. భారత బౌలర్ అక్షర్ పటేల్ కూడా 5 స్థానాలు మెరుగుపర్చుకుని 11వ స్థానానికిచేరాడు. కాగా భారత్ నుంచి టాప్10లో వరుణ్ చక్రవర్తి (5), అర్షదీప్ సింగ్ (9), రవి భిష్ణోయ్ (10) ఉన్నారు. ఇంగ్లండ్ సిరీస్‌లో ఆశించి నంతగా రాణించ లేకపోయిన భిష్ణోయ్ 5 స్థానాలు కోల్పోయి ఐదో స్థానం నుంచి 10వ స్థానానికి పడిపోయాడు. ఇంగ్లండ్ మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడి భారత్‌ను గెలిపించిన తిలక్ ఈ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి ఎగబాకాడు. ఆసీస్ విధ్వంసకర ఆటగాడు ట్రవిస్ హెడ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. భారత్ నుంచి తిలక్‌తో పాటు, సూర్యకుమార్ యాదవ్ (4), యశస్వి జైస్వాల్ (9) టాప్10లో ఉన్నారు. ఇంగ్లండ్ సిరీస్‌లో తొలి మ్యాచ్లో చెలరేగిన అభిషేక్ శర్మ, ఆతర్వాత వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమైనప్పటికీ 59 స్థానాలు మెరుగుపర్చుకుని 40వ స్థానానికి చేరాడు. మరో భారత ఓపెనర్ సంజూ శాంసన్ వరుసగా మూడు వైఫల్యాల కారణంగా 12 స్థానాలు కోల్పోయి 29వ స్థానానికి పడిపోయాడు. ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే భారత ఆటగాడు హార్దిక్ పాండ్యా టాప్ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు.

## మహిళల అండర్19 వరల్డ్ కప్‌లో..

# శ్రీలంక హ్యాట్రిక్



### అయినా లంకకు సెమీస్ ఆశలు గల్లంతు

**ఢిల్లీ:** ఐసీసీ అండర్19 మహిళల టీ20 వరల్డ్ కప్ 2025 చివరి సూపర్ సిక్స్ మ్యా చ్‌లో శ్రీలంక ఆస్ట్రేలియాకు షాకిచ్చింది. ఈ మెగా టోర్నీలో ఓటమి ఎరుగని ఆసీస్‌కు శ్రీలంక ఓటమి రుచి చూపించింది. మలేసియాలోని బంగి వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక ఆసీస్‌పై 12 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 99 పరుగులు చేసింది. లంక ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు సంజన కవిండి (19), సుముదు నిసంసల (18), కెప్టెన్ మనుడి ననయక్కార (15), హిరుని హన్సిక (14) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోర్ల కేపరిమితమయ్యారు. ఆసీస్ బౌలర్లలో లిల్లీ బాస్సింగ్‌వైత్ అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు పడగొట్టింది. హస్రత్ గిల్, టెగాన్ విలియమ్సన్ కూడా పొదుపుగా బౌలింగ్ చేసి చెరి 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా లంక బౌలర్లు మూకుమ్మడిగా అటాక్ చేయడంతో ఒక్కో పరుగు చేసేందుకు నానా ఇబ్బందులు పడింది. చమోది ప్రబోద, ప్రముది మెత్సర, అసేని తలగుణే తలో 2 వికెట్లు తీయడంతో పాటు, అత్యంత పొదుపుగా బౌలింగ్ చేశారు. లిమాంస తిలకరత్న ఓ వికెట్ పడగొట్టింది. లంక బౌలర్ల ధాటికి ఆస్ట్రేలియా 20 ఓవర్లు బ్యాటింగ్ చేసి కూడా 8 వికెట్ల నష్టానికి 87 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో బే (27) టాప్ స్కోరర్‌గా నిలువగా, మెక్కియోన్ (10), కెప్టెన్ హ్యామిల్టన్ (10), వికెట్ కీపర్ గ్రేస్ లయన్స్ (10) రెండంకెల స్కోర్లు చేశారు. కాగా ఈ మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండానే ఆసీస్ ఇదివరకే సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంది. మరోవైపు శ్రీలంక సైతం ఈ ట ర్నీలో అద్భుతంగా రాణించినప్పటికీ, ఆ జట్టుకు అదృష్టం కలిసిరాలేదు. గ్రూప్ దశలో శ్రీలంక, మలేసియా, వెస్టిండీస్ జట్లపై విజయాలు సాధించినప్పటికీ, భారత్ చేతిలో ఘోరంగా ఓడి సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఆతర్వాత సూపర్6లో తప్పక గెలుస్తుందనుకున్న మ్యాచ్‌కు వరుణుడు అడ్డుతగిలాడు.

ఆట



## క్రికెట్ చరిత్రలో అసాధారణ రనౌట్

**ఢిల్లీ:** క్రికెట్ చరిత్రలో ఓ విచిత్రమైన రనౌట్ నమోదైంది. సౌతాఫ్రికా అండర్19 జట్టుతో జరుగుతున్న అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఆటగాడు ఆర్యన్ సావంత్ అసాధారణ రీతిలో రనౌటయ్యాడు. మ్యాచ్ 3వ రోజు బుధవారం సావంత్ 11 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తూ జేసన్ రౌల్స్ వేసిన బంతిని స్లాగ్‌స్వీప్ చేశాడు. అయితే బంతి షార్ట్ లెగ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న జోరిచ్ వాన్ షాల్క్‌విక్ హెల్మెట్‌ను బలంగా తాకి, స్టంప్స్ పైకి తిరిగి వచ్చింది. ఆ సమయంలో సావంత్ క్రీజ్ బయట ఉన్నాడు. సెకెన్ల వ్యవధిలో జరిగిపోయిన ఈ తంతు చూసి కొందరు దక్షిణాఫ్రికా ఆటగాళ్లు రనౌట్‌కు అప్పీల్ చేయగా, మరి కొందరు బంతి హెల్మెట్‌కు తాకి గాయపడిన జోరిచ్‌ను పరామర్శించే పనిలో పడ్డారు. దక్షిణాఫ్రికా ఫీల్డర్ల అప్పీల్‌తో ఔటయ్యానన్న విషయాన్ని గ్రహించిన సావంత్ మెల్లగా పెవిలియన్ బాట పట్టగా, బంతి బలంగా తాకడంతో జోరిచ్ మైదానంలో అపస్మారక స్థితిలో పడిపోయాడు. గాయపడిన అత డిని హుటాహుటిన అసుపత్రికి తరలించారు. జోరిచ్‌కు ఎలాంటి అపా యం కలగలేదని తదనంతరం దక్షిణాఫ్రికా మేనేజ్మెంట్ వెల్లడించింది. కాగా ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌ను ఇంగ్లండ్ కొనసాగించింది. మూడోరోజు ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 275 పరుగులు చేసింది. ఇంగ్లండ్ ప్రస్తుతం 255 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో థామస్ ర్యూ (71) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అంతకు ముందు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్సలో 299 పరుగలకు ఆలౌట్ అయింది. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 319 పరుగులు చేసింది.

# సహజ, రష్మిక శుభారంభం

### వైదేహీ, వైష్ణవి, అంకిత, ప్రాంజల నిష్క్రమణ

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ 75 మహిళల టోర్నమెంట్లో భారత్ నంబర్ వన్, యామలపల్లి సహజ, భారత్ మూడో ర్యాంకర్, భమిడిపాటి శ్రీవల్లి రష్మిక శుభారంభం చేశారు. పూణేలో జరిగిన సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో సహజ 6-7 (4/7), 6-1, 6-3తో జపాన్‌కు చెందిన నహోసాటోపైన, శ్రీవల్లి రష్మిక 6-1, 6-2తో అలానా అమెరికాకు చెందిన స్మిత్‌పై గెలిచారు. క్వాలిఫయర్ నహోసాటోతో 2 గంటల 35 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో సహజ తొలి సెట్‌ను టైబ్రేక్‌లో కోల్పోయింది. తొలి సెట్ చేజార్చుకున్నా ఆందోళన చెందకుండా సంయమనంతో ఆడి పుంజుకుంది. ఆ తర్వాత కేవలం 4గేములు కోల్పోయిరెండు సెట్లు నెగ్గి విజయాన్ని ఖరారు చేసుకుంది.



అలానా స్మిత్‌తో 80 నిమిషాల్లో ముగిసిన మ్యా చ్‌లో రష్మిక కేవలం మూడు గేములు మాత్రమే చేజార్చుకుంది. భారత్‌కే చెందిన వైదేహి, వైష్ణవి, అంకిత రైనా తొలి రౌండ్లోనే నిష్క్రమించారు. వైదేహి 3-6, 3-6తో రష్యాకు చెందిన తాతియానా ప్రొజోరోవా చేతిలో, వైష్ణవి 3-6, 4-6తో చైనాకు చెందిన ఫాన్‌గ్రాన్ టియాన్ చేతిలో, అంకిత రైనా 7-6 (8/6), 4-6, 3-6తో రష్యాకు చెందిన ఎలీనా ప్రిదాన్కినా చేతిలో ఓడిపోయారు. ఇకడబుల్స్ తొలి రౌండ్లో రష్మిక-వైదేహి ద్వయం 2-6, 1-6తో రష్యాకు చెందిన మరియా కొజిరెవా-ఇరీనా శ్యామనోవిచ్ జోడీ చేతిలో ఓడిపోయింది. మరో ప్లేయర్ యడ్లపల్లి ప్రాంజలకు నిరాశ ఎదురైంది.క్వాలిఫయింగ్ సింగిల్స్ తొలిరౌండ్‌లో ప్రాంజల4-6, 4-6తో జపాన్‌కు చెందిన నహోసాటో చేతిలో ఓడిపోయింది. డబుల్స్ మెయిన్ డ్రా తొలిరౌండ్‌లో ప్రాంజల-జీల్‌దేశాయ్ 2-6,4-6తో దయానా మర్సిన్కెవికా (లాత్వియా)-నహో సాటో (జపాన్) జంట చేతిలో పరాజయం పాలైంది.

# కొత్త బడ్జెట్‌లో టాక్స్ శ్లాబ్‌ల సడలింపులు!

**న్యూఢిల్లీ, జనవరి 29:** మోడీ 3.0 ప్రభుత్వం తొలి పూర్తి స్థాయి బడ్జెట్‌ను మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ ముందుకు తీసుకురానుంది. దీనిలో ఏదోరకంగా ఊరట లభిస్తుందని వేతనజీవి ఆశగా ఎదురు చూస్తున్నాడు. సంకీర్ణ ప్రభుత్వం కావడం, కీలక భాగస్వామి జెడియు పాలించే బీహార్‌లో ఎన్నికలు ఈ యేడాదే ఉండడంతో కచ్చితంగా ప్రజాకర్షక నిర్ణయాలు ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం కొత్త ఆదాయపు పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది ప్రజలను దీనివైపు మళ్లించే యత్నం జరగొచ్చన్న అంచనాలున్నాయి. ఈ క్రమంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను పెంచే అవకాశాలున్నాయి. కొత్త ఆదాయపు పన్ను విధానాన్ని 2020-21లో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత దీనిలో చాలా మార్పులు చేర్పులు చేసి పన్ను చెల్లింపుదారులకు ఆకర్షించేలా చేశారు. 2024 బడ్జెట్‌లో స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.50వేల నుంచి రూ.75వేలకు పెంచారు. జాతీయ పింఛన్ స్కీమ్ లబ్ధిలను కూడా కల్పించారు. పాత పన్ను విధానంలో మాత్రం ఇది రూ.50వేలు గానే ఉంది. వేతన ఆదాయంపై పన్ను విధించడానికి ముందు స్టాండర్డ్ డిడక్షన్ మొత్తాన్ని తీసేస్తారు. దీంతో పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం తగ్గుతుంది. స్వల్ప మొత్తంతో అధిక ట్యాక్స్ శ్లాబ్‌లో చేరేవారికి ఇది బాగా ఉపయోగ పడుతుంది. 1974లో తొలిసారి ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 16 కింద దీనిని తొలి సారి పరిచయం చేశారు. పన్ను సంక్లిష్టతల ను తగ్గించి సరళతరం చేయడం దీని ఉద్దేశం. ఉద్యోగి ఆఫీసుకు వెళ్లి వచ్చేందుకు అయ్యే రవాణా ఖర్చులు, ఆరోగ్య వైద్య ఖర్చులను వారికి తిరిగి ఇవ్వడం కూడా దీనిలో మరోకోణం. కానీ 2005లో దీనిని పూర్తిగా తొలగించారు. దాదాపు దశబ్దానికి పైగా ఎటువంటి పన్ను లబ్ధి ఇవ్వలేదు. తిరిగి 2018లో రూ.40వేల స్టాండర్డ్ డిడక్షన్‌తో దీనిని ప్రవేశపెట్టారు. ప్రయాణ ఖర్చులు కింద రూ.19,200, మెడి కల్ రీఎంబర్స్ మెంట్ రూ.15 వేల నుంచి తొలగించారు. ఇక 2019లో తాత్కాలిక బడ్జెట్‌లో రూ.50 వేలకు పెంచారు. 2023లో దీనికి కొత్త పన్ను విధానంలోకి కూడా తీసుకొచ్చారు. ఆ తర్వాత యేడాదే దానిలో రూ.75 వేలకు పెంచారు. పాత విధానంలో మారలేదు.




# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదేబాటలో పయనించాయి. ఇన్ఫోసిస్, జొమాటో, టిసిఎస్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీనికి తోడు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో పన్ను మినహాయింపు ఉంటుందనే అంచనాలు పెరగడంతో సూచీలు రాణించాయి. కనిష్టాల వద్ద ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దిగడం, ఐటి, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్లతో సూచీలు లాభాల బాటపట్టాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాలు మార్కెట్ల ర్యాలీకి ప్రధాన కారణమని విశ్లేషకుల అంచనా వేస్తున్నారు. అమెరికా ఫెడ్ రిజర్వ్ సమావేశం నేపథ్యంలో అక్కడి విధానపరమైన నిర్ణయాల కోసం ఇన్వెస్టర్లు ఎదురుచూస్తున్నారు. మార్కెట్లు లాభాల్లో కొనసాగుతున్నప్పటికీ విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయాల పర్వం కొనసాగుతున్నందున కాస్త అప్రమత్తంగా ఉండాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. చివరికి సెన్సెక్స్ 631 పాయింట్లు పెరిగి 76,532 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 205 పాయింట్లు లాభపడి 23,163 పాయింట్ల వద్ద నిలిచింది. జొమాటో, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎంఅండ్ఎం, బజాజ్ ఫైనాన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకీ, ఏసియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## అదానీ గ్రీన్ ఒప్పందంపై శ్రీలంక పునఃసమీక్ష

**ముంబై, జనవరి 29:** అదానీ గ్రీన్ ఎనర్జీతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని పున:సమీక్షించే యోచనలో ఉన్నట్లు శ్రీలంక ప్రభుత్వం ప్రకటించింది. 484 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు కోసం కిలోవాట్‌కు 8.2 యుఎస్ సెంట్ల చొప్పున గతంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే ఈ విద్యుత్ ధరను యూనిట్‌కు 6 సెంట్ల దిగువకు తీసుకురావాలి కొత్త యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది. స్థానిక బిడ్డర్లు తక్కువ యూనిట్ ధరలకు ఆఫర్ చేయడం, 20 యేళ్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని అధిక రేటుకు కుదుర్చుకోవాలని గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విమర్శలకు దారితీసింది. అధ్యక్షుడు నురా కుమార దిస్సానాయకే నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం వారి ప్రస్తుత ప్రాధాన్యతలు, ఇంధన విధానాలకు అనుగుణంగా నిబంధనలను సమీక్షించాలని నిర్ణయించింది. అయితే అదానీ గ్రూప్, శ్రీలంక ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరి ప్రాజెక్ట్‌ను కొనసాగిస్తున్నట్లు ప్రకటన రావాల్సి ఉంది. మే 2024లో ఆమోదించిన టారిఫ్‌ను పున:సమీక్షించాలని శ్రీలంక కేబినెట్ తీసుకున్న నిర్ణయం ప్రామాణిక సమీక్షా ప్రక్రియలో భాగమని అధికారులు తెలిపారు. ప్రభుత్వం నియమించిన కమిటీ మొత్తం ప్రాజెక్టును సమీక్షించనుంది. అదానీ




గ్రూప్ శ్రీలంక గ్రీన్ ఎనర్జీ రంగంలో ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా చూడటానికి పునరాలోచనలో ఉన్నట్లు పేర్కొంది. శ్రీలంకలో పునరుత్పాదక ఇంధనం, ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి కంపెనీ సిద్ధంగా ఉందని తెలిపింది.

## పసిడిపై దిగుమతి సుంకాలు పెంచొద్దు!

**న్యూఢిల్లీ, జనవరి 29:** భారతీయులకు పసిడికి మధ్య సంబంధం విడదీయలేనిదని మనందరికీ తెలిసిందే. గత బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశంలోని పసిడి ప్రియుల కోసం పెద్ద ప్రకటన చేశారు. ఆ సమయంలో బంగారంపై ఉన్న దిగుమతి సుంకాన్ని ఏకంగా 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించిన విషయం విదితమే. వాస్తవానికి ఈ తగ్గింపు బంగారానికి డిమాండ్ పెంచేసింది. కొందరు తమ పెట్టుబడి అవసరాల కోసం బిస్కెట్లు, బార్లను కొనుగోలు చేస్తుండగా, చాలా మంది శుభకార్యాలు, ఇతర అవసరాల కోసం ఆభరణాల రూపంలో గోల్డ్ కూడబెట్టుకుంటున్నారు. ఈ క్రమంలో భారీగా దిగుమతులు పెరగడంతో మళ్లీ సుంకాలు పెంచుతారనే భయాలు తిరిగి మొదలయ్యాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలను కనిపెడుతూ ఉండే వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ రాబోయే బడ్జెట్‌లో బంగారంపై దిగుమతి సుంకాన్ని పెంచవద్దని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దిగుమతులపై పన్ను పెంపు ప్రతికూల ప్రభావాన్ని చూపి గోల్డ్ పరిశ్రమతో పాటు ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తుందని హెచ్చరించింది. వాస్తవానికి గత బడ్జెట్ సమయంలో దిగుమతులపై పన్నును భారీగా తగ్గించడం సానుకూల ప్రభావాన్నే చూపించిందని డబ్ల్యుజిసి ప్రాంతీయ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సచిన్ జైన్ పేర్కొన్నారు. వాస్తవానికి భారత జిడిపిలో బంగారు ఆభరణాల పరిశ్రమ 1.3 శాతం వాటాను కలిగి ఉంది. దేశంలో ఈ పరిశ్రమ దాదాపు 20-30 లక్షల మందికి ఉపాధి అవకాశాన్ని కల్పిస్తోంది. జులైలో పన్ను తగ్గింపులు అధికారికంగా దిగుమతి చేసుకునే బంగారాన్ని భారీగానే పెంచింది. ఇది పరిశ్రమలో పారదర్శకతను పెంచుతుందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ పేర్కొంది. ఇది భారతదేశ ఆర్థిక వృద్ధి, శ్రేయస్సుకు గణనీయంగా దోహదపడుతుందని జైన్ పేర్కొన్నారు.



## ఐదేళ్లలో రూ.1.73 లక్షల కోట్ల ఫ్రాడ్ క్లెయిమ్‌లు

**న్యూఢిల్లీ, జనవరి 29:** మోసపూరిత క్లెయిమ్‌ల వల్ల బీమా పరిశ్రమకు యేటా కోట్ల రూపాయలు నష్టం వాటిల్లుతుంది. ఈ సమస్యను నిత్యం ప్రత్యేక యంత్రాంగాల ద్వారా పర్యవేక్షిస్తున్నా, ఫ్రాడ్ క్లెయిమ్‌ల సంఖ్య పెరుగుతూనే ఉంది. గత ఐదేళ్లలో మొత్తం బీమా పరిశ్రమలో సుమారు 3.01 లక్షల మోసపూరిత కేసులను గుర్తించారు. వీటి విలువ రూ.1.73 లక్షల కోట్లని తేలింది. భారతీయ జనరల్ ఇన్సూరెన్స్ పరిశ్రమ ఈ మోసాల వల్ల యేటా సుమారు రూ.30వేల కోట్లు నష్టపోతున్నట్లు పరిశోధనలు చెబుతున్నాయి. బీమా సంస్థలు భారీ లాభాలను ఆర్జిస్తున్నాయని కొందరి అభిప్రాయం. ఇవి కేవలం లాభాల కోసమే ఉన్నాయని చాలా మంది అనుకుంటున్నారు. అయితే బీమా కంపెనీలకు లాభాలు వచ్చినా భవిష్యత్తులో క్లెయిమ్‌లకు భారీగానే చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు జనరల్ ఇన్సూరెన్స్ పరిశ్రమ సగటు క్లెయిమ్ నిష్పత్తి 80శాతం కంటే ఎక్కువ. కంపెనీల రాబడితో లెక్కిస్తే క్లెయిమ్ నిష్పత్తి 115శాతం వద్ద ఉంది. అంటే ప్రీమియంల ద్వారా సమకూరిన ప్రతి రూ.100కు పరిశ్రమ రూ.115 చెల్లిస్తుంది. సరళంగా చెప్పాలంటే బీమా సంస్థలు క్లెయిమ్ చెల్లింపులు, నిర్వహణ ఖర్చులపై డబ్బును కోల్పోతున్నాయి. ప్రత్యక్షంగా 10 లక్షల మందికి, పరోక్షంగా 50 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న బీమా పరిశ్రమ జీవనోపాధికి తోడ్పడుతోంది. ఈ పరిశ్రమలో లాభాపేక్ష లేదని చెప్పలేం. కానీ అదే సమయంలో కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. బ్రోకర్లు, టిపిఎలు, ఇన్సూరెన్స్ రంగంలోని నిపుణులు ఈ పరిశ్రమ విలువను పెంచుతూ ఆర్థిక, ఉపాధి వృద్ధికి మూలస్తంభంగా నిలుస్తున్నారు.




## 11% ప్రీమియంతో డెంటా వాటర్ లిస్టింగ్

**ముంబై, జనవరి 29:** ఐటిసి హోటళ్ల వ్యాపారమైన ఐటిసి హోటల్స్ లిమిటెడ్ షేర్లు బుధవారం స్టాక్ఎక్ఛేంజీల్లో లిస్ట్అయ్యాయి. బిఎస్ఇలో రూ.188 వద్ద, ఎన్ఎస్ఇలో రూ.180 వద్ద అరంగేట్రం చేశాయి. వేర్వేరు వ్యాపార కార్యకలాపాల్లో నిమగ్నమైన



ఐటిసి లిమిటెడ్, ఆతిథ్య వ్యాపారాన్ని విడదీసి, 'ఐటిసి హోటల్స్' పేరుతో పూర్తిస్థాయి అనుబంధ సంస్థగా నిర్వహించాలని గతేడాదిలోనే ప్రకటించింది. ప్రతీ 10 ఐటిసి షేర్లకు ఒక ఐటిసి హోటల్స్ షేర్‌ను కేటాయించింది. బుధ వారం ఆ షేర్లు స్టాక్‌మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. కొత్త సంస్థలో ఐటిసికి సుమారు 40శాతం వాటా ఉంటుందని, మిగతా 60శాతం వాటా కంపెనీ వాటాదార్ల వద్ద ఉంటుంది. వాటర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్ కంపెనీ డెంటా వాటర్ షేర్లు బుధవారం స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. సబ్‌స్క్రిప్షన్‌లో మంచి ఆదరణ సొంతం చేసుకున్న ఈ కంపెనీ షేర్లు స్వలనప లాభంతో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర రూ.294తోపోలిస్తే రూ.10.54శాతం ప్రీమియంతో ఎన్ఎస్ఇ లో రూ.325 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఇక బిఎస్ఇలో 12.24శాతం ప్రీమియంతో రూ.330 వద్ద లిస్టయ్యాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.